సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ https://www.suryaepaper.com
బుధవారం | 21 జనవరి 2026 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 91
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, మాఘ మాసం బహుళ పక్షం తదియ రా.2.17, ధనిష్ఠ మ.2.07, వర్జ్యం రా.9.21 నుంచి 10.58 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.44 నుంచి 12.21 వరకు

## నష్టాలతో స్టాక్ మార్కెట్లు



- ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు
- 1,065 పాయింట్లు పతనమైన సెన్సెక్స్
- 353 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 90.90 వద్ద స్థిరంగా ట్రేడ్

5లో

## మూడు దేశాలు మావే : ట్రంప్




- వెనెజువెలా, కెనడా, గ్రీన్‌లాండ్‌ను అమెరికాలో కలిపేసిన ట్రంప్
- ట్రూత్ సోషల్లో సంచలన పోస్ట్
- వెనెజువెలా, కెనడా, గ్రీన్‌లాండ్‌లతో అమెరికా మ్యాప్

6లో

## పట్నా హైకోర్టులో సరికొత్త రికార్డు




- ఒకే రోజు 510 బెయిల్ కేసులు విచారణ
- 475 కేసులకు తక్షణమే పరిష్కారం
- హైకోర్టు జడ్జిపై ప్రశంసలు

పట్నా పట్నా హైకోర్టులో సోమవారం రికార్డు స్థాయిలో కేసులపై విచారణ జరిగింది. ఏకంగా 510 కేసులను ఒకే రోజులో విచారణ జరిపి, హైకోర్టు చరిత్రలోనే సరికొత్త రికార్డును నెలకొల్పింది.

6లో

## బీజేపీ చేతిలోనే దేశం
# సురక్షితం
### తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం



6లో

- దేశ సేవ, ప్రజాసేవ లక్ష్యంగా బీజేపీ శ్రేణులు పనిచేస్తున్నాయి
- జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ప్రధాని మోడీ
- బీజేపీ ఎల్లప్పుడూ అభివృద్ధి మోడల్ అంటూ వ్యాఖ్యలు



భారతీయ జనతా పార్టీ చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. గత 12 ఏళ్లలో ఎన్నో రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని గుర్తు చేసుకున్నారు. తొలిసారి బంగాల్?, తెలంగాణలో కూడా అధికారంలోకి రానున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీది మాత్రం ఎల్లప్పుడూ అభివృద్ధి మోడల్? అంటూ చెప్పుకొచ్చారు. దిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పలు వ్యాఖ్యలు చేశారు. అయితే బీజేపీలో సాధారణ కార్యకర్త కూడా పార్టీ జాతీయ అధ్యక్షుడు కాగలరని ప్రధాని మోదీ తెలిపారు.

## తెలంగాణతో భాగస్వామ్యానికి
# గూగుల్ ఆసక్తి

- సీఎం రేవంత్ రెడ్డితో గూగుల్ ఏపీఏసీ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా సమావేశం
- ట్రాఫిక్, సైబర్ సెక్యూరిటీ, స్టార్టప్‌లు, వ్యవసాయం, క్లైమేట్ చేంజ్ రంగాల్లో సహకారం
- హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు అవకాశాలపై యూనిలీవర్ పరిశీలన
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో భాగస్వామ్యానికి సౌదీ సంస్థ ఆసక్తి
- విద్యా వ్యవస్థకు ఉద్యోగ అవకాశాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాలనే మా లక్ష్యం
- భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి తెలంగాణతో కలిసి పనిచేస్తాం
- సీఎం రేవంత్ రెడ్డితో యూఏఈ వెల్లడి



3లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్




2లో

## తెలంగాణ రైజింగ్‌లో
# భాగస్వామ్యం అవ్వండి

- 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్నదే మా సంకల్పం
- పారిశ్రామికాభివృద్ధికి అవకాశాలు పుష్కలం, పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం
- పెట్టుబడులు పెట్టండి... రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకోండి
- "ఇండియా పెవిలియన్" ప్రారంభోత్సంలో దిగ్గజ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు

## కార్పొరేట్ శక్తులు పార్లమెంటరీ డెమోక్రసీని
# సవాల్ చేస్తున్నాయి

- ఫాసిస్టులు, క్యాపిటలిస్టులకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేద్దాం
- తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచానికి కొత్త సందేశాన్ని ఇచ్చింది
- ఖమ్మంలో సిపిఐ జాతీయ సెమినార్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




2లో

మతం అనే సెంటిమెంటు పేరుతో ప్రస్తుతం దేశంలో ఆర్థిక, సామాజిక అంశాలను తప్పుదోవ పట్టించి కార్పొరేట్ , ఫాసిస్టు శక్తులు పార్లమెంటరీ డెమోక్రసీకి ఛాలెంజ్ విసురుతున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన ఖమ్మం జిల్లా కేంద్రంలో సిపిఐ శత వసంతాల సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ సెమినార్‌లో ప్రసంగించారు.

## అంతా ఇంతే!




లొట్టపీసు కేసు కింద అరెస్ట్ చేయొచ్చా సార్ !

## భక్తులకు ఇబ్బంది లేకుండా
# మేడారం జాతర




2లో

- ఆర్టీసీ బస్సులు సమర్థవంతంగా నిర్వహించాలి
- అదనపు బస్సులు అందుబాటులో ఉంచుకోవాలి
- జాతర పూర్తయ్యే వరకు మేడారంలోనే ఉండి ఆపరేషన్స్ నిర్వహించాలి
- రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి
- ఆర్టీసీలో పెండింగ్ పనులు, బస్ స్టేషన్ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి చేయాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

## యూరియా యాప్‌పై
# కేంద్రం శభాష్

- యాప్‌ను వచ్చే ఖరీఫ్‌కల్లా అన్ని జిల్లాలలో అమలులోకి తేవాలి
- రైతులను సేంద్రియ, ఆర్గానిక్ వ్యవసాయాలు చేసేలా వారిని ప్రోత్సహించాలి
- ఆర్గానిక్ పంటలకు సర్టిఫికేషన్ ఇచ్చేలా త్వరలో సర్టిఫికేషన్ యాప్
- డిపార్ట్ మెంట్ల వారీగా శాఖల పురోగతిపై ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష



2లో

## కళాకారులే రోడ్డున
# పడితే ఎలా ?

- ప్రజా ప్రభుత్వంలో ప్రజల గోసను చూడండి
- తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిందే కళాకారులు
- గత ప్రభుత్వం పట్టించుకోలేదు మీరైనా దారి చూపండి
- ఉద్యోగం లేదా ఉపాధి కల్పించాలి
- ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నాలో బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య డిమాండ్



7లో

## ప్రభుత్వ ప్రసంగం కాపీలో
# మినహాయింపులా?



- కేరళ అసెంబ్లీలోనూ గవర్నర్ వివాదం
- ప్రసంగంలో కొన్ని పేరాలు చదవలేదన్న సీఎం విజయన్
- మంగళవారం ప్రారంభమైన కేరళ అసెంబ్లీ సమావేశాలు
- రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగ కాపీలో కొన్ని అంశాలను గవర్నర్ చదవలేదన్న పినరయి

వివరాలు-6లో




# కార్పొరేట్ శక్తులు పార్లమెంటరీ డెమోక్రసీని సవాల్ చేస్తున్నాయి

● ఫాసిస్టులు, క్యాపిటలిస్టులకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేద్దాం ● తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచానికి కొత్త సందేశాన్ని ఇచ్చింది ● ఖమ్మంలో సిపిఐ జాతీయ సెమినార్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మతం అనే సెంటిమెంటు పేరుతో ప్రస్తుతం దేశంలో ఆర్థిక, సామాజిక అంశాలను తప్పుదోవ పట్టించి కార్పొరేట్ , ఫాసిస్టు శక్తులు పార్లమెంటరీ డెమోక్రసీకి ఛాలెంజ్ విసురుతున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన ఖమ్మం జిల్లా కేంద్రంలో సిపిఐ శత వసంతాల సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ సెమినార్ లో ప్రసంగించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి చాలెంజ్ విసురుతున్న కార్పొరేట్ శక్తులను, దేశంలో ఆర్థిక సామాజిక అంశాలను తప్పుదోవ పట్టిస్తున్న ఆశక్తులను ఐక్య పోరాటాల ద్వారా అడ్డుకట్ట వేద్దాం కలసి ముందుకు పోదామని వామపక్ష పార్టీలకు డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. దోపిడీ వర్గాలు, దోపిడీకి గురయ్యే వర్గాల మధ్య కాకుండా దేశంలో మారిన రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా వామపక్షాలు ముందుకు కదలాలి అన్నారు. వర్గ పోరాటం ద్వారానే సోషలిజం సాధ్యమని కార్లు మార్క్స్ చెప్పాడు కానీ భారతదేశ మార్క్స్ అంచనాలకు మినహాయింపుగా మిగిలింది భారతదేశ సమాజం వర్గాలపై కాకుండా కులాలపై నిర్మితమైందని జర్మన్ ఫిలాసఫర్ మార్క్స్ వెబర్ స్పష్టంగా చెప్పాడని సెమినార్లో డిప్యూటీ సీఎం వివరించారు. వర్గ పోరు అనేది లేకుండా చేసి పార్లమెంటు వ్యవస్థ ప్రశ్నార్థకమైన నేపథ్యంలో కమ్యూనిస్టుల పాత్ర ఈ దేశంలో చాలా ప్రముఖమైనదని తెలిపారు. ఖమ్మం జిల్లా అనేక రకాల భావజాలాల వ్యాప్తికి ఆహ్వానం పలుకుతుంది, ఆతిథ్యానికి మారుపేరు ఖమ్మం, దేశవ్యాప్తంగా ఉన్న వామపక్షా నేతలు ఖమ్మం జిల్లాలో సమావేశం కావడానికి హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నానని, అభినందిస్తున్నానని తెలిపారు. 100 సంవత్సరాల సిపిఐ చరిత్రలో ఎన్నో త్యాగాలు, ఆటుపోట్లు ఉన్నాయి ఈ దేశానికి స్వాతంత్రం సాధించడంలో సిపిఐది ప్రముఖస్థానం అన్నారు. భారతదేశం అంతటికీ 1947లో స్వాతంత్రం వస్తే తెలంగాణ ప్రాంతానికి ఒక సంవత్సరం తర్వాత స్వాతంత్రం సిద్ధించింది నిరంకుశ నిజాం రాజును వ్యతిరేకించి కమ్యూనిస్టులు చేసిన సాయుధ పోరాటం ప్రపంచానికి కొత్త సందేశాన్ని ఇచ్చింది అని వివరించారు. భూమికోసం, భుక్తి కోసం, పేదల విముక్తి కోసం.. దున్నేవానిదే భూమి, గ్రంథాలయ ఉద్యమం వంటి గొప్ప పోరాటాలతో తెలంగాణ విలసిల్లింది అన్నారు. ప్రధానంగా ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాలో ఏ ఇంటి తలుపు తట్టిన ఒక పోరాట గాధ వినిపిస్తుంది అన్నారు. కాంగ్రెస్ పాలకులు బూర్గుల రామకృష్ణారావు 1950లో కౌలు గారి చట్టాన్ని తీసుకువచ్చారు, ఆ తర్వాత అందులో 19 70లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం భూ సంస్కరణల చట్టం, పేదల అభివృద్ధికి 20 సూత్రాల పథకం, బ్యాంకుల జాతీయ కరణ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం వంటి గొప్ప చట్టాలను వామపక్ష పార్టీల సహాయంతో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ దేశంలో రాష్ట్రంలో తీసుకు రాగలిగాయి అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది లేదంటే సగటుకు మనిషికి హక్కులు దక్కకుండా పోతాయి, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఓటు హక్కును నాశనం చేస్తుంది, రాజ్యాంగంలో మార్పుల కోసం ప్రయత్నాలు చేస్తుంది కాంగ్రెస్, వామపక్ష పార్టీలు కలిసి ఈ దేశంలో సుదీర్ఘ రాజకీయ ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గుర్తు చేశారు.

# యూరియా యాప్‌పై కేంద్రం శభాష్...

● యాప్‌ను వచ్చే ఖరీఫ్‌కల్లా అన్ని జిల్లాలలో అమలులోకి తేవాలి ● రైతులను సేంద్రియ, ఆర్గానిక్ వ్యవసాయాలు చేసేలా వారిని ప్రోత్సహించాలి ● ఆర్గానిక్ పంటలకు సర్టిఫికేషన్ ఇచ్చేలా త్వరలో సర్టిఫికేషన్ యాప్ ● డిపార్ట్ మెంట్ల వారీగా శాఖల పురోగతిపై ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా (ఫెర్టిలైజర్) యాప్ ను కేంద్ర ఫెర్టిలైజర్ శాఖ అభినందించిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. వచ్చే ఖరీఫ్ కల్లా ఈ యాప్ ను రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి తేవాలని అన్నారు. ఈ రోజు సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, కో–ఆపరేషన్ మరియు హార్టికల్చర్ శాఖల పురోగతిపై వ్యవసాయశాఖ సెక్రటరి మరియు ఆయా శాఖల డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం మరియు తెలంగాణ విజన్ 2047 కార్యాచరణ ప్రణాళికలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు రైతులకు పూర్తిస్థాయిలో చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్గానిక్ పంటలు పండిస్తున్నప్పటికి, మార్కెట్లో నకిలీ ఆర్గానిక్ లేబుల్లతో నకిలీ ఉత్పత్తులు చలామణీ అవుతున్నందున నిజమైన ఆర్గానిక్ పంటలు పండించే రైతులకు నష్టం చేకూరుతుందని మంత్రిగారు అన్నారు. ఇందుకోసం వ్యవసాయశాఖ ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇచ్చే విధంగా ఒక యాప్ తీసుకురానుందని అన్నారు. ఈ యాప్ ద్వారా కొనుగోలుదారు తాను కొనబోయే ఉత్పత్తి ఎక్కడ, ఏ రైతు, ఎలా పండించాడో తెలుసుకుంటాడని అన్నారు. అదేవిధంగా అగ్రివర్సిటీలలోని ఖాళీ ప్రదేశాలలో ఆర్గానికి పంటలు పండించి, అక్కడే స్టాల్స్ పెట్టి అమ్మినట్లైతే రైతులు ఆర్గానిక్ పంటలవైపు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించిన వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా ఇప్పటికే 50 కోట్లు ఖర్చు చేశామని, ఇంకా 50 కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు రైతులకు కావాల్సిన యంత్రాలు మార్కెట్ ధరలకే లభించేలా, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ నేరుగా రైతులకు చేరేలా నిబంధనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పట్టించుకోని కేంద్ర ప్రాయోజిత పథకాలను తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలనుసారం ఒకొక్కటిగా పునరుద్ధరిస్తోందని, అందులో భాగంగా ఈ సంవత్సరం వివిధ పథకాల క్రింద ఇప్పటికే రూ.500 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే ప్రతి పైసను పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని, కేంద్రం నుంచి వచ్చే ఒక్క పైసా కూడా వృథాగా తిరిగి వెళ్లకూడదని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సూచించారు.

వచ్చే ఖరీఫ్ నాటికి పెద్దమొత్తంలో యూరియా బఫర్ స్టాక్ లను నిల్వలో ఉంచుకోవాలని, భవిష్యత్తులో యూరియా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, రైల్వే రేక్ పాయింట్లను కూడా ఎరువుల పంపిణీకి తగ్గట్లుగా ఉండేలా, మరికొన్ని రైల్వే రేక్ పాయింట్లను అదనంగా ఏర్పాటు చేసేవిధంగా రైల్వే అధికారులను కోరాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సన్నాలకు బోనస్ ఇస్తున్నందున, పంటకాలనికి అనుగుణంగా వ్యవసాయశాఖ ద్వారా సన్న వడ్లలో మేలైన వంగడాలను సూచించాలని, రైతులు అట్టి రకాలను ఉత్పత్తి చేసి మంచిధర పొందేటట్లు చూడాలని అన్నారు. అధికశాతం ఖచ్చితత్వంతో శాటిలైట్ మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని, ఈ నెలాఖరు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంటల శాటిలైట్ మ్యాపింగ్ డేటా రావాలని అధికారులను ఆదేశించారు. 3 సంవత్సరాల పంటల శాటిలైట్ మ్యాపింగ్ తో డేటా అందించాలని, డేటా ఫైనలైజ్ చేసేముందు ఒకసారి అధికారులతో ఫీల్డ్ వెరిఫికేషన్ చేయించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని శాఖల డిపాజిట్లు ప్రైవేట్ కమర్షియల్ బ్యాంకులలో కాకుండా కో–ఆపరేటివ్ మరియు అర్బన్ కోఆపరేటీవ్ బ్యాంకులలో చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. అందుకోసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి లేఖ రాయాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ లో కేంద్రం ఇచ్చిన లక్ష్యానికి రెట్టింపు ప్లాంటేషన్ జరిగేలా అధికారులు పనిచేయాలని మంత్రి అన్నారు. తక్కువ పురోగతి ఉన్న ఆయిల్ పామ్ కంపెనీలను రద్దు చేసి, వాటిని ఆయిల్ ఫెడ్ సంస్థకు గాని, వేరే ఇతర కంపెనీలకు కేటాయించాలన్నారు. ఆయిల్ పామ్ కంపెనీలకు సంబంధించిన ఖాళీ ప్రదేశాలలో మోడల్ పామ్ అభివృద్ధి చేసి, ఆయిల్ పామ్ రైతుల సందర్శనార్థం ఉంచినట్లైతే, వారికి వచ్చే అనుమనాలను కూడా నివృత్తి చేసుకోవడానికి వీలు కలుగుతుందని అన్నారు. . ఈ సమావేశంలో వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, హార్టీకల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, హెచ్?ఏసీఏ ఎండి చంద్రశేఖర్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ లక్ష్యం

● కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.2.54 కోట్ల చెక్కులు పంపిణీ ● రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ




సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి... మహిళా సాధికారత, పిల్లలకు నైపుణ్యాలతో కూడిన ప్రమాణవంతమైన విద్య, పేదల ఆరోగ్య భద్రతకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని పి.ఎస్.ఆర్ గార్డెన్?లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని సంగారెడ్డి శాసనసభ నియోజకవర్గ పరిధిలోని కంది, కొండాపూర్, సదాశివపేట, సంగారెడ్డి మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం రూ.2.54 కోట్ల విలువైన చెక్కులను 254 మంది లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు సామాజిక, ఆర్థిక, విద్యా, వైద్య భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతని అన్నారు. ఆ దిశగా పేదల ఆరోగ్య భద్రత, వైద్య రక్షణకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతోందన్నారు. మహిళల ఉన్నతికి మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, పిల్లలకు నైపుణ్యాలు, ప్రమాణాలతో కూడిన విద్య అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంలో భాగంగా వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా బాల భరోసా కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. వయోవృద్ధుల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక బాధ్యత తీసుకుని ప్రణాము కార్యక్రమం ద్వారా వృద్ధుల డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసిందని మంత్రి వివరించారు. ప్రజల ఆరోగ్య భద్రత ప్రభుత్వానిదేనని, ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్య చికిత్సలు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఒకప్పుడు క్యాన్సర్ చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలోనే క్యాన్సర్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో కంటి సంబంధిత కాట్రాక్ట్ శస్త్రచికిత్సలు సహా అన్ని ఆధునిక వైద్య సేవలను సంగారెడ్డి ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధిని మరింత వేగవంతం చేసే దిశగా రూ.31.70 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హెచవతీతీచండీ నిధులతో రూ.8 కోట్ల వ్యయంతో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులకు, సీడీఎంఏ నిధులతో రాజీవ్ పార్క్ సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా అర్బన్ ఇన్?ఫ్రాస్ట్రక్చర్ డెవలప్?మెంట్ పథకం కింద రూ.18.70 కోట్లతో రోడ్లు, మురుగు కాలువలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్?మెంట్ పనులు చేపట్టనున్నారు. హెచవతీతీచండీఏ నిధులతో రూ.2 కోట్ల వ్యయంతో రాజంపేట నుంచి హాస్టల్ గడ్డ వరకు సీసీ రోడ్డు నిర్మాణం, ఫిల్టర్ బెడ్ మరమ్మత్తుల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా మౌలిక సదుపాయాలను విస్తృతంగా అభివృద్ధి చేస్తున్నదని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, చెత్త నిర్వహణ వంటి సౌకర్యాలు బలోపేతం అయితే పట్టణాలు మరింత శుభ్రంగా, సురక్షితంగా మారుతాయని అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీని అభివృద్ధి పరంగా ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సహకారాలు అందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీ ఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి , అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, ఆర్డిఓ రాజేందర్, డాక్టర్ మౌనిక, తహసిల్దార్లు, లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# "తెలంగాణ రైజింగ్"లో భాగస్వామ్యం అవ్వండి

● 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్నదే మా సంకల్పం ● పారిశ్రామికాభివృద్ధికి అవకాశాలు పుష్కలం, పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం ● పెట్టుబడులు పెట్టండి... రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకోండి ● "ఇండియా పెవిలియన్" ప్రారంభోత్సంలో దిగ్గజ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"లో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచిన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి "తెలంగాణ రైజింగ్"లో భాగస్వామ్యం కావాలని దిగ్గజ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణతో కలిసి పని చేసేందుకు.... రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకునేందుకు ముందుకు రావాలని వారిని సాదరంగా ఆహ్వానించారు. మంగళవారం వరల్డ్ ఎకనామిక్ ఫోరం(డబ్ల్యుఈఎఫ్) వార్షిక సదస్సులో భాగంగా దావోస్ లో ఏర్పాటు చేసిన "ఇండియా పెవిలియన్" ప్రారంభోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానిని నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని.... అందుకు అనుగుణంగా దార్శనికతతో కూడిన ప్రణాళికా బద్ధమైన అడుగులు వేస్తున్నామన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేలా నిపుణులు, పారిశ్రామికవేత్తలు, ప్రజల భాగస్వామ్యంతో కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేశామన్నారు. ఈ విజన్ డాక్యుమెంట్ లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే కీలక రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, హెల్త్ కేర్ ఇన్నోవేషన్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్స్, హార్డ్ వేర్ మాన్యుఫ్యాక్చరింగ్, ఐటీ, ఐటీఈఎస్, ఏరో స్పేస్, డిఫెన్స్, టెక్స్ టైల్, అప్పారెల్ మాన్యుఫ్యాక్చరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్, రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ టెక్నాలజీస్ తదితర రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలు, అవకాశాలు, ఇక్కడి ఎకో సిస్టం గురించి వివరించారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను తీసుకొచ్చి... ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. దావోస్ వేదికగా తమ ప్రభుత్వం గత రెండేళ్లలో సుమారు రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులను సమీకరించిందన్నారు. ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తితో పారిశ్రామికాభివృద్ధికి ఉత్తమిచ్చేలా రూపొందించిన పాలసీలను వివరించి, దిగ్గజ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చేలా కృషి చేస్తామన్నారు. "తెలంగాణ బ్రాండ్" మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా లైఫ్ సైన్సెస్ పాలసీ 2.ఁ, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్(టీఏఐహెచ్) ను దావోస్ వేదికగా లాంఛనంగా ఆవిష్కరిస్తామన్నారు.

# ప్రభుత్వ చేయుతతో మారిన గ్రామీణ మహిళల జీవితం

● జేసీబీ నడిపి అడ్డంకులను అధిగమించిన పాలమాకుల అరుణ ● ఎస్‌హెచ్‌జిల సహకారంతో ధైర్యంగా ముందడుగు ● ఆత్మవిశ్వాసం, శ్రమతో సాధించిన విజయం ● ఇతర మహిళలకు ప్రేరణగా నిలిచిన అరుణ కథ ● జేసీబీ నడుపుతున్న అరుణ ధైర్యం ప్రతి మహిళకు స్ఫూర్తి- మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః జేసీబీ వంటి భారీ యంత్రాలు పురుషులే నడపాలి అన్న భావనకు చెక్ పెట్టిన మహిళ పాలమకుల అరుణ. కుటుంబ బాధ్యత, ఆత్మవిశ్వాసం, స్వయం శ?క్తితో నిలబడాలనే తపనతో ఆమె ఈ ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్ర?జా ప్ర?భుత్వ ప్రోత్సాహంతో నేడు ఆమె ప్రయాణం గ్రామీణ మహిళలకు ప్రేరణగా మారింది. జనగాం జిల్లా, జనగాం మండలం, ఎరుగొల్లపాడు గ్రామానికి చెందిన అరుణ పదో తరగతి వరకు చదివారు. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోవడంతో జీవితం కష్టంగా మారింది. 2012లో పాలమకుల నాగరాజును వివాహం చేసుకున్నా, రెండు కుటుంబాల నుంచి ఏలాంటి మద్దతు ల?భించ?లేదు. దీంతో తమ జీవితాన్ని తామే నిర్మించుకోవాల్సి వచ్చింది. అప్పులు, ఆర్థిక ఇబ్బందులతో జీవితం సాగింది. నాగరాజు కుటుంబ బాధ్యతల కోసం జేసీబీ డ్రైవింగ్ నేర్చుకుని డ్రైవర్?గా పనిచేశారు. అదే సమయంలో అరుణ వ్యవసాయ కూలీగా పనిచేశారు. అరుణ కుట్టు పనులు కూడా చేసి జీవ?నాన్ని సాగించింది. అయితే 2013లో అరుణ స్వయం సహాయక సంఘంలో (ఎస్?హెచ్?జి) చేరారు. ఇది ఆమె జీవితంలో కీలక మార్పుకు కారణమైంది. 2014లో ఎస్?హెచ్?జి ద్వారా రూ.1 లక్ష రుణం తీసుకుని పాత అప్పులు తీర్చగలిగారు. క్రమం తప్పకుండా పొదుపు చేయడం, రుణాలు చెల్లించడం వల్ల కుటుంబానికి కొంత ఆర్థిక స్థిరత్వం వచ్చింది.

> పాలమాకుల అరుణ జీవితం గ్రామీణ మహిళల శక్తికి మంచి ఉదాహరణ. ఎస్‌హెచ్‌జిల ద్వారా మహిళలు ఆర్థికంగా మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్నారనడానికి ఆమె నిదర్శనం. ప్రభుత్వం అవకాశం కల్పిస్తే మహిళలు ఏ రంగంలోనైనా రాణిస్తారు. ఈ మధ్య సెర్ప్ నిర్వహించిన ఓ కార్య?క్రమంలో అరుణను కలిశాను. జేసీబీ నడుపుతున్న ఆమె ధైర్యం ప్రతి మహిళకు స్ఫూర్తిదాయకం. ఎన్ని కష్టాలు ఎదురైనా ధైర్యంగా నిలబడి ఈ స్థాయికి అరుణ ఎదగడం ఆనందగా ఉంది. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా లక్షలాది మంది అరుణలను తయారు చేయడమే మా ప్రజా ప్రభుత్వ సంకల్పం.
>
> **డా. దనసరి అనసూయ సీతక్క,**
> **పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, తెలంగాణ**

**జేసీబీ కొనుగోలుతో మారిన జీవితం**

2019లో ఎస్?హెచ్?జి బ్యాంక్ లింకేజ్, గ్రామ సంఘం,స్త్రీ నిధి సహకారంతో జేసీబీ కొనుగోలు చేశారు. ఇది గ్రామంలో మొదటి జేసీబీ కావడం విశేషం. గ్రామస్థుల సహకారంతో పనులు లభించాయి. క్రమశిక్షణతో అప్పులన్నీ పూర్తిగా తీర్చారు. భర్త ప్రోత్సాహంతో అరుణ స్వయంగా జేసీబీ నడపడం నేర్చుకున్నారు. 2024లో విజయవంతంగా జేసీబీ డ్రైవింగ్ పూర్తి చేశారు. మొదట అనుమానంగా చూసిన వారు నేడు ఆమెను అభినందిస్తున్నారు. "భర్త యజమాని, భార్య డ్రైవర్ -- మీరు ఇద్దరూ సరైన జోడి" అని గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు. ఎస్?హెచ్?జిల సహాయంతో అరుణ కుటుంబం ఇప్పటివరకు రూ.22.10 లక్షల వరకు రుణాలు పొందింది. వ్యవసాయం, కిరాణా దుకాణం, టాటా ట్రాలీ వాహనం, ద్విచక్ర వాహనం, బ్యాగుల త?యారి యూనిట్ వంటి పనుల ద్వారా కుటుంబం స్వయం ఆధారంగా నిలబడింది. ప్రస్తుతం జేసీబీ ద్వారా గంటకు రూ.1,000--1,200 వరకు ఆదాయం పొందుతూ రోజుకు సగటున రూ. 4,000 నుంచి రూ. 5,000 ఆదాయాన్నిపొందుతున్నారు. అరుణ ఎస్?హెచ్?జి గ్రూప్ లీడర్?గా, వివో అధ్యక్షురాలిగా, మండ?ల స?మాఖ్య? అధ్యక్షురాలిగా పనిచేస్తున్నారు. ఆమె నాయకత్వంలో గ్రామంలోని అనేక మహిళలు స్వయం ఉపాధి పొందారు. ఎస్?హెచ్?జిల ద్వారా వస్త్ర దుకాణాలు, పిండి మిల్లులు, గాజుల దుకాణాలు ప్రారంబించారు. దీంతో వారి జీవితాలు మారిపోయాయి. ఆర్థికంగా నిల?దొక్కుకోగ?లిగారు. దీంతో గ్రామ?స్తులంతా అరుణ?ను అభినందిస్తున్నారు. స?మాఖ్య అధ్యక్షురాలిగా స్వాతంత్ర, గణతంత్ర దినోత్సవాల్లో జాతీయ పతాకాన్ని ఎగరవేయడం తనకు గర్వంగా ఉందని అరుణ చెబుతున్నారు. చిన్నప్పుడు అంగన్?వాడీ టీచర్ కావాలన్న కల, నేడు మహిళా నాయకురాలిగా నిజమైందన్నారు. హ్యాండ్ లోన్లతో జీవితం మొదలుపెట్టి, నేడు జేసీబీ నడిపే స్థాయికి చేరిన త?న ప్రయాణం ఎస్?హెచ్?జిల శక్తికి గొప్ప ఉదాహరణగా నిలుస్తుంద?న్నారు. ఎస్?హెచ్?జి లు, బ్యాంకు లింకేజీ లోన్లు, ప్ర?భుత్వ చేయుత లేక?పోతే..త?న జీవితం కూలీగానే ముగిసిపోయేద?న్నారు.

# ఇందిరా గాంధీ సేవలు మరువలేనివి

అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప నేత : మంత్రి సీతక్క




తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశానికి మాజీ ప్రధాని, స్వర్గీయ ఇందిరా గాంధీ చేసిన సేవలు మరువ లేనివని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. మంగళవారం కామారెడ్డి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇందిరా గాంధీ విగ్రహం పునఃప్రతిస్థాపనః కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొని విగ్రహావిష్కరణ చేసి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ భారత దేశానికి ఇందిరా గాంధీ సేవలు మరువలేవని, దేశం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ వారిని ఆదర్శంగా తీసుకుని ప్రతి రాష్ట్రంలో వారిని ఆదర్శంగా పరిపాలన చేస్తున్నారని వారి సేవలు తలుచుకుంటూ మరొకసారి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,మాజీ మంత్రి షబ్బీర్ అలీ,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా

# మేడారం జాతర

● ఆర్టీసీ బస్సులు సమర్థవంతంగా నిర్వహించాలి ● అదనపు బస్సులు అందుబాటులో ఉంచుకోవాలి ● జాతర పూర్తయ్యే వరకు మేడారంలోనే ఉండి ఆపరేషన్స్ నిర్వహించాలి ● రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి ● జాతరకి వచ్చే భక్తులకు విస్తృత అవగాహన కలిగించేలా హోర్డింగ్స్‌తో పాటు ఇతర మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించాలి ● ఆర్టీసీలో పెండింగ్ పనులు,బస్ స్టేషన్ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి చేయాలి - మంత్రి పొన్నం ప్రభాకర్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి :మేడారం జాతరకి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ సమర్థవంతంగా బస్సుల ఆపరేషన్స్ నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో సెక్రటేరియట్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గత మేడారం జాతర లో 3491 ఆర్టీసీ బస్సులు నడిపించగా 16.82 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించారు. ఈసారి 20 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ లో ప్రయాణం చేస్తారనే అంచనా తో 4000 బస్సులను నడిపిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అయితే ప్రధానంగా మేడారం వెళ్ళే రూట్లలో వరంగల్ ,హనుమకొండ , ఖమ్మం,కరీంనగర్ రూట్లలో రద్దీ ఎక్కువగా ఉండనుండడంతో రద్దీగా తగిన విధంగా బస్సులు నడపడానికి అక్కడ అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. మేడారం లో ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్ స్టాప్ లో క్యూలైన్ ల వద్ద ప్రయాణికులు జిల్లాల వారిగా వెళ్ళే బస్సులు డిస్ప్లే అయ్యేలా చూడాలని అక్కడ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతంగా పని చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.మేడారంలో సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టినట్టు శాశ్వత ఆర్టీసీ సముదాయ భవనాన్ని నిర్మించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో పెద్ద ఎత్తున రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి జరుగుతున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మేడారం వచ్చే భక్తులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కలిగించేలా హోర్డింగులు, బస్ స్టేషన్లలో , బస్సులో టీవీ ల ద్వారా ప్రచారాలు నిర్వహించాలని సూచించారు. ఆర్టీసీ లో పెండింగ్ పనులు బస్ స్టేషన్ ల అభివృధి పనుల పురోగతి పై ఆరా తీశారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో రాబోయే కాలంలో పూర్తిస్థాయిలో ఈవి బస్సులు రానుండడంతో అందుకు తగిన విధంగా మౌలిక సదుపాయాలు, ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇప్పుడున్న జెబిఎస్ , ఎంజీబీఎస్ మాదిరి నగరంలో మరిన్ని బస్ టెర్మినల్ రావాల్సిన అవసరముందని దానిని స్టడీ చేయాలని ఆర్టీసీ కి సంబంధించిన భూ బదలాయింపు పై జిల్లా కలెక్టర్ల తో మాట్లాడాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న కాలని లకు ఆర్టీసీ ప్రజా రవాణా లో బాగంగా కొత్త రూట్లలో ఇటీవల ప్రారంభించిన ఆర్టీసీ బస్సు మంచి సత్ఫలితాలు ఇస్తుండటంతో తెలంగాణ వ్యాప్తంగా అవసరమైన రూట్లలో బస్సులు నడిపించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. విజన్ 2047 లో ఆర్టీసీ లక్ష్యానికి అనుగుణంగా ఇప్పుడున్న బస్సుల సంఖ్యను మరింత పెంచడం , ఉద్యోగుల సంఖ్యను పెంచడం తదితర వాటిపై కార్యాచరణ తో ముందుకు పోవాలని ఆదేశించారు. సెర్ప్ ద్వారా తీసుకోవాల్సిన మిగిలిన బస్సులను త్వరగా ఆర్టీసీ లోకి తీసుకోవాలి. కింది స్థాయిలో క్షేత్ర స్థాయిలో విజిట్ చేసిన అంశాలు ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. నూతనంగా నిర్మితమవుతున్న పెద్దపల్లి ,ఏటూరు నాగారం బస్ డిపో ల నిర్మాణాలు వేగంగా జరగాలని ఆదేశించారు. మహా లక్ష్మీ ద్వారా 90 కి పైగా డిపోలు లాభాల బాటలో ఉన్నప్పటికీ మిగిలిన డిపోలు నష్టానికి గల కారణాలపై అధ్యయనం చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి,ఆర్టీసీ ఈడిలు, ఆర్ఎంలు,ఇతర ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 22 నుంచి గ్రాండ్ నర్సరీమేళా

● అగ్రి, హార్టీకల్చర్ షో బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రి తుమ్మల ● ఐదు రోజుల పాటు ఐమాక్స్ అంబేద్కర్ విగ్రహం వద్ద 19వ గ్రాండ్‌నర్సరీ మేళా




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్లోని ఐమాక్స్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఐదు రోజుల పాటు నిర్వహించే 19వ గ్రాండ్‌నర్సరీ మేళా బ్రోషర్ను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. కాంక్రీట్ జంగిల్గా మారుతున్న మహానగరాల్లో గ్రీనరీ అవసరమని మంత్రి తుమ్మల అన్నారు. ఈ నెల 22 నుంచి 26 వరకు ఆలిండియా హార్టీకల్చర్, అగ్రికల్చర్ ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా నర్సరీ మేళా ఇంచార్జ్ ఖలీద్ అహ్మద్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన నర్సరీ ఉత్పత్తులతో ఆలిండియా హార్టీకల్చర్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టెర్రస్ గార్డెనింగ్, వర్టికల్ గార్డెనింగ్, హైడ్రోఫోనిక్ సిస్టమ్ వంటి కొత్త పద్ధతులను ఈ షోలో ప్రదర్శిస్తామన్నారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మేళా అందుబాటులో ఉంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా కోల్?కతా, ఢిల్లీ, హర్యానా, ముంబై, బెంగళూరు, ఏపీ, పుణె, షిర్డీ, కడియం, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ప్లాంట్స్?తో 120 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మెడిసినల్, కిచెన్, అవుట్ డోర్, బల్బ్, సీడ్, సీడ్ లింక్స్, ఇండోర్, ఆడినియం, బోన్సాయ్, క్రీపర్స్, ఫ్లవర్స్, ఇంపోర్టెడ్ ప్లాంట్స్ ప్రదర్శిస్తామని రాష్ట్ర మంత్రులు, హార్టీకల్చర్ ఉన్నతాధికారులు ఈ మేళా ప్రారంభిస్తారని ఖలీద్ అహ్మద్ వివరించారు.




# తెలంగాణతో భాగస్వామ్యానికి గూగుల్ ఆసక్తి

● సీఎం రేవంత్ రెడ్డితో గూగుల్ ఏపీఏసీ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా సమావేశం ● ట్రాఫిక్, సైబర్ సెక్యూరిటీ, స్టార్టప్‌లు, వ్యవసాయం, క్లైమేట్ చేంజ్ రంగాల్లో సహకారం ● హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు అవకాశాలపై యూనిలీవర్ పరిశీలన ● యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో భాగస్వామ్యానికి సౌదీ సంస్థ ఆసక్తి ● విద్యా వ్యవస్థకు ఉద్యోగ అవకాశాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాలనేదే మా లక్ష్యం ● యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై సీఎం రేవంత్ వెల్లడి ● భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి తెలంగాణతో కలిసి పనిచేస్తాం ● సీఎం రేవంత్ రెడ్డితో యూఏఈ వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ సంస్థ వివిధ రంగాల్లో తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చింది. వ్యవసాయం, వాతావరణ మార్పు, పట్టణ కాలుష్య సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకుంటామని తెలిపింది. ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ సెక్యూరిటీ, వ్యవసాయం, స్టార్టప్‌లలో భాగస్వామ్యం పంచుకునేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గూగుల్ ఆసియా పసిఫిక్ ఏరియా (ఏపీఏసీ) ప్రెసిడెంట్ సంజయ్ గుప్తాతో సమావేశమయ్యారు. ప్రధానంగా వాతావరణంలో పెను మార్పులు, వ్యవసాయంపై దాని ప్రభావం, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న కాలుష్యం వంటి సమస్యల పరిష్కారాలపై సమగ్రంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న క్యూర్, ప్యూర్, రేర్ ( , , ) అభివృద్ధి నమూనాను వివరించారు. కోర్ హైదరాబాద్ సిటీని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలను వివరించారు. ట్రాఫిక్ కంట్రోల్, సైబర్ సెక్యూరిటీ, స్టార్టప్ ఇన్నోవేషన్‌కు మరింత మద్దతు వంటి రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. తొలి గూగుల్ ఫర్ స్టార్టప్స్ హబ్ను హైదరాబాద్లో ఏర్పాటు చేసినందుకు గూగుల్ బృందానికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ రంగంలో ఎరువుల అతిగా వినియోగం వల్ల ఏర్పడుతున్న సమస్యలు, రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరంపై ఈ సమావేశంలో ప్రతినిధుల బృందం చర్చించింది. సమస్యల పరిష్కారానికి, సమస్యలు తలెత్తకుండా నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గూగుల్ ఏపీఏసీ ప్రెసిడెంట్ శ్రీ సంజయ్ గుప్తా మాట్లాడుతూ, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ సెక్యూరిటీ, వ్యవసాయం, స్టార్టప్‌లు మరియు వాతావరణ మార్పు అంశాల్లో తెలంగాణకు పూర్తి స్థాయిలో మద్దతు అందించేందుకు గూగుల్ సిద్ధంగా ఉందని తెలిపారు. సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విస్తృత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, బీఎఫ్ఎస్ఐ స్కిల్లింగ్, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలాతో భాగస్వామ్యం, ఏఐ పాఠ్యాంశాల అమలును ప్రధానంగా ప్రస్తావించారు. ప్రభుత్వం పాఠశాలలకు ఉచిత విద్యుత్ సరఫరా, టీ–ఫైబర్ ద్వారా హైస్పీడ్ ఇంటర్నెట్ అందిస్తుందని వివరించారు.

**హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు అవకాశాలపై యూనిలీవర్ పరిశీలన**

ప్రపంచ వ్యాప్తంగా వస్తు వినియోగరంగంలో అగ్రగామిగా ఉన్న యూనిలీవర్ సంస్థ, హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేసే అవకాశాలపై ఆసక్తి వ్యక్తం చేసింది. ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్ )2026 సదస్సులో భాగంగా మంగళవారం దావోస్‌లో, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ అండ్ ఆపరేషన్స్ ఆఫీసర్ విల్లెమ్ ఉయిజెన్తో సమావేశమైంది. తెలంగాణలో జీసీసీ ఏర్పాటు అంశంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు కేంద్రంగా హైదరాబాద్ వేగంగా మారుతుందని వివరించారు. దీనిపై స్పందించిన విల్లెమ్ ఉయిజెన్ హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు అవకాశాలను తమ సంస్థ సానుకూలంగా పరిశీలిస్తుందని తెలిపారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఇప్పటికే మెక్‌డొనాల్డ్స్, హైనెకెన్, కాస్టకో వంటి ప్రముఖ ఎఫ్ఎంసీజీ (త్వరగా వినియోగ వస్తువుల) సంస్థల జీసీసీలు విజయవంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు. తెలంగాణకు యూనిలీవర్ విలువైన భాగస్వామి అని, వేగవంతమైన అనుమతులు, లైసెన్సింగ్ ప్రక్రియలతో తెలంగాణ వ్యాపారాలకు అనుకూల రాష్ట్రంగా నిలుస్తోంది అని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహా తెలంగాణ రైజింగ్ బృందం, తెలంగాణలోని పారిశ్రామిక పార్కుల్లో త్వరగా వినియోగ వస్తువుల (ఎఫ్ఎంసీజీ) తయారీ రంగంలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాలని యూనిలీవర్‌ను ఆహ్వానించారు. వాతావరణ పరిరక్షణ, నీటి వినియోగంలో సానుకూలత, ప్లాస్టిక్ వినియోగ తగ్గింపు వంటి యూనిలీవర్ లక్ష్యాలను, తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న పునరుత్పాదక శక్తి, నీటి సంరక్షణ, సర్క్యులర్ ఎకానమీ కార్యక్రమాలతో అనుసంధానం చేసే అంశాలపై కూడా చర్చలు జరిగాయి.



**ఏఐ రంగంలో తెలంగాణతో భాగస్వామ్యానికి రాయల్ ఫిలిప్స్ ఆసక్తి : – హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటుపై చర్చ**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో తెలంగాణతో భాగస్వామ్యమయ్యేందుకు ప్రముఖ హెల్త్ టెక్ సంస్థ రాయల్ ఫిలిప్స్ ఆసక్తి వ్యక్తం చూపింది. హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు అవకాశాలపై కూడా చర్చించేందుకు ముందుకొచ్చింది. ప్రపంచ ఆర్థిక వేదిక2026 వార్షిక సమావేశాల్లో భాగంగా స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం ఫిలిప్స్ గ్లోబల్ నాయకత్వంతో భేటీ అయ్యారు. రాయల్ ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్ , గ్లోబల్ హెడ్ జాన్ విల్లెమ్ స్కీజ్ గ్రాండ్ మాట్లాడుతూ.. ఏఐ రంగంలో తెలంగాణ చేపడుతున్న కార్యక్రమాలు తమను ఆకట్టుకున్నాయని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో తెలంగాణ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత సేవలపై ప్రశంసలు కురిపించారు.

ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన 'తెలంగాణ నెక్స్ట్‌జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 20262030' గురించి ప్రతినిధి బృందం వివరించింది. 2030 నాటికి 250 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఆర్థిక వ్యవస్థ నిర్మించడమే ఈ విధాన లక్ష్యమని, మెడికల్ ఎలక్ట్రానిక్స్ సహా అనుబంధ రంగాలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఔషధ తయారీ, పరిశోధనాభివృద్ధి (ఆర్ అండ్ డీ) రంగాల్లో ప్రపంచ స్థాయి, స్థిరమైన పారిశ్రామిక క్లస్టర్‌ను తెలంగాణలో నిర్మిస్తున్నామని చెప్పారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) , రీజినల్ రింగ్ రోడ్ (ట్రిపుల్ ఆర్ ) మధ్యనున్న ప్రాంతంలో పెరిఅర్బన్ రీజియన్ ఎకానమీ (పూరే) తయారీ, లాజిస్టిక్స్ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కొత్త లైఫ్ సైన్సెస్ విధానం, ఔషధ తయారీ వ్యూహాలు కలిసి తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు పునాది వేస్తాయని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే 2,000కు పైగా లైఫ్ సైన్సెస్ సంస్థలు, బలమైన ఐటీలైఫ్ సైన్సెస్‌హెల్త్ కేర్ టాలెంట్ బేస్, జీనోమ్ వ్యాలీ, 300 ఎకరాలకుపైగా విస్తరించిన మెడికల్ డివైసెస్, మెడికల్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఉన్నాయని మంత్రి వివరించారు.

హైదరాబాద్ వైద్య పర్యాటకానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఇక్కడి ఆస్పత్రులు ఇప్పటికే క్రిటికల్ కేర్, అంబులెన్స్ సేవలు వంటి రంగాల్లో ఏఐను సమర్థవంతంగా వినియోగిస్తున్నాయని చెప్పారు. భవిష్యత్తులో హైదరాబాద్‌ను ఏఐకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏఐ సిటీని నిర్మిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. "ఇదే సరైన సమయం. హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేయడానికి ఇది ఉత్తమ అవకాశమని" మంత్రి పేర్కొన్నారు. తెలంగాణకు వచ్చి.. జీనోమ్ వ్యాలీని సందర్శించాలని మంత్రి ఫిలిప్స్ నాయకత్వాన్ని ఆహ్వానించారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఇప్పటికే మెడ్ ట్రానిక్, ఒలంపస్, జీఈ వంటి అగ్రశ్రేణి సంస్థల ఎంబెడెడ్ ఇంజినీరింగ్, ఆర్ అండ్ డీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. రాయల్ ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్ జాన్ విల్లెమ్ స్కీజ్ గ్రాండ్ మాట్లాడుతూ.. ఆరోగ్య రంగంలో తెలంగాణ చేపడుతున్న ఏఐ ఆధారిత మార్పు అత్యంత ప్రశంసనీయమని అన్నారు. తమ నెదర్లాండ్స్ ప్రధాన కార్యాలయాన్ని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సందర్శించాలని ఆయన ఈ సందర్భంగా ఆహ్వానించారు.

**యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో భాగస్వామ్యానికి సౌదీ సంస్థ ఆసక్తి**

సౌదీ అరేబియాకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థ 'ఎక్స్ పర్టైజ్' స్కిల్ యూనివర్సిటీతో భాగస్వామయ్యేందుకు ఆసక్తి వ్యక్తం చూపింది. సంస్థ ప్రెసిడెంట్ , సీఈఓ మొహమ్మద్ ఆశిఫ్, దావోస్‌లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థకు ఉద్యోగ అవకాశాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాలనే లక్ష్యంతోనే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలు, ప్రాక్టికల్ శిక్షణ అందించడమే స్కిల్ యూనివర్సిటీ ప్రధాన ఉద్దేశమన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. 2047 విజన్‌కు అనుగుణంగా తెలంగాణను భవిష్యత్‌కు సిద్ధమైన ప్రతిభా కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రాథమిక విద్య, ఆధునిక నైపుణ్యాలు, శిక్షణ, మెంటార్‌షిప్ ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యం సాధించడమే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. భారతదేశంలో పూర్తిగా పరిశ్రమల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న తొలి విశ్వవిద్యాలయం స్కిల్ యూనివర్సిటీయే నని ఆయన పేర్కొన్నారు. ఎక్స్ పర్టైజ్ సంస్థ సీఈఓ మొహమ్మద్ ఆశిఫ్ మాట్లాడుతూ.. ప్రతి ఏటా సుమారు 5వేల మంది నైపుణ్య కలిగిన సిబ్బందిని నియమించుకునే అవసరం తమకు ఉందని, ఆ అవసరాలను తీర్చేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో భాగస్వామ్యం చేసుకోవాలని ప్రతిపాదించారు. అవసరమైన అన్ని విభాగాల్లో శిక్షణను యూనివర్సిటీ తో కలిసి ప్రారంభించాలనుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.



మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో ఈ సంస్థ, పెట్రో కెమికల్స్, ఆయిల్ అండ్ గ్యాస్, ఎరువులు, స్టీల్, సిమెంట్, వాటర్ ట్రీట్‌మెంట్, విద్యుత్ ఉత్పత్తి వంటి నైపుణ్యాధారిత రంగాల్లో ప్లాంట్ నిర్వహణ సేవలను అందిస్తోంది.

**భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి తెలంగాణతో కలిసి పనిచేస్తాం : సీఎం రేవంత్ రెడ్డితో యూఏఈ వెల్లడి**

భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి యూఏఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి హెచ్.ఈ. అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ తెలిపారు. ప్రపంచ ఆర్థిక వేదిక 2026 సదస్సులో భాగంగా దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డితో యూఏఈ మంత్రి మంగళవారం భేటీ అయ్యారు. 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందంతో కలిసి రాష్ట్రంలో చేపట్టే భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, ముఖ్యంగా భారత్ ఫ్యూచర్ సిటీపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ ను వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ అభివృద్ధి అవకాశాలపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇది దేశంలోనే తొలి నెట్–జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకోనుందని తెలిపారు. సుమారు 30 వేల ఎకరాల్లో విస్తరించే ఈ నగరంలో ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, నివాస, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ ప్రాజెక్ట్ లో ఇప్పటికే మారుబేని, సెమ్ కార్ప్ వంటి అంతర్జాతీయ సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయని, ఇటీవలే రిలయన్స్ గ్రూప్ వంతారాతో ఫ్యూచర్ సిటీలో కొత్త జూ ఏర్పాటు కోసం అవగాహన ఒప్పందం కుదిరిందని సీఎం వెల్లడించారు. తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటుకు తమ ప్రభుత్వం ఆసక్తిగా ఉందని అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ తెలిపారు. ప్రాజెక్ట్ వేగవంతమయ్యేందుకు రెండు ప్రభుత్వాల అధికారులతో సంయుక్త టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. యూఏఈ ఫుడ్ క్లస్టర్‌తో తెలంగాణ కలిసి పనిచేసి గ్రామీణ, వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ తరపున ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

● గ్రామాలకు సేవ చేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గ్రామాలను ఎంపిక చేయాలి ● కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ● నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రతి సర్పంచ్ పని చేయాలని పంచాయతీ రాజ్ శాఖ రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మంగళవారం జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలు ప్రజాస్వామ్యానికి పునాది లాంటివని, ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని తెలిపారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రభుత్వం గ్రామాభివృద్ధి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో సర్పంచుల కీలక పాత్ర పోషించాలని మంత్రి సీతక్క అన్నారు. ప్రజలతో నిరంతరం సమన్వయం తో పారదర్శకంగా పాలన సాగించాలని ఆమె పిలుపునిచ్చారు.

గ్రామాభివృద్ధి కోసం సమర్థవంతంగా సేవలందించి, జిల్లాలోని గ్రామాలను రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గ్రామాభివృద్ధి సంబంధిత కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పరిశుభ్రత, త్రాగునీరు, పచ్చదనం, విద్య, ఆరోగ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తే గ్రామాలు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామాల్లో చేపట్టే పనులన్నీ నాణ్యతతో, పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## "బీసీల 'ఓటు' అణ్వాయుధం!

**బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు చిన్న శ్రీకాంత్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ సమాజంలో అత్యంత ముఖ్యమైన, విస్తృతమైన సామాజిక వర్గం వెనుకబడిన తరగతులు. దేశ జనాభాలో సగానికిపైగా ఉన్నప్పటికీ, వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ వాటా మాత్రం దానికి అనుగుణంగా లేదు. చారిత్రక అణచివేత, సామాజిక అసమానతల కారణంగా రాజ్యాధికారంలో బీసీలకు దక్కాల్సిన గౌరవం, స్థానం ఇంకా పూర్తిస్థాయిలో లభించలేదు. ఈ నేపథ్యంలో, బీసీలకు నిజమైన అధికార పట్టాభిషేకం జరగాలంటే, వారు తమ చేతిలో ఉన్న అత్యంత శక్తివంతమైన 'అణ్వాయుధం' -- ఓటు --ను సక్రమంగా, సమష్టిగా ప్రయోగించాల్సిన సమయం ఆసన్నమైంది.

ఓటు: హిస్సా, ఇజ్జత్, హుకుమత్ సాధన మార్గం

బీసీలు కోరుకుంటున్నది కేవలం సంక్షేమ పథకాలు కాదు, తమకు రాజ్యాంగం కల్పించిన సమగ్ర న్యాయం. ఆ న్యాయాన్ని మూడు ప్రధాన అంశాలలో చూడవచ్చు. హిస్సా (వాటా) బీసీల జనాభా బలానికి అనుగుణంగా వారికి విద్య, ఉద్యోగాలు, నిధుల పంపిణీ మరియు రాజకీయ పదవులలో తగిన వాటా (హిస్సా) దక్కాలి. ప్రభుత్వ విధానాలు రూపొందించేటప్పుడు, కేటాయింపులు చేసేటప్పుడు బీసీల అవసరాలు, సంఖ్య తప్పకుండా పరిగణనలోకి రావాలి. ఈ 'హిస్సా' కోసం పోరాడటానికి ఓటు ఏకైక శక్తివంతమైన సాధనం. ఇజ్జత్ (గౌరవం) అనేక తరాలుగా సామాజికంగా అణచివేయబడిన బీసీ వర్గాలు, సమాజంలో గౌరవం (ఇజ్జత్) తో తలెత్తుకునేలా చూడాలి. వారి సంప్రదాయ వృత్తులకు, నైపుణ్యాలకు సరైన గుర్తింపు, విలువ దక్కాలి. రాజకీయంగా ఉన్నత స్థానాల్లో బీసీ నాయకులు ఉండటం వలన, సామాజిక గౌరవం దానంతటదే పెరుగుతుంది. హుకుమత్ (అధికారం) అత్యంత కీలకమైన అంశం అధికారం (హుకుమత్). చట్టసభలలో, నిర్ణయాత్మక కమిటీలలో బీసీల ప్రాతినిధ్యం పెరగాలి. బీసీలకు సంబంధించిన సమస్యలను, విధానాలను వారే స్వయంగా రూపొందించి, అమలు చేసే అధికారం (హుకుమత్) రావాలి. రాజ్యాధికార పట్టాభిషేకం అంటే ఇదే. కేవలం హక్కు కాదు, రాజ్యాధికార సాధనం భారత రాజ్యాంగం అందించిన అత్యంత విలువైన ఆయుధం ఓటు హక్కు. ఈ వర్గం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఏమిటంటే, తమ సంఖ్యా బలానికి తగిన విధంగా ఓటును ఒక ఐక్య శక్తిగా మలచలేకపోవడం. బీసీల ఓటు వివిధ రాజకీయ పార్టీల మధ్య, కులాల మధ్య చీలిపోవడం వల్ల, ఏ ఒక్క రాజకీయ శక్తి కూడా వారి హిస్సా, ఇజ్జత్, హుకుమత్ డిమాండ్లను నిర్ణయాత్మక శక్తిగా పరిగణించడం లేదు.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవం

● బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సంబురాలు
● రాష్ట్ర కార్యాలయంలో జెండా ఎగురవేసి స్వీట్లు పంపిణీ
● 45 ఏళ్లకే జాతీయాధ్యక్షుడు నియామకం హర్షనీయం
● బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బూర నర్సయ్య గౌడ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ గారు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా.. హైదరాబాద్?లోని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా సంబురాలు జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి టపాసులు పేల్చి, స్వీట్లు పంచుతూ ఆనందం వ్యక్తం చేశారు. "జై బీజేపీ" నినాదాలతో పార్టీ కార్యాలయం హోరెత్తింది. ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బూర నర్సయ్య గౌడ్ గారు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సంబురాల్లో బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. ఎన్. గౌతం రావు, వేముల అశోక్, బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండే, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. శిల్పారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఇవాళ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.

## దుర్గం చెరువు బాధ్యత మాది

**హైడ్రా కమిషనర్ రంగనాథ్**

తెలంగాణ బ్యూరోప్రతినిధి: నగరంలోని దుర్గంచెరువుపై హైడ్రా ప్రత్యేక దృష్టి సారించింది. చెరువు పరిసర ప్రాంతాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. జీహెచ్ఎంసీ, జలమండలి, నీటిపారుదల, రహేజా అధికారులతో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా రంగనాథ్? మాట్లాడుతూ సమీప ప్రాంతాల నుంచి మురుగునీరు చేరడం వల్లే దుర్గం చెరువులో గుర్రపుడెక్క భారీగా పెరిగిందన్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోలేదని.. ఇకపై ఈ చెరువు బాధ్యతను హైడ్రా తీసుకుంటుందని చెప్పారు. దుర్గంచెరువులో గుర్రపుడెక్క పెరగ డంతో పర్యాటకం దెబ్బతింది. దీంతో చెరువులో పర్యాటక బోట్లు నిలిచిపోయాయి. బోటింగ్ లేకపోవడంతో సందర్శకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. శాఖల మధ్య సమన్వయ లోపంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ దుర్గం చెరువును పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టారు.

## అది సిట్ కాదు.. ట్రాష్

● రేవంత్ బావమరిది కుంభకోణం బయటపెట్టినందుకే కక్ష సాధింపు ● మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణ ● హరీష్‌రావును ఏడు గంటలకుపైగా ప్రశ్నించిన సిట్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డి బావమరిది కుంభకోణం బయటపెట్టినందుకే సిట్ విచారణ పేరుతో తనపై రేవంత్ కక్ష సాధించాలనుకుంటున్నాడని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. సిట్ కాదు.. అది ట్రాష్ అంటూ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ అనంతరం హరీష్ రావు మంగళవారం సాయంత్రం తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు. రేవంత్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఫోన్ ట్యాపింగ్ కేసులో నిరాధార ఆరోపణలు చేశారు. రేవంత్ ఇచ్చిన సిట్ నోటీసు పూర్తిగా ట్రాష్. సిట్ అడిగిందేమీ లేదు. గంట ప్రశ్నలు అడగడం ఫోన్ వచ్చిందని బయటకు వెళ్లడం. ఇదే ఈ రోజంతా సిట్ అధికారులు చేసిన పని. ఆ ఫోన్ రేవంత్ చేశాడో, సజ్జనార్ చేశాడో. ఎన్నిసార్లు పిలిచినా సిట్ విచారణకు హాజరవుతా. కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో కేసులు ఎదుర్కొన్నాం. మీరిచ్చిన నోటీసులు నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. ఫోన్ ట్యాపింగ్ కేసులో హైకోర్ట్, సుప్రీం కోర్టు.. రెండూ నాపై కేసులు కొట్టివేశాయి. నాకు నైతిక మద్దతు ఇచ్చిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ధన్యవాదాలు. సంఘీభావం తెలిపిన పార్టీ నేతలకు శిరసువంచి నమస్కరిస్తున్నా. రాష్ట్ర ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారు. రేవంత్ బావమరిది కుంభకోణం బయటపెట్టినందుకే నాపై కక్ష సాధింపు. పొద్దున ఆరోపణ చేస్తే సాయంత్రం నోటీసు పంపించారు.

బొగ్గు కుంభకోణంపై హైకోర్టు జడ్జికి ఆధారాలిస్తాం. బొగ్గు కుంభకోణంలో మొదటి లబ్ధిదారుడు రేవంత్ బావమరిది సృజన్ రెడ్డి. అతడు వేల కోట్ల కుంభకోణానికి తెరతీశాడు. దీనిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశాం. సింగరేణి టెండర్ సైట్ విజిట్ అంశంపై మేం ప్రశ్నించాం. దేవుడిపై ఒట్లు వేసి మోసం చేశావు అంటే యాదాద్రిలో రేవంత్ కేసు పెట్టించాడు. ఏదో ఒక కేసులో రేవంత్ ఇరికించాలని చూస్తున్నాడు. రేవంత్ ప్రభుత్వం కుంభకోణాల మయంగా మారింది. కాంగ్రెస్ సర్కార్ స్కాములపై ఎక్కడైనా చర్చకు సిద్ధం. ప్రజలు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి" అని హరీష్ రావు వ్యాఖ్యానించారు.

**ఎన్నిసార్లైనా విచారణకు వస్తా :** మంత్రుల మధ్య వాటాల పంపకం రోడ్డు మీదకు రావడంతో అందరి దృష్టి మళ్లించేందుకే తనపై సిట్ విచారణ జరుపుతోందని హరీశ్?రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాలను గౌరవిస్తా, ఎన్నిసార్లు విచారణకు పిలిచినా హాజరవుతానని స్పష్టం చేశారు. సీఎం బావమరిది స్కామ్? బయటపెట్టినందుకే నాకు నోటీసులు వచ్చిన కారణంగా వాటిని గౌరవంగా భావిస్తానన్నారు. ఏదో ఒక కేసులో తనను ఇరికించాలని సీఎం ప్రయత్నిస్తున్నారన్న హరీశ్?రావు ఇప్పటికే సీఎం రేవంత్?రెడ్డి అనేక కేసులు పెట్టించారని అన్నారు. రేవంత్?రెడ్డి ప్రభుత్వం కుంభకోణాల నిలయంగా మారిందని, గ్యారంటీలను గాలికొదిలి దండుపాళ్యం ముఠాలా దోచుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్? సర్కారు స్కామ్?లపై ఎక్కడైనా చర్చకు తాను సిద్ధమని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు.

**విచారణ వీడియో మొత్తం బయటపెట్టాలి :** రేవంత్?రెడ్డిని అస్సలు విడిచిపెట్టమని, మరింత గట్టిగా పోరాడుతామని హరీశ్?రావు తెలిపారు. ఇవాళ జరిగిన విచారణపై ప్రభుత్వం లీక్?లు ఇచ్చే అవకాశం ఉందని, ధైర్యం ఉంటే తన విచారణ వీడియో మొత్తం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. తమకు ఇచ్చే నోటీసులు మీ పతనాన్ని వేగవంతం చేస్తాయని దుయ్యబట్టారు. ఫోన్? ట్యాపింగ్? కేసులో మాజీ మంత్రి, బీఆర్?ఎస్? ఎమ్మెల్యే హరీశ్?రావు సిట్? విచారణ హాజరైన సంగతి తెలిసిందే. ఉదయం 11:00 గంటలకు మొదలైన విచారణ సుమారు 7 గంటల పాటు కొనసాగింది. ఉదయం హరీశ్?రావు వెంట న్యాయవాదులను పీఎస్? లోపలికి పోలీసులు అనుమతించలేదు. జూబ్లీహిల్స్? పీఎస్?లో హరీశ్?రావును సిట్? అధికారులు ఏసీపీ వెంకటగిరి, ఎస్పీ రవీందర్? రెడ్డి విచారణ చేశారు. పోలీస్?స్టేషన్? వద్ద భారీగా పోలీసులు మోహరించి శాంతిభద్రతలను అదుపులో ఉంచారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాలని ఆయనకు సోమవారం సిట్? నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆయన జిల్లా పర్యటనలో ఉండటంతో సిట్? సిబ్బంది నోటీసులను కోకాపేటలోని ఆయన ఇంట్లో ఇచ్చి వెళ్లారు.ప్రభాకర్ రావు హైదరాబాద్ రావడంతోనే దాదాపు రెండు సంవత్సరాలుగా జరుగుతున్న ఫోన్? ట్యాపింగ్? కేసు అనేక మలుపులు తిరుగుతున్న విషయం తెలిసిందే. బీఆర్?ఎస్? పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ నేతలు, వ్యాపారులు మొదలు జడ్జీల ఫోన్లనూ ట్యాప్? చేశారని, వాటికి సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేశారన్న ఆరోపణలపై పంజాగుట్ట పోలీస్? స్టేషన్లో 2024 సంవత్సరం మార్చిలో కేసు నమోదైంది.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 28, ఛార్మినార్ జోన్
సంక్షిప్త టెండరు
నిట్ నెం.05/EE.Div.No. 28/GHMC/2025-26, తేది: 19-01-2026
పని వివరణ: మెయింటెనెన్స్ పనుల సంఖ్య: (08). అంచనా వ్యయం : 102.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 20-01-2026 మ॥ 3.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 23-01-2026 మ॥ 3.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ షేక్ సనొద్దిన్, సెల్: 7993727669.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ - 28, CRZ, GHMC
DIPR.RO.No.14038-PP/CL/Advt/1/2025-26 , Dt: 20-01-2026

NEIL GOGTE INSTITUTE OF TECHNOLOGY
(Unit of Keshav Memorial Technical Educational Society)
Affiliated to Osmania University, Approved by AICTE, New Delhi.
D.no.10tc-111, Kachivanisingaram(v), Uppal, Hyderabad.
Ph: 040-2988 8262
WANTED EXPERIENCED
PRINCIPAL,
PROFESSORS, ASSOCIATE
PROFESSORS, ASSISTANT PROFESSORS IN CSE,
CSE (AI ML) Departments.
Salary as per AICTE norms. Interested (and eligible) candidates can send their resumes to resumes@ngit.ac.in | rakesh@ngit.ac.in by 27th January, 2026. Ph: 9000206010.
Secretary

KESHAV MEMORIAL ENGINEERING COLLEGE
(A Unit of Keshav Memorial Technical Educational Society),
Affiliated to Osmania University, Approved by AICTE, New Delhi.
Survey No. 35, Kachavanasingaram (V), Ghatkesar (M), Medchal - Malkajgiri Dist.
Ph no: 040-29560247 | www.kmec.in
WANTED EXPERIENCED
PRINCIPAL,
PROFESSORS, ASSOCIATE
PROFESSORS, ASSISTANT PROFESSORS IN CSE,
CSE (AI ML) Departments.
Salary as per AICTE norms. Interested (and eligible) candidates can send their resumes to resumes@kmec.in | rakesh@ kmec.in by 27th January, 2026. Ph: 9000206010.
Secretary

AU SMALL FINANCE BANK
Registered Office:19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001. www.aubank.in
LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS
The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on 20 February 2026 between 11:00 AM – 3:00 PM (Time) at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation
E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in)
PEDDAPALLE -25660001110482|PARKAL -25660001142731 25660000958403 25660001099521|VANASTHALIPURAM -25660000357494|KARIMNAGAR - 25660001168182 25660001150965|HANAMKONDA - WARANGAL - 25660001074258
Note: The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.
Sd/-
Manager
AU Small Finance Bank Limited

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ hmda
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్
బహిరంగ ప్రకటన
ప్లానింగ్ డిపార్ట్‌మెంట్
File No. 008749/HMDA/02578/SWBP/SKP1/2025-REV
శ్రీమతి మేతుకుపల్లి అర్పితా రెడ్డి గతంలో రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, నార్సింగి గ్రామంలోని సర్వే నెం. 159లో స్టిల్ట్ + 5 పై అంతస్తులతో కూడిన నివాస భవన నిర్మాణ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారు మరియు దానికి ఈ కార్యాలయం ఫైల్ నెం. 011900/BP/HMDA/2458/SKP/2022, తేదీ: 13.02.2023 ద్వారా ఆమోదం తెలిపింది.
తేదీ: 21.10.2025 నాటి దరఖాస్తు ద్వారా శ్రీమతి మేతుకుపల్లి అర్పితా రెడ్డి, రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, నార్సింగి గ్రామంలోని సర్వే నెం. 159లోని ప్లాట్ నెం. 80లో 418.03 చదరపు మీటర్ల విస్తీర్ణంలో స్టిల్ట్ + 5 పై అంతస్తులతో (5వ అంతస్తు TDR) కూడిన సవరించిన భవన నిర్మాణ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారు.
అందువల్ల, రంగారెడ్డి జిల్లా, గండిపేట (మండలం), నార్సింగి (గ్రామం)లో సర్వే నెం. 159లోని ప్లాట్ నెం. 80లో ఉన్న సవరించిన భవన నిర్మాణ అనుమతికి సంబంధించిన ప్లాట్ యజమానులు / కొనుగోలుదారులు / ఒప్పందదారులు, ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి (15) రోజులలోపు తమ అభ్యంతరాలు / సూచనలు ఏవైనా ఉంటే ఈ కార్యాలయానికి రాతపూర్వకంగా తెలియజేయగలరు. పైన పేర్కొన్న వ్యవధిలోపు ఎటువంటి అభ్యంతరాలు / సూచనలు అందకపోతే, రంగారెడ్డి జిల్లా, గండిపేట (మండలం), నార్సింగి (గ్రామం)లో సర్వే నెం. 159లోని ప్లాట్ నెం. 80లో 371.5 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించనున్న స్టిల్ట్ + 5 అంతస్తుల (5వ అంతస్తు TDR అంతస్తు) భవనానికి సంబంధించిన సవరించిన నిర్మాణ అనుమతి కోసం వచ్చిన దరఖాస్తును, ఈ కార్యాలయంలో అందు బాటులో ఉన్న పత్రాల ఆధారంగా పరిశీలించడం జరుగుతుంది.
సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, డైరెక్టర్, ప్లానింగ్ - II HMDA
DIPR.RO.No.14056-PP/CL/Advt/1/2024-25 , Dt: 20-01-2026




## భారత్-యూఏఈ నవశకం

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ ఇటీవల భారతదేశంలో పర్యటించడం ఇరు దేశాల మధ్య ఉన్న దృఢమైన బంధానికి ఒక చారిత్రాత్మక చిహ్నంగా నిలిచింది. ఈ పర్యటన కేవలం దౌత్యపరమైన మాత్రమే కాకుండా, భారతదేశ ఇంధన భద్రత మరియు ఆర్థిక ప్రగతిని తదుపరి స్థాయికి తీసుకెళ్లే ఒక గొప్ప వ్యూహాత్మక అడుగు. షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ నాయకత్వంలో యూఏఈ, భారత్‌కు అత్యంత నమ్మకమైన మిత్రదేశంగా ఎదిగింది. ఈ పర్యటనలో భాగంగా కుదిరిన పౌర అణుశక్తి సహకార ఒప్పందం మరియు ఆహార భద్రతా కారిడార్ నిర్మాణం వంటి నిర్ణయాలు రెండు దేశాల మధ్య ఉన్న ఆర్థిక అనుబంధాన్ని మరింత పటిష్టం చేశాయి. మధ్యప్రాచ్య దేశాలలో భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉన్న యూఏఈ, మన దేశ మౌలిక సదుపాయాల కల్పనలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ఈ పర్యటన ద్వారా మార్గం సుగమం చేసింది.

ఇదే సమయంలో అబుదాబి తీరప్రాంతంలో భారత ప్రభుత్వ రంగ సంస్థ రెండు భారీ చమురు బావులను కనుగొనడం అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్టను పెంచింది. విదేశీ గడ్డపై, ముఖ్యంగా చమురు నిల్వలు పుష్కలంగా ఉన్న అబుదాబిలో మన దేశీ సంస్థలు ఈ విజయాన్ని సాధించడం ఒక మైలురాయి. ఈ చమురు బావుల ద్వారా లభించే నిల్వలు భారత ఇంధన అవసరాలను తీర్చడంలో కీలకంగా మారనున్నాయి. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరల హెచ్చుతగ్గుల నుండి భారతదేశానికి రక్షణ లభిస్తుంది. మన స్వంత కంపెనీలు అక్కడ చమురును వెలికి తీస్తుండటం వల్ల దిగుమతి ఖర్చులు తగ్గడమే కాకుండా, విదేశీ మారక ద్రవ్యం ఆదా అయ్యి దేశ ఆర్థిక వ్యవస్థకు బలాన్ని చేకూరుస్తుంది. అబుదాబి పాలకులతో ఉన్న సత్సంబంధాల వల్లే ఇటువంటి కీలకమైన అన్వేషణ హక్కులు మనకు లభించాయి.

భారతదేశం మరియు మధ్యప్రాచ్య దేశాల మధ్య సంబంధాలు ఇప్పుడు కేవలం చమురు కొనుగోలు మరియు అమ్మకాలకే పరిమితం కాకుండా, ఒక వ్యూహాత్మక భాగస్వామ్యంగా మారాయి. యూఏఈ, సౌదీ అరేబియా వంటి దేశాలు భారత్‌ను తమ భవిష్యత్తు ఆర్థిక మిత్రుడిగా చూస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం భారత్-మధ్యప్రాచ్యం-యూరప్ ఆర్థిక కారిడార్ వంటి భారీ ప్రాజెక్టులు. ఈ రవాణా మార్గం ద్వారా భారతదేశం నుండి మధ్యప్రాచ్య దేశాల మీదుగా ఐరోపాకు వస్తువుల రవాణా వేగవంతం అవుతుంది. షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ వంటి నాయకుల మద్దతుతో భారత్, మధ్యప్రాచ్య దేశాల మధ్య ఉన్న సత్సంబంధాలు కేవలం ఆర్థిక పరమైనవే కాకుండా, ప్రాంతీయ శాంతి మరియు భద్రతలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ సహకారం వల్ల భారతదేశం ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా, ప్రపంచ వేదికపై ఒక శక్తివంతమైన ఆర్థిక దేశంగా ఎదిగేందుకు అవకాశం కలుగుతోంది.

మధ్యప్రాచ్య దేశాలతో ఉన్న ఈ సంబంధాల వల్ల భారతీయ కార్మికులకు అక్కడ లభిస్తున్న ఉపాధి అవకాశాలు మరియు మన దేశానికి వస్తున్న పెట్టుబడులు భారత దేశ తలసరి ఆదాయాన్ని పెంచడంలో తోడ్పడుతున్నాయి. షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ పర్యటన మరియు అబుదాబి చమురు బావుల విజయం వెరసి భారత్ తన ఇంధన అవసరాల కోసం ఇతరులపై ఆధారపడకుండా, తనకంటూ ఒక పటిష్టమైన వనరుల వ్యవస్థను నిర్మించుకోగలుగుతోంది. ఇది రాబోయే దశాబ్ద కాలంలో భారత్ దేశాన్ని ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా మార్చడంలో ప్రధాన భూమిక పోషిస్తుంది.

భారతదేశం మరియు మధ్యప్రాచ్య దేశాల మధ్య ఈ బంధం కేవలం భౌగోళిక వనరులకే పరిమితం కాకుండా, భవిష్యత్తు సాంకేతికత మరియు అంతరిక్ష పరిశోధనల వరకు విస్తరించింది. యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారతదేశంతో పౌర అణుశక్తి రంగంలో కుదుర్చుకున్న ఒప్పందం ఒక విప్లవాత్మక అడుగు. దీనివల్ల భారతదేశంలోని అణు విద్యుత్ కేంద్రాలకు అవసరమైన సాంకేతికత మరియు ఇంధన సరఫరాలో స్థిరత్వం లభిస్తుంది. అబుదాబిలో మన దేశీయ కంపెనీలు కనుగొన్న చమురు నిల్వలు ఒకవైపు మన శిలాజ ఇంధన అవసరాలను తీరుస్తుండగా, ఈ అణుశక్తి ఒప్పందాలు మన దేశ స్వచ్ఛమైన ఇంధనం వైపు అడుగులు వేయడానికి సహకరిస్తాయి. ఈ రకమైన బహుముఖ వ్యూహం వల్ల భారతదేశం పర్యావరణ లక్ష్యాలను చేరుకోవడంతో పాటు పారిశ్రామికంగా కూడా బలోపేతం అవుతుంది.

మధ్యప్రాచ్య దేశాలతో మనకున్న దౌత్య సంబంధాలు ఇప్పుడు ఒక కొత్త మలుపు తిరిగాయి. గతంలో మనం కేవలం చమురును కొనుగోలు చేసే వినియోగదారు దేశంగా మాత్రమే ఉండేవాళ్లం, కానీ ఇప్పుడు అబుదాబి వంటి ప్రాంతాల్లో చమురు బావుల అన్వేషణ మరియు ఉత్పత్తిలో భాగస్వాములుగా మారాం. ఇది భారతదేశం యొక్క సాఫ్ట్ పవర్ మరియు సాంకేతిక సామర్థ్యానికి నిదర్శనం. షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ పర్యటనలో కుదిరిన రక్షణ రంగ ఒప్పందాలు కూడా గమనించదగ్గవి. రక్షణ పరికరాల తయారీలో యూఏఈ పెట్టుబడులు పెట్టడం వల్ల మన దేశంలో స్వదేశీ పరిజ్ఞానంతో ఆత్మనిర్భర ఆయుధాల తయారీ వేగవంతం అవుతుంది. ఇది మన సైనిక శక్తిని పెంచడమే కాకుండా రక్షణ ఎగుమతులను కూడా ప్రోత్సహిస్తుంది.

భారతదేశం మరియు మధ్యప్రాచ్య దేశాల మధ్య నెలకొన్న ఈ దృఢమైన బంధం కేవలం వర్తకానికే పరిమితం కాకుండా, ఒక నూతన ఆర్థిక కారిడార్ నిర్మాణానికి దారితీసింది. యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ పర్యటనలో భాగంగా కుదిరిన ఒప్పందాలు, భారతదేశం నుండి మధ్యప్రాచ్యం మీదుగా ఐరోపాకు అనుసంధానించే రైలు మరియు ఓడరేవు వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయి. ఈభారీ ప్రాజెక్టు వల్ల రవాణా సమయం భారీగా తగ్గి, భారతీయ వస్తువులు ప్రపంచ మార్కెట్లలో తక్కువ ధరకే లభించే అవకాశం కలుగుతుంది. అబుదాబిలో మన దేశీయ కంపెనీలు కనుగొన్న చమురు బావులు ఈ ఆర్థిక వ్యవస్థకు ప్రాణవాయువు వంటి ఇంధనాన్ని అందించనుండగా, ఈ రవాణా మార్గాలు ఆ సంపదను ప్రపంచవ్యాప్తంగా విస్తరించేలా చేస్తున్నాయి.

మరోవైపు, భారత్‌లో ఆహార భద్రతను పటిష్టం చేయడంలో యూఏఈ కీలక పాత్ర పోషిస్తోంది. దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయబోతున్న ఫుడ్ పార్కులలో యూఏఈ భారీ పెట్టుబడులు పెడుతోంది. దీనివల్ల మన రైతులకు అంతర్జాతీయ స్థాయి సాంకేతికత అందుబాటులోకి రావడమే కాకుండా, వారి ఉత్పత్తులకు మధ్యప్రాచ్య దేశాల్లో మంచి ధర లభిస్తుంది. అబుదాబిలో లభించిన చమురు బావుల ద్వారా మన ఇంధన అవసరాలు తీరుతుంటే, ఈ ఆహార ఒప్పందాల ద్వారా మన వ్యవసాయ రంగం లాభసాటిగా మారుతోంది. ఈ రకమైన పరస్పర సహకారం వల్ల రెండు దేశాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా, భవిష్యత్తులో వచ్చే ఎలాంటి ఆర్థిక సంక్షోభాలనైనా తట్టుకునే శక్తి లభిస్తుంది.

యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత పర్యటన మరియు అబుదాబిలో మన దేశీయ సంస్థలు సాధించిన చమురు అన్వేషణ విజయం కేవలం వర్తక సంబంధాలు మాత్రమే కావు; అవి భారతదేశ ఇంధన భద్రత మరియు ఆర్థిక స్వయంసమృద్ధికి దారితీసే ఒక గొప్ప వ్యూహాత్మక విజయాలు. మధ్యప్రాచ్య దేశాలతో మన బంధం ఇప్పుడు కేవలం కొనుగోలుదారు మరియు విక్రేత స్థాయి నుండి భాగస్వాముల స్థాయికి ఎదిగింది. అబుదాబిలో కనుగొన్న రెండు కొత్త చమురు బావులు రాబోయే దశాబ్ద కాలంలో మన దిగుమతి ఖర్చులను తగ్గించి, రూపాయి విలువను స్థిరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ రకమైన అంతర్జాతీయ సహకారం మరియు వనరుల లభ్యత వల్ల భారతదేశం తన ఆర్థిక లక్ష్యాలను వేగంగా చేరుకోవడమే కాకుండా, 2030 నాటికి ప్రపంచ వేదికపై ఒక శక్తివంతమైన మరియు సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థగా నిలబడటం ఖాయమని స్పష్టమవుతోంది.




# భారత ఆర్థిక విజయభేరి

- 2028 నాటికి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీసెర్చ్ తన తాజా నివేదికలో వెల్లడైన ఆర్థిక భవిష్యత్తు
- తలసరి ఆదాయమే అభివృద్ధి చెందిన దేశంగా గుర్తించడానికి ప్రధాన కొలమానం
- భారీ జనాభా కారణంగా తలసరి ఆదాయంలో మనం ఇంకా వెనుకబడి ఉన్నాం
- తయారీ రంగం లో పెట్టుబడులు పెరిగితేనే ఉపాధికి పెద్ద అవకాశాలు

తేజస్విని
హైదరాబాద్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీసెర్చ్ తన తాజా నివేదికలో భారతదేశ ఆర్థిక భవిష్యత్తుపై కీలక అంచనాలను వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం, భారత్ 2028 నాటికి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడమే కాకుండా, 2030 నాటికి 'ఎగువ-మధ్య-ఆదాయ' దేశాల జాబితాలోకి ప్రవేశించనుంది.ఒక దేశం యొక్క మొత్తం ఆదాయాన్ని ఆ దేశ జనాభాతో భాగించగా వచ్చే సగటునే తలసరి ఆదాయంఅంటారు. సరళంగా చెప్పాలంటే, దేశ సంపదలో సగటున ఒక వ్యక్తి వాటా ఎంత అనేదే ఇది తెలియజేస్తుంది. ప్రస్తుతం అమెరికాలో తలసరి ఆదాయం సుమారు 90,000 డాలర్లు, జర్మనీలో 80,000 డాలర్లు, మరియు చైనాలో 14,000 డాలర్లుగా ఉండగా, భారతదేశం ప్రస్తుతం 3,000 డాలర్ల వద్ద ఉంది. మన దేశ జీడీపీ ప్రపంచంలో నాలుగవ స్థానంలో ఉన్నప్పటికీ, భారీ జనాభా కారణంగా తలసరి ఆదాయంలో మనం ఇంకా వెనుకబడి ఉన్నాము. 2030 నాటికి దీనిని 4,500 డాలర్ల పైకి చేర్చడమే మన ప్రధాన లక్ష్యం.ప్రపంచ బ్యాంక్ ఒక దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా గుర్తించడానికి తలసరి ఆదాయాన్నే ప్రధాన కొలమానంగా తీసుకుంటుంది. ప్రస్తుత ఎస్‌బిఐ నివేదిక ప్రకారం భారత్ ఎగువ-మధ్య-ఆదాయ దేశంగా మారడం అంటే మన తలసరి ఆదాయం పెరిగి సామాన్యుల కొనుగోలు శక్తి మెరుగుపడుతుందని అర్థం.

**నివేదికలోని ముఖ్యాంశాలు:** ప్రపంచ దేశాల సరసన భారత్: 2030 నాటికి భారత్ చైనా మరియు ఇండోనేషియాతో కలిసి ఎగువ-మధ్య-ఆదాయ దేశాల క్లబ్‌లో చేరనుంది. ప్రపంచ బ్యాంక్ వర్గీకరణ ప్రకారం, ఒక దేశపు తలసరి స్థూల జాతీయ ఆదాయం సుమారు 4,500 దాటితే దానిని ఎగువ-మధ్య-ఆదాయ దేశంగా పరిగణిస్తారు.

**వృద్ధి పథం:** 2007లో భారత్ దిగువ-మధ్య-ఆదాయ వర్గంలోకి ప్రవేశించింది. 1961లో కేవలం 90 డాలర్లుగా ఉన్న తలసరి ఆదాయం, 2007 నాటికి 910 డాలర్లకు చేరుకుంది. ప్రస్తుతం ఇది మరింత వేగంగా పెరుగుతూ 2030 నాటికి 4,000 మార్కును తాకనుంది.

**జీడీపీ లక్ష్యాలు:**

2007: 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ
2014: 2 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ
2021: 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ
2025: 4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ (ప్రస్తుతం భారత్ 4వ స్థానంలో ఉంది)
2027/28: 5 ట్రిలియన్ మార్కును చేరుకుని ప్రపంచంలో 3వ స్థానానికి చేరనుంది.
2035/36: 10 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా ఎదగనుంది.

**వికసిత్ భారత్ - 2047:** వచ్చే 23 ఏళ్లలో భారత్ అధిక ఆదాయ దేశం కావాలంటే, డాలర్ పరంగా నామినల్ జీడీపీ సగటున 11.5% వృద్ధి చెందాలి. ప్రస్తుతం ఉన్న వృద్ధి రేటును బట్టి చూస్తే ఇది సాధ్యమేనని ఎస్‌బిఐ నివేదిక అభిప్రాయపడింది. భారతదేశం 2030 నాటికి 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. కేవలం వృద్ధి రేటుపైనే కాకుండా, మౌలిక మార్పులపై దృష్టి పెడితేనే మనం చైనా మరియు అమెరికా వంటి దేశాలకు ధీటుగా నిలబడగలం.

**విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు:** భారతదేశం ప్రస్తుతం ఏడాదికి సుమారు 70 నుండి 80 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తోంది. అయితే, మన 146 కోట్ల నాభా మరియు అవసరాలతో పోలిస్తే ఇది చాలా తక్కువ. చైనా తన వృద్ధి దశలో ఏడాదికి 150 నుండి 200 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించింది. మన లక్ష్యం కనీసం ఏటా 100 బిలియన్ డాలర్ల నికర పెట్టుబడులను సాధించడం కావాలి.గత ఐదేళ్లలో మన దేశంలోకి వచ్చిన పెట్టుబడులలో ఎక్కువ భాగం సేవా రంగం మరియు సాంకేతికతకే పరిమితమయ్యాయి. తయారీ రంగం లో పెట్టుబడులు పెరిగితేనే ఉపాధి లభిస్తుంది. సింగపూర్ వంటి చిన్న దేశం కూడా మనకంటే ఎక్కువ పెట్టుబడులను ఆకర్షిస్తోందంటే, మన నిబంధనలు ఇంకా సరళీకృతం కావాలని అర్థం. భూసేకరణ, కార్మిక చట్టాలు మరియు విద్యుత్ సరఫరాలో స్థిరత్వం ఉంటేనే విదేశీ కంపెనీలు భారత్‌ను తమ ప్రధాన కేంద్రంగా ఎంచుకుంటాయి.పెట్టుబడుల రాక పోకల మధ్య సమతుల్యత దెబ్బతినకుండా చూడాలి. లాభాలను విదేశాలకు తీసుకెళ్లడం కంటే, వాటిని తిరిగి ఇక్కడే పెట్టుబడిగా పెట్టేలా ప్రోత్సాహకాలు అందించాలి. వియత్నాం మరియు థాయిలాండ్ వంటి దేశాలు ఇస్తున్న రాయితీలను మనం గమనించి, అంతకంటే మెరుగైన వాతావరణాన్ని కల్పించాలి.

**ప్రవాస భారతీయుల పెట్టుబడి సంస్కరణలు :** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు 3.2 కోట్ల మంది ప్రవాస భారతీయులు ఉన్నారు. వారు ఏటా సుమారు 100 బిలియన్ డాలర్ల నిధులను భారత్‌కు పంపిస్తున్నారు. అయితే, ఇవి కేవలం కుటుంబ అవసరాలకే పరిమితమవుతున్నాయి. వీటిని దేశ నిర్మాణంలో పెట్టుబడులుగా మార్చాలి. ప్రస్తుత 180 రోజుల నిబంధనను 90 రోజులకు తగ్గించడం ద్వారా విదేశాల్లోని వ్యాపారవేత్తలు భారత్‌లో ఎక్కువ సమయం గడిపే అవకాశం ఉంటుంది.ప్రవాస భారతీయులు దేశంలో పెట్టే పెట్టుబడులపై పన్ను మినహాయింపు ఇవ్వడం వల్ల దేశానికి వచ్చే విదేశీ మారక ద్రవ్యం పెరుగుతుంది. చైనా తన ప్రవాస పౌరుల పెట్టుబడుల ద్వారానే తన తయారీ రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లింది. భారత్ కూడా అదే నమూనాను అనుసరించాలి. ఎన్ఆర్ఐ బాండ్లు మరియు మౌలిక సదుపాయాల నిధులలో వారి భాగస్వామ్యాన్ని పెంచాలి. పన్ను నిబంధనల సంక్లిష్టత వల్ల చాలా మంది పెట్టుబడి పెట్టడానికి భయపడుతున్నారు. దీనిని నివారించడానికి ఏక గవాక్ష విధానం ద్వారా వారికి ప్రత్యేక గుర్తింపు మరియు సౌకర్యాలు కల్పించాలి. వారి ద్వారా విదేశీ సాంకేతికతను కూడా భారత్‌కు తీసుకురావచ్చు.

**డిజిటల్ ద్రవ్య ,క్రిప్టో సంస్కరణలు :** ప్రపంచ ఆర్థిక రంగం వేగంగా డిజిటల్ ఆస్తుల వైపు మళ్లుతోంది. భారత్ ఇప్పటికే యుపిఐ ద్వారా డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచ నాయకుడిగా ఉంది. కానీ, క్రిప్టో మరియు బ్లాక్‌చైన్ రంగంలో అనిశ్చితి నెలకొంది. స్పష్టమైన చట్టాలు లేకపోవడం వల్ల వేల కోట్ల రూపాయల పెట్టుబడులు దుబాయ్ మరియు సింగపూర్ వంటి దేశాలకు తరలిపోతున్నాయి. క్రిప్టోకరెన్సీని కేవలం నిషేధించకుండా, దానిని ఒక ఆస్తిగా గుర్తించి నియంత్రించాలి. 30% పన్ను మరియు 1% టిడి ఎస్ వంటి భారమైన నిబంధనలను సవరించాలి. దీనివల్ల దేశంలో కొత్త అంకుర సంస్థలు ఏర్పడతాయి మరియు వేల సంఖ్యలో ఉద్యోగాలు లభిస్తాయి. అమెరికా మరియు యూరోపియన్ యూనియన్ దేశాలు ఇప్పటికే ఈ దిశగా అడుగులు వేస్తున్నాయి. బ్లాక్‌చైన్ టెక్నాలజీని ప్రభుత్వ పాలనలో, భూ రికార్డుల నిర్వహణలో మరియు సరఫరా గొలుసులో వాడటం ద్వారా అవినీతిని తగ్గించవచ్చు. ఈ రంగంలో పరిశోధనలను ప్రోత్సహించడం ద్వారా భారత్ ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో అగ్రస్థానానికి చేరుకుంటుంది.

**పరిశోధన మరియు అభివృద్ధి వ్యవస్థ:** భారతదేశం ప్రస్తుతం తన జీడీపీలో కేవలం 0.7% మాత్రమే పరిశోధనలకు ఖర్చు చేస్తోంది. అదే చైనా 2.4%, అమెరికా 3.4% మరియు ఇజ్రాయెల్ 5% పైగా ఖర్చు చేస్తున్నాయి. మనం ప్రపంచ శక్తిగా ఎదగాలంటే ఈ ఖర్చును కనీసం 2% నుండి 3% కి పెంచాలి. కేవలం ప్రభుత్వమే కాకుండా, ప్రైవేటు సంస్థలు కూడా పరిశోధనల్లో భాగస్వాములు కావాలి. విద్యాసంస్థలు కేవలం డిగ్రీలను ఇచ్చే కేంద్రాలుగా కాకుండా, ఆవిష్కరణల కేంద్రాలుగా మారాలి. పేటెంట్ ఫైలింగ్‌లో భారత్ ప్రస్తుతం మెరుగుపడుతున్నప్పటికీ, చైనా ఏడాదికి ఫైల్ చేసే లక్షలాది పేటెంట్లతో పోలిస్తే మనం చాలా వెనుకబడి ఉన్నాం. పరిశోధకులకు భారీగా ఉపకార వేతనాలు మరియు ప్రయోగశాలల సౌకర్యం కల్పించాలి.

పరిశోధన నుండి వాణిజ్య ఉత్పత్తి వరకు ప్రయాణం సులభతరం కావాలి. కొత్తగా కనుగొన్న టెక్నాలజీలను పరిశ్రమలు వెంటనే స్వీకరించేలా ప్రోత్సాహకాలు ఉండాలి. రక్షణ, అంతరిక్షం మరియు ఆరోగ్య రంగాల్లో స్వదేశీ పరిశోధనలకు పెద్దపీట వేయాలి.

**ఎగుమతుల లక్ష్యం:** 2030 నాటికి వస్తువులు మరియు సేవల ఎగుమతులను 2 ట్రిలియన్ డాలర్లకు చేర్చడం మన ప్రధాన లక్ష్యం. ప్రస్తుతం మన ఎగుమతులు సుమారు 750-800 బిలియన్ డాలర్ల వద్ద ఉన్నాయి. అంటే మనం ఏటా కనీసం 15-20% వృద్ధిని సాధించాలి. కేవలం ఐటీ సేవలపైనే ఆధారపడకుండా, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ మరియు రసాయనాల ఎగుమతులను పెంచాలి.ప్రస్తుతం ప్రపంచం చైనా ప్లస్ వన్ వ్యూహాన్ని అనుసరిస్తోంది. అంటే కంపెనీలు చైనాకు ప్రత్యామ్నాయంగా మరో దేశాన్ని వెతుకుతున్నాయి. ఈ అవకాశాన్ని భారత్ అందుకోవాలి. వస్తువుల నాణ్యతలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటించాలి. లాజిస్టిక్స్ (రవాణా) ఖర్చులను ప్రస్తుతం ఉన్న 14% నుండి 8%కి తగ్గించాలి, అప్పుడే మన వస్తువులు ప్రపంచ మార్కెట్లో తక్కువ ధరకే లభిస్తాయి. చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు ఎగుమ తుల్లో చేయూతనివ్వాలి. వారికి అంతర్జాతీయ మార్కెట్లపై అవగాహన కల్పించి, సులభంగా రుణాలు అందజేయాలి. వ్యవసాయ ఎగుమతులలో కూడా విలువ జోడింపు చేయడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచవచ్చు.

**స్టాక్ మార్కెట్, గ్లోబల్ క్యాపిటల్ :** భారత స్టాక్ మార్కెట్ విలువ ఇప్పటికే 4-5 ట్రిలియన్ డాలర్ల మార్కును తాకింది. కానీ, ప్రపంచ మార్కెట్లలో మన వాటా ఇంకా పెరగాలి.అంతర్జాతీయ పెట్టుబడిదారులు చైనా నుండి తమ పెట్టు బడులను ఉపసంహరించుకుంటున్న తరుణంలో, భారత్ అత్యంత సురక్షితమైన గమ్యస్థానంగా కనిపించాలి.మన దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు సామాన్య ప్రజలు మార్కెట్లో పెట్టుబడులు పెట్టేలా అవగాహన పెంచాలి. స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ మరింత పారదర్శకతను తీసుకురావాలి. అమెరికాలోని వాల్ స్ట్రీట్ తరహాలో ముంబైని అంతర్జాతీయ ఆర్థిక కేంద్రంగా మార్చాలి.విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడుల నిబంధనలను స్థిరంగా ఉంచాలి. పదే పదే పన్నుల మార్పులు చేయడం వల్ల ఇన్వెస్టర్లు వెనక డుగు వేస్తారు. భారతీయ కంపెనీలు విదేశీ స్టాక్ మార్కెట్లలో నేరుగా లిస్ట్ అయ్యేలా అనుమతులు ఇవ్వడం ద్వారా ప్రపంచ మూలధనాన్ని ఆకర్షించవచ్చు.

**మేధో వలసల నిరోధం :** ప్రతి ఏటా లక్షలాది మంది మేధావులు, డాక్టర్లు, ఇంజనీర్లు భారత్ నుండి విదేశాలకు వెళ్ళిపోతున్నారు. వీరి చదువు కోసం భారత్ వేల కోట్లు ఖర్చు చేస్తోంది, కానీ వారి సేవలు ఇతర దేశాలకు అందుతున్నాయి. దీనిని నివారించడానికి రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్ పథకాలను అమలు చేయాలి.దేశంలోనే ప్రపంచ స్థాయి పరిశోధనా సంస్థలు మరియు ఆవిష్కరణా కేంద్రాలను నిర్మించాలి. స్టార్టప్ ఇండియా పథకాన్ని మరింత లోతుగా తీసుకెళ్లి, యువతకు ఇక్కడే కోట్లాది రూపాయల నిధులు అందేలా చూడాలి. జీవన ప్రమాణాలు , స్వచ్ఛమైన గాలి, నీరు మరియు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా మేధావులను ఇక్కడే ఉంచుకోవచ్చు.విదేశాల్లో ఉన్న భారతీయ శాస్త్రవేత్తలను సందర్శక ఆచార్యులుగా మన విశ్వవిద్యాలయాలకు ఆహ్వానించాలి. వారి అనుభవాన్ని మన విద్యార్థులకు అందజేయాలి. ప్రతిభకు తగిన గుర్తింపు మరియు వేతనం ఇక్కడే లభిస్తే, ఎవరూ దేశం విడిచి వెళ్ళరు.

**సహజ వనరులు -ఇంధన స్వయం సమృద్ధి :** భారత్ తన చమురు అవసరాలలో 85% దిగుమతి చేసుకుంటోంది. దీనివల్ల మన విదేశీ మారక నిల్వలు హరించుకుపోతున్నాయి. దీనికి పరిష్కారంగా గ్రీన్ హైడ్రోజన్ మరియు సౌర శక్తిపై భారీగా పెట్టుబడులు పెట్టాలి. 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించాలి. ఎలక్ట్రానిక్ వాహనాలు మరియు చిప్ తయారీకి అవసరమైన రేర్ ఎర్త్ మినరల్స్ కోసం ఇతర దేశాలపై ఆధారపడటం ప్రమాదకరం. ఆఫ్రికా మరియు దక్షిణ అమెరికా దేశాలతో ఒప్పందాలు చేసుకుని, ఆ ఖనిజ గనులను సొంతం చేసుకోవాలి. దేశీయంగా ఉన్న నిల్వలను వెలికితీయడానికి అత్యాధునిక సాంకేతికతను వాడాలి.నీటి వనరుల యాజమాన్యం కూడా ఆర్థిక వ్యవస్థలో కీలకం. నదుల అనుసంధానం మరియు భూగర్భ జలాల పెంపు ద్వారా వ్యవసాయాన్ని స్థిరీకరించాలి. ఇంధన భద్రత ఉంటేనే దేశం ఎలాంటి అంతర్జాతీయ ఒత్తిళ్లకైనా తలొగ్గకుండా ఉండగలదు.

**రక్షణ సంస్కరణలు, తలసరి ఆదాయం :** భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా ఉంది. దీనిని మార్చి, మనం ఆయుధ ఎగుమతిదారుగా ఎదగాలి. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ ఉత్పత్తుల తయారీలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని పెంచాలి. 2030 నాటికి కనీసం 5 బిలియన్ డాలర్ల విలువైన రక్షణ పరికరాలను ఎగుమతి చేయాలి.

ఆదాయం - ప్రతిష్ట:

తలసరి ఆదాయం: ప్రస్తుతం భారత్ తలసరి ఆదాయం సుమారు 2,800 - 3,000. అమెరికా (80,000+), జర్మనీ (50,000+) లతో పోలిస్తే మనం చాలా వెనుకబడి ఉన్నాం. మన తక్షణ లక్ష్యం చైనా (13,000+) స్థాయికి చేరుకోవడం. దీనికోసం జీడీపీ వృద్ధి రేటు కనీసం 8% పైగా ఉండాలి.

అంతర్జాతీయ మీడియా: భారత్ గురించి పాశ్చాత్య మీడియాలో వచ్చే తప్పుడు కథనాలను తిప్పికొట్టడానికి మనకంటూ ఒక అంతర్జాతీయ స్థాయి వార్తా సంస్థఉండాలి. దేశం సాధిస్తున్న విజయాలను ప్రపంచానికి చాటి చెప్పాలి.అంతర్జాతీయ వార్తా సంస్థలతో,రేటింగ్ ఏజెన్సి లతో కూడా భారత్ సత్సంబంధాలు ఏర్పరచుకుంటూ ,మన దేశ విజయాలను ప్రపంచానికి ఎప్పటికప్పుడు తెలిసేలా చేస్తూ ఉండాలి.

భారతదేశం 2030 నాటికి ఆర్థిక అగ్రరాజ్యంగా ఎదగడానికి ఎస్‌బిఐ నివేదిక ఒక స్పష్టమైన మార్గాన్ని చూపింది, కానీ ఈ వృద్ధి కేవలం అంకెలకు మాత్రమే పరిమితం కాకూడదు. పైన పేర్కొన్న తొమ్మిది కీలక సంస్కరణలను ప్రభుత్వం మరియు వ్యవస్థలు యుద్ధ ప్రాతిపదికన అమలు చేయకపోతే, భారత్ మధ్యస్థ ఆదాయ ఉచ్చు లో చిక్కుకునే ప్రమాదం ఉంది. అంటే, దేశం ఒక స్థాయి వరకు అభివృద్ధి చెంది, ఆ తర్వాత వృద్ధి ఆగిపోయి పేదరికం, నిరుద్యోగం పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా విదేశీ పెట్టుబడులు రాకపోతే మౌలిక సదుపాయాలు కుంటుపడతాయి, మేధో వలసలు కొనసాగితే దేశం తన మేధస్సును కోల్పోతుంది, మరియు తలసరి ఆదాయం పెరగకపోతే సామాజిక అసమానతలు పెరిగి అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లుతుంది.

ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వస్తున్న మార్పులు భారతదేశానికి ఒక గొప్ప అవకాశం. ఒకవేళ మనం సమయానుకూలంగా క్రిప్టో, రక్షణ, మరియు పరిశోధనా రంగాల్లో సాహసోపేతమైన సంస్కరణలు చేపట్టకపోతే, పొరుగు దేశాలైన చైనా లేదా ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల కంటే మనం వెనుకబడిపోయే ప్రమాదం ఉంది. కేవలం జనాభా ఉంది కదా అని మనం నిశ్చింతగా ఉంటే, అది జనాభా లాభం కాకుండా జనాభా విపత్తు గా మారే అవకాశం ఉంది. కాబట్టి, 2030 నాటికి చైనా స్థాయి తలసరి ఆదాయాన్ని అందుకోవాలన్నా, అంతర్జాతీయ వేదికపై అగ్రరాజ్యంగా నిలబడాలన్నా ఈ

# పురపోరు మొదలుకానుంది ఇక !

డా.పోలం సైదులు
9441930361

ప్రస్తుతం తెలంగాణరాష్ట్రంలోని మున్సిపాలిటీ,కార్పొరేషన్ లలో ఎన్నికల నగారా మోగనుంది.ఫిబ్రవరిలోనే పూర్తిచేయాలనే నేపథ్యంలో భాగంగా ఇప్పటికే డెడికేటెడ్ కమిషన్ 2011జనాభాలెక్కలను ప్రాతిపదికగా తీసుకోని కులాల వారీగా నివేదికను సమర్పించడం జరిగింది.రిజర్వేషన్ ఆధారంగా మొత్తం 121 మున్సిపాలిటీలోని 2704 వార్డులకు రిజర్వేషన్ ఆధారంగా 121 మున్సిపల్ చైర్మన్ స్థానాలకు షెడ్యూల్డ్ తెగలకు 5,షెడ్యూల్డ్ కులాలకు 17, బీసీలకు 38,జనరల్ మహిళలకు 31,అన్ రిజర్వడ్ జనరల్ కు 30 స్థానాలనకు రిజర్వేషన్ కేటాయించగా 10 కార్పొరేషన్ లలోని 840 వార్డులకు రిజర్వేషన్ ఆధారంగా మేయర్ స్థానాలలో 4 మహిళలకు కేటాయిస్తూ,షెడ్యూల్డ్ తెగలకు 1,షెడ్యూల్డ్ కులాలకు 1,బీసీలకు 3,జనరల్ మహిళలకు 4,అన్ రిజర్వడ్ జనరల్ కు 1 స్థానాలను కేటాయించడం జరిగింది. వార్డులలో షెడ్యూల్డ్ తెగలకు 27,షెడ్యూల్డ్ కులాలకు 97,బీసీలకు 296,జనరల్ మహిళలకు 220,అన్ రిజర్వడ్ జనరల్ కు 200 స్థానాలను కేటాయించడం జరిగింది. అత్యధికంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీలో 300 వార్డులుండగా వరంగల్, కరీంనగర్‌లో 66 వార్డులు,భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నిజాంబాద్,పెద్దపల్లి,మంచిర్యాల,మహబూబ్ నగర్ లలో 60 వార్డులు, అత్యల్పంగా నల్గొండలో 48 వార్డులుండడం గమనార్హం.

ఇప్పటికే ఓటర్ల జాబితాను సిద్ధంచేసిన ఎన్నికల కమిషన్ 52లక్షల 43వేల ఓటర్లలో 25.62 లక్షలు పురుషులు,25.80లక్షల మహిళలు మరియు ఇతరులు 640 మంది ఉండగా అందులో మహిళలే అధికంగా ఉండటం గమనార్హం. ఈ పుర ఎన్నికలలో బ్యాలెట్ పేపర్లు ముద్రిస్తూ,అందులో నచ్చని అభ్యర్థులుంటే నోటానుపయోగించుకునేలా గుర్తును ముద్రించనున్నారు.అలాగే ఈ ఎన్నికలలో పార్టీల గుర్తులుండటం మూలంగా ప్రజలు ఏపార్టీకి ఎంత మద్దతు నిస్తున్నారో తెలియబోతుండడం విశేషం.ఇదిలా ఉంటే నోటిఫికేషన్ రాకముందే సీటును ఆశించే అభ్యర్థులు పార్టీనాయకత్వంతో పైరవీలు కొనసాగిస్తూ ఓటర్లమద్దతు కూడబెట్టడానికి అంతర్గతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. దేశంలో 74వ రాజ్యాంగసవరణ చట్టం ప్రకారం పట్టణ స్థానిక సంస్థలు ఏర్పాటై స్థానిక స్వపరిపాలన కొనసాగుతుంది.జనాభా మరియు అభివృద్ధి ఆధారంగా పట్టణసంస్థలలో 40000 లోపు జనాభాను నగర పంచాయతీగా,10 లక్షలలోపు జనాభా కలిగివుంటే మున్సిపాలిటీ లేదా పురపాలక సంఘంగా,ఆపై జనాభా ఉన్న ప్రాంతాలను నగరపాలక సంస్థలుగా విభజించుకొని పరిపాలన సౌలభ్యం కోసం పాలనగావించడం జరుగుతుంది. మున్సిపల్ కార్పొరేషన్ చేత నిర్వహించబడే ప్రాంతాన్ని మున్సిపల్ ఏరియా అంటారు.ప్రతి మున్సిపల్ ప్రాంతాన్ని వార్డులుగా పిలువబడే ప్రాదేశిక నియోజకవర్గాలుగా విభజించబడుతుంది.మున్సిపల్ కార్పొరేషన్ అనేది వార్డుల కమిటీతో ఏర్పడి,ఐదేళ్లకాలానికి వయోజన ఫ్రాంచైజీ ఆధారంగా కార్పొరేటర్లను వార్డులకమిటీకి ఎన్నుకోవడం జరుగుతుంది.మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతంలోని వార్డులసంఖ్య అనేది ఆ నగరజనాభా ప్రకారం నిర్ణయించబడుతుంది. ఇందులో కొన్నిసీట్లు షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగలు,వెనుకబడిన తరగతుల చెందినవారికి అలాగే మహిళలకు ప్రత్యేకంగా కేటాయించబడతాయి. మున్సిపాలిటీలో పాలన రెండువర్గాలుగా విభజించబడి ఉంటుంది

**ప్రజా ప్రతినిధులు:** ప్రజలు నేరుగా ఓటువేసి వార్డుసభ్యులను (కౌన్సిలర్లు/కార్పొరేటర్లు) ఎన్నుకుంటారు.వీరిలో ఒకరు చైర్మన్ (మునిసిపాలిటీ) లేదా మేయర్ (కార్పొరేషన్) గా ఎంపికవుతారు.

**అధికారులు:** ప్రభుత్వం తరపున మున్సిపల్ కమిషనర్ కార్యనిర్వాహక అధికారిగా ఉంటారు.వీరు కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాలను అమలుచేయడం జరుగుతుంది. నగర మేయర్ మునిసిపల్ కార్పోరేషన్ కు అధిపతిగా కొనసాగుతూ,మునిసిపల్ కార్పొరేషన్ల కార్యనిర్వాహక అధికారాలను కలిగివుండి, కౌన్సిలర్ల సమన్వయంతో కార్పొరేషన్ ప్రణాళిక,అభివృద్ధికి సంబంధించిన అన్ని రకాల కార్యక్రమాలను నిర్దేశించడం జరుగుతుంది.వీటి అమలును ఎగ్జిక్యూటివ్ అధికారులు (కమీ షనర్లు) పర్యవేక్షిస్తారు.రాజ్యాంగంలోని పన్నెండవ షెడ్యూల్‌లో మునిసిపల్‌కార్పొరేషన్లు బాధ్యతవహించే విధులు,కార్యనిర్వహణ, పథకాల అమలు,ఆదాయ వనరుల విషయాలు జాబితాచేయ బడి ఉన్నాయి.

**విధులు :** మున్సిపాలిటీలు ప్రజలకవసరమైన కనీస సదుపాయాలను కల్పించడానికి అధిక ప్రాధాన్యతనివ్వడం జరుగుతుంది.

**నీటి సరఫరా:** త్రాగునీటి సరఫరా మరియు పైపులైన్ల నిర్వహణ. దేశీయ, పారిశ్రామిక,వాణిజ్య ప్రయోజనాల కోసం నీటి సరఫరా.

**పారిశుద్ధ్యం:** మురుగునీటి పారుదల మరియు చెత్త సేకరణ,నవీకరణ పద్ధతులను అవలంభించడం.

**వీధి దీపాలు:** వీధుల్లో విద్యుత్ దీపాల ఏర్పాటు మరియు నిర్వహణతో పాటు పార్కింగ్ స్థలాలు,బస్ స్టాపు లాంటి ప్రజా సౌకర్యాలను కల్పించడం.




**రోడ్లు:** పట్టణపరిధిలోని రహదారుల నిర్మాణం మరియు మరమ్మతులు.

జనన మరణాల నమోదు: జనన,మరణ ధృవీకరణ పత్రాలజారీ.

**మురికివాడల అభివృద్ధి:** వెనుకబడిన ప్రాంతాల ఆధునీకరణ. నగరంలో ప్రజారోగ్యం మరియు పారిశుధ్యం మరియు పరిశుభ్రత,మశూచి,పోలియో, కలరా,క్షయ మరియు డిఫ్తీరియా వంటి వ్యాధులకు టీకా శిబిరాలు, పాఠశాలలు,లైబ్రరీలు మరియు నగరంలోని మ్యూజియంల నిర్వహణ.

**ఆర్థిక,సామాజికాభివృద్ధికి ప్రణాళిక:** పట్టణ ప్రణాళికతో సహాపట్టణ ప్రణాళిక ఏర్పాటుచేయడం.భూ వినియోగం,భవనాల నిర్మాణ నియంత్రణతో పాటు పట్టణ అటవీ,పర్యావరణ పరిరక్షణ అంశాలను ప్రోత్సహించడం. వికలాంగులు,మానసిక వికలాంగులతో సహా సమాజంలోని బలహీన వర్గాల ప్రయోజనాలను పరిరక్షించడం.పట్టణ పేదరిక నిర్మూలనకు పాటుపడుతూ పార్కులు, తోటలు,ఆటస్థలాలు వంటి సౌకర్యాలు కల్పించడం.సాంస్కృతిక,విద్యా,సౌందర్య అంశాలపై ప్రచారం కొనసాగిస్తూ జంతువులపై క్రూరత్వాన్ని నివారించడం లాంటి కార్యక్రమాలకు పూనుకోవాల్సి ఉంటుంది.

**ఆదాయ వనరులు:**పన్నులు: ఇంటి పన్ను,ఆస్తిపన్ను మరియు నీటిపన్ను, మార్కెట్లు,వాహనాలపై పన్నులు (వాణిజ్యపరంగా మాత్రమే) వంటివి.

**ఫీజులు:** లైసెన్స్ ఫీజులు - భవన నిర్మాణ అనుమతుల ద్వారా ఆదాయం.

**ప్రభుత్వ గ్రాంట్లు:** రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలిచ్చే నిధులు ఆదాయవనరులుగా ఉన్నాయి. పట్టణాలలోని ప్రజలంతా కలిసికట్టుగా వుండి అభివృద్ధిని కాంక్షించే నిస్వార్థపరుడిని,ప్రజల క్షేమం,సంక్షేమం,అభివృద్ధిని కాంక్షించే వ్యక్తులను ఎన్నుకోవడం ఎంతో మంచి పరిణామం.ఎలాంటి కక్ష్యలు,కుట్రలు లేకుండా,ఎన్నికల అధికారులతో సహకరిస్తూ,ఈ మున్సిపాలిటీ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన భాధ్యత ప్రతి పౌరుడిపై వున్నది.కావున ఆ దిశగా పయనించాలని ఆశిద్దాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## సుంకం పూరించడమే ట్రంప్ దౌత్యం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకైక ఆయుధం సుంకం.ఇతర దేశాలతో మిత్రత్వానికి,శత్రుత్వానికి ఆయన వాడేది సుంకమే.సామ, బేధ,దాన,దండోపాయాల్లో ఆయనకి తెలిసింది దండోపాయమే.అందుకు మార్గం పన్నుల విధింపు.పెంపు.తాజాగా తన మిత్ర బృందం యూరప్ దేశాలకు తాఖీదు ఇచ్చాడు...గ్రీన్లాండ్ పై అమెరికా వైఖరిని సమర్థించక పోతే ఇప్పటికిప్పుడు ఆయా దేశాల నుండి వచ్చే దిగుమతులపై 15 శాతం పన్ను పెంపు,ముందుముందు మరింత పెంపు అని.గ్రీన్లాండ్ పై ఆయన వైఖరి అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు పూర్తి విరుద్ధం.కబ్జా తరహా దౌర్జన్యం.ఆ చిన్న అంటార్కిటికా ప్రాంతం డెన్మార్క్ పాలనలో ఉంది.దాన్ని అమెరికా కు ధారాదత్తం చెయ్యమని అయ్యవారి అల్టిమేటం.అది సరికాదన్న యూరోపియా సమాఖ్యపై బెదిరింపు.తిరిగి ఆయా దేశాలు కూడా ధీటుగానే స్పందించాయి..అమెరికాతో తమ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని పక్కకు పెడుతు న్నామంటూ.తమ మధ్యనున్న నాటో కూటమి బలహీన పడే అవకాశం కూడా ఉంది.ఈ విషయం పై కాకపోయినా అమెరికా ఒత్తిళ్ల పట్ల భారత్ వైఖరి స్పష్టంగానే ఉంది.అమెరికా నుండి దిగుమతి అవుతున్న పప్పులపై 30 శాతం పన్ను అమలు చేయడం మొదలుపెట్టింది.దానిపై ఆ దేశంలో ఎంతోకొంత అలజడి రేగింది,తమ రైతులు నష్టపోతున్నారంటూ.కన్నుకి కన్ను సిద్ధాంతం లాగా పన్ను కి పన్ను సిద్ధాంతమే ప్రస్తుతం కరెక్ట్.ట్రంప్ ఒక ఆకు చదివితే,తాము రెండాకులు చదివామని బలమైన దేశాలు ఆచరణలో చూపిస్తేనే అమెరికా దుడుకుతనం వెనకడుగు వేస్తుంది.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.ఫోన్ : 9440836931.

# బిజినెస్

## భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు.. ₹9 లక్షల కోట్లు ఆవిరి

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, విదేశీ మదుపర్ల అమ్మకాలు మన సూచీలపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా ఐటీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఓ దశలో 1200 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ కూడా 25,200 దిగువకు చేరింది. తర్వాత కాస్త కోలుకున్నాయి. ఈ క్రమంలోనే సూచీలు రెండు నెలల కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. మదుపర్ల సంపద దాదాపు ఒక్కరోజులోనే రూ.9 లక్షల కోట్లు ఆవిరైంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.9.46 లక్షల కోట్లు క్షీణించి రూ.455.7 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 83,207.38 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,246.18) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,010.58 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1065.71 పాయింట్ల నష్టంతో 82,180.47 వద్ద ముగిసింది. నిఫ్టీ 353 పాయింట్ల నష్టంతో 25,232.50 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.97గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మినహా మిగిలిన స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. ఎటెర్నల్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, ఇండిగో, ట్రెంట్ ప్రధానంగా నష్టపోయాయి.

కారణాలు ఇవీ..



ఐటీ షేర్లలో అమ్మకాలు సూచీలపై తీవ్ర ప్రభావం చూపాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 2.1 శాతం మేర పతనమైంది. విప్రో 3 శాతం, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ షేర్లు 7 శాతం మేర క్షీణించాయి. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ల కారణంగా ఆయా కంపెనీలు బలహీన త్రైమాసిక ఫలితాలను ప్రకటించాయి. దీంతో ఐటీ కంపెనీల లాభాలపై ఆందోళన వ్యక్తమవుతున్న వేళ ఐటీ స్టాక్స్ భారీ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. గ్రీన్‌లాండ్ విషయంలో తనకు సహకరించకుంటే టారిఫ్‌లు విధిస్తానని యూరోపియన్ యూనియన్ దేశాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు దిగుతున్నారు. దీంతో మళ్లీ టారిఫ్ వార్ భయాలు మార్కెట్లలో మొదలయ్యాయి. ఈ ప్రభావం మన మార్కెట్లపైనా పడింది. విదేశీ మదుపర్ల వరుస అమ్మకాలు కూడా మార్కెట్ సెంటిమెంట్ ను దెబ్బతీసింది. ఎఫ్ఐఐలు సోమవారం కూడా రూ.3263 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించారు. అంతేకాక, విపణి నిపుణులు ఈ నష్టాలను చిన్నకాలిక పరిణామాలుగా చూడాలని సూచిస్తున్నారు.

గ్లోబల్ మార్కెట్లు అంచనాలకు తగినంత స్థిరంగా లేకపోవడం, మరియు అమెరికా, యూరోప్ వంటి ప్రధాన ఆర్థిక దేశాల రాజకీయ--ఆర్థిక చర్యలు నేరుగా భారత మార్కెట్లను ప్రభావితం చేస్తాయి. దీర్ఘకాలికంగా, ఫండమెంటల్ సుస్థిరత ఉన్న కంపెనీల షేర్లు తిరిగి పుంజుకొనే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొన్నారు.

ఇక డాలర్--రూ. మారక విలువ కూడా మార్కెట్ ఒత్తిడికి కారణమై ఉంది. డాలర్ బలంగా ఉండటం, విదేశీ పెట్టుబడుల కొంత భాగం భారత మార్కెట్ల నుండి బయటకు వెళ్లే కారణమై ఉంది. ఈ నేపథ్యంలో, చిన్న పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఉండి, షేర్లను తక్షణ విక్రయించకూడదని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఆర్థిక పథకాలు, బడ్జెట్ నిబంధనలు మరియు లేబర్ కోడ్స్ కూడా మార్కెట్ భావనపై ప్రభావం చూపుతున్నాయి. కంపెనీల త్రైమాసిక లాభాలు నిరాశ కలిగించే రీతిలో రావడం, పెట్టుబడిదారులలో అనిశ్చితిని మరింత పెంచింది. మొత్తంగా, ఈ నష్టాలు అంతరప్రదేశ్ భయాలు మరియు ప్రస్తుత ఆర్థిక అనిశ్చితి ప్రభావాల ఫలితంగా వస్తున్నాయని విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. అయితే, కొన్ని రంగాలలో, ముఖ్యంగా వినియోగ మరియు మౌలిక వనరుల రంగాలలో, మంచి పెరుగుదల అవకాశాలు ఇంకా ఉన్నాయని సూచనలున్నాయి.

## ఫోన్‌పే ఐపీఓకు సెబీ ఆమోదం లభించింది అధికారికం



ఫోన్‌పేకు ఐపీఓ కోసం సెబీ అనుమతి లభించగా, త్వరలోనే సవరించిన డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేయనుంది. ఈ ఐపీఓ పూర్తిగా ప్రస్తుత వాటాదారుల వాటాల విక్రయ రూపంలో ఉండగా, కొత్త మూలధనం సమీకరణ ఉండదని వర్గాలు తెలిపాయి. యూపీఐ లావాదేవీల్లో 45 శాతం కంటే ఎక్కువ మార్కెట్ వాటాతో ఫోన్‌పే దేశీయ డిజిటల్ చెల్లింపుల్లో ముందంజలో ఉంది. డిసెంబర్ 2025లో 9.8 బిలియన్ లావాదేవీలు నమోదయ్యాయి. 2024--25 ఆర్థిక సంవత్సరంలో ₹7,115 కోట్ల ఆదాయం సాధించి 40 శాతం వృద్ధిని నమోదు చేయగా, ₹1,202 కోట్ల ఆపరేటింగ్ నగదు ప్రవాహంతో స్వేచ్ఛా నగదు ప్రవాహంలో లాభదాయక స్థితిని చేరుకుంది. సర్దుబాటు చేసిన నికర లాభం ₹630 కోట్లకు పెరిగింది. ఈ లిస్టింగ్ దేశీయ డిజిటల్ చెల్లింపుల రంగానికి కీలక ప్రమాణంగా నిలవనుంది.

## దేశంలో ఉక్కు స్క్రాప్ డిమాండ్ వేగంగా పెరుగుతుంది




జైపూర్‌లో జరిగిన అంతర్జాతీయ పదార్థ పునర్వినియోగ సదస్సులో ఉక్కు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి దయా నిధాన్ పాండే మాట్లాడుతూ, ఉక్కు తయారీలో స్క్రాప్ వినియోగం ప్రస్తుతం ఐదో వంతుకు పైగా ఉన్నప్పటికీ, సామర్థ్య విస్తరణతో ఇది ప్రపంచ సగటు స్థాయికి చేరుకునే అవకాశముందని తెలిపారు. 2030 నాటికి మూడు వందల మిలియన్ టన్నులు, 2047 నాటికి ఐదు వందల మిలియన్ టన్నుల ఉక్కు సామర్థ్య లక్ష్యాల దిశగా దేశం సాగుతున్న నేపథ్యంలో స్క్రాప్ కీలక పాత్ర పోషిస్తుందని, ముడి పదార్థాల సంరక్షణ, బొగ్గు దిగుమతుల తగ్గింపు, ఉద్గారాల నియంత్రణకు ఇది దోహదపడుతుందని చెప్పారు. పునర్వినియోగ విధానాలు, వాహనాల స్క్రాప్ పథకం, విస్తృత ఉత్పత్తిదారు బాధ్యత వంటి చర్యలు రంగాన్ని వ్యవస్థీకృతం చేస్తున్నాయని పేర్కొన్నారు. పునర్వినియోగ పరిశ్రమ సంఘం నేతలు వస్తు సేవల పన్ను తగ్గింపు, నియంత్రణల బలోపేతం, అసంఘటిత కార్మికులను డిజిటల్ చెల్లింపుల ద్వారా అధికారిక వ్యవస్థలోకి తీసుకురావాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పగా, పెట్టుబడులు, పర్యావరణ అనుకూల విధానాలతో భారత పునర్వినియోగ రంగం గ్లోబల్ స్థాయిలో పోటీగా మారుతోందని అభిప్రాయపడ్డారు.

## ఐటీసీ హోటళ్లకు రికార్డు ఆదాయ లాభాలు కొనసాగింపు

ITC HOTELS LIMITED

మూడో త్రైమాసికంలో ఐటీసీ హోటళ్లు అత్యధిక ఆదాయం మరియు లాభాలను నమోదు చేసి బలమైన వృద్ధి ఊపును కొనసాగించాయి. ఆపరేషన్ల నుంచి వచ్చిన ఆదాయం గణనీయంగా పెరగగా, లాభదాయకత మెరుగుపడి నిర్వహణ సామర్థ్యం స్పష్టంగా కనిపించింది. గదుల ఆక్యుపెన్సీ, సగటు గది ధరలు, వివాహాలు, కార్పొరేట్ సమావేశాలు, ప్రదర్శనల కారణంగా డిమాండ్ బలంగా నిలిచింది. ఆహార పానీయాల విభాగం కూడా వేడుకలు, విందుల వల్ల మంచి వృద్ధిని సాధించింది. దేశీయ ఆర్థిక వృద్ధి, ప్రయాణ రంగ పునరుత్థానం, విధాన మద్దతు హోటల్ రంగానికి అనుకూల వాతావరణాన్ని కల్పించాయి. శ్రీలంకలోని ప్రాజెక్టులు లాభదాయక స్థితికి చేరగా, కొత్త హోటళ్ల ప్రారంభం, టియర్ రెండు మూడు నగరాల్లో విస్తరణ, స్థిరత్వానికి సంబంధించిన ప్రపంచ స్థాయి గుర్తింపులతో సంస్థ భవిష్యత్‌పై మరింత ఆశావహ దృక్పథం ఏర్పడింది.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరివర్తన్ గ్రాంట్లు ప్రారంభం

HDFC BANK

సామాజిక ప్రభావం కలిగించే స్టార్టప్‌లకు మద్దతుగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 2026 ఆర్థిక సంవత్సరానికి పరివర్తన్ స్టార్టప్ గ్రాంట్ల తొమ్మిదో సంచికను ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా వాతావరణ ఆవిష్కరణలు, వ్యవసాయం, స్థిర జీవనోపాధులు, తయారీ, సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమలు, ఆర్థిక సమగ్రత, మహిళా సాధికారతతో పాటు కృత్రిమ మేధస్సు వంటి కొత్త రంగాల్లో పది ముఖ్య కార్యక్రమాలకు నాన్ డైల్యూటివ్ గ్రాంట్ల రూపంలో ఇరవై కోట్ల రూపాయలు విడుదల చేయనుంది. ప్రముఖ విద్యా, పరిశోధనా సంస్థలతో అనుబంధమైన ఇంక్యుబేటర్ల ద్వారా స్టార్టప్‌ల ఎంపిక, మార్గదర్శకత్వం, పర్యవేక్షణ జరుగుతుంది. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తూ, రెండో మూడో స్థాయి నగరాల నుంచి వచ్చే సామాజిక ఆవిష్కరణలకు దీర్ఘకాలిక మద్దతు అందించడమే లక్ష్యంగా కొనసాగుతోంది.

## థమ్స్ అప్ కొత్త దృశ్య గుర్తింపు ఆవిష్కరణ




భారతదేశ యువతలో దశాబ్దాలుగా ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన థమ్స్ అప్ తన దృశ్య ప్రపంచాన్ని పూర్తిగా కొత్తగా రూపుదిద్దుకుంది. రెండు దశాబ్దాల తర్వాత జరిగిన ఈ ప్రధాన మార్పు, ఆధునిక భారతదేశంలోని ఆత్మవిశ్వాసం, సాహసం, అపరిమిత ఆశయాలను ప్రతిబింబించేలా రూపొందించబడింది. పాత వారసత్వ బలాన్ని నిలుపుకుంటూనే, మరింత పదునైన అక్షరశైలి, ఉత్సాహభరిత రంగుల సమ్మేళనం, చైతన్యభరిత రూపకల్పనతో యువత భావోద్వేగాలకు అనుగుణంగా ఈ కొత్త గుర్తింపు రూపొందింది. భవిష్యత్ డిజిటల్ ప్రపంచానికి అనుకూలంగా లోగోను మెరుగుపరచడంతో పాటు, దుకాణాల్లో మరింత ప్రభావవంతంగా కనిపించేలా తీర్చిదిద్దారు. ధైర్యం, తుఫానీ ఆత్మ, సాహసాన్ని ప్రతీకగా నిలుస్తూ, థమ్స్ అప్ తన తదుపరి వృద్ధి అధ్యాయానికి ఈ కొత్త దృశ్య గుర్తింపుతో బలమైన పునాది వేసింది.

## బిర్లా విశ్వవిద్యాలయం కమ్యూనికేషన్ మేనేజ్‌మెంట్ మాస్టర్



భువనేశ్వర్‌లోని బిర్లా విశ్వవిద్యాలయం 2026–28 బ్యాచ్ కోసం కమ్యూనికేషన్ మేనేజ్‌మెంట్ మాస్టర్ కోర్సులో అభ్యర్థులను ఆహ్వానిస్తోంది. ఈ కార్యక్రమం సంస్థల, మీడియా, సలహా సేవలు మరియు ప్రజా విధాన రంగాల్లో నైపుణ్యంతో కూడిన కమ్యూనికేషన్ మేనేజ్‌మెంట్ వేత్తలను తయారుచేయడానికి రూపొందించబడింది. విద్యార్థులు బ్రాండ్ నిర్వహణ, డిజిటల్ కమ్యూనికేషన్, క్రైసిస్ మేనేజ్‌మెంట్, మీడియా ఇంగేజ్‌మెంట్ మరియు కరెక్ట్ కమ్యూనికేషన్ పద్ధతులలో ప్రాక్టికల్ అనుభవాన్ని పొందతారు. పాఠ్యక్రమంలో ప్రత్యక్ష ప్రాజెక్టులు, కేస్ స్టడీస్, ఇంటర్న్‌షిప్‌లు, పరిశ్రమతో ప్రత్యక్ష సంబంధాలు ఉంటాయి. అభ్యర్థులు సరైన అర్హత కలిగినప్పటి నుండే ప్రవేశ పరీక్షలు లేదా విశ్వవిద్యాలయం నిర్వహించే పరీక్షల ద్వారా చేరుకోవచ్చు, తద్వారా వారి నైపుణ్యాలను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయవచ్చు.

## గౌరవ్ గుప్తా మరియు ఎమ్‌జి సైబర్‌స్టర్ కళారూపం



భారతదేశపు ప్రసిద్ధ ఫ్యాషన్ డిజైనర్ గౌరవ్ గుప్తా, ఎమ్‌జి సెలెక్ట్‌తో కలిసి సైబర్‌స్టర్ కారు ఆధారంగా ప్రత్యేకమైన కళాత్మక రూపకల్పనను విడుదల చేశారు. ఈ కారు, అత్యంత వేగవంతమైన ఎమ్‌జి మోడల్, డిజైనర్ దృష్టిలో ఒక శిల్పరూప కళారూపంగా మార్చబడింది. ఈ కార్యక్రమం న్యూఢిల్లీ లో గౌరవ్ గుప్తా యొక్క మెన్స్‌వేర్ ఫ్లాగ్‌షిప్ స్టోర్ ప్రారంభోత్సవ సమయంలో జరిగింది. ఫ్యాషన్, కళ మరియు ఆటోమోటివ్ డిజైన్‌ల సమ్మేళనాన్ని ఈ ప్రాజెక్ట్ ప్రతిబింబిస్తుంది. సైబర్‌స్టర్ కారు యొక్క రూపం, వేగాన్ని, స్వేచ్ఛా భావాన్ని మరియు చలనశీలతను ప్రతిబింబిస్తుంది. గౌరవ్ గుప్తా యొక్క డిజైన్ తత్వాలను అనుసరించి, కారు ఒక శిల్పంగా మారుతుంది, కదలికను, సౌందర్యాన్ని మరియు భావాన్ని పునర్వ్యాఖ్యానిస్తుంది. ఆరు నెలల సృజనాత్మక ప్రాసెస్ తర్వాత, సాంప్రదాయ శిల్పకళ, ఆధునిక ఇంజనీరింగ్ మరియు ప్రాకృతిక ఆకారాలు ఈ రూపకల్పనలో ఏకైకంగా మిళితమయ్యాయి.

కారులో ప్రత్యేకంగా తయారుచేసిన బ్రోకేడ్, జారి కచ్చిదారంతోని మెలకువలున్న పనులు, భారతీయ శిల్పకళా సంప్రదాయాలను ఆధునిక సాంకేతికతతో కలిపి కొత్త రూపాన్ని అందిస్తాయి. కార్ హుడ్ పై గౌరవ్ గుప్తా యొక్క ప్రఖ్యాత సర్పెంట్ ఇన్ఫినిటీ చిహ్నం ఉల్లంఘించబడింది, ఇది సతత శక్తి, పరిణామం మరియు అనంత మార్పును సూచిస్తుంది. ప్రతీ వంకర మరియు ఉపరితల రూపకల్పనలో ప్రత్యేక ఉద్దేశ్యం ఉంది. ఎమ్‌జి సెలెక్ట్ ప్రతినిధుల ప్రకారం, ఈ భాగస్వామ్యం కేవలం కార్ రూపకల్పనకు పరిమితం కాకుండా, ఫ్యాషన్, కళ మరియు సాంస్కృతిక జీవిత విధానంతో ఆటోమోటివ్ ప్రపంచాన్ని కలపడానికి దోహదపడుతుంది. సైబర్‌స్టర్ కారు ఆధునిక రోస్టర్ యొక్క ప్రతిబింబంగా మారి, గౌరవ్ గుప్తా సహకారంతో రూపం, పదార్థం మరియు భావనలో ప్రత్యేకతను పొందింది.

## తెలంగాణలో నిర్లక్ష్యపు శునక హత్యకు జాగ్రత్త కోరబడింది



తెలంగాణ జంతు సంక్షేమ సంస్థల సంఘం రాష్ట్రంలో నిర్లక్ష్యపూరిత, అవ్యవస్థాపకంగా దారితప్పిన శునకాలను హతమార్చడాన్ని ఘట్టం గీయడం ద్వారా విమర్శించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడం, నిర్వాహక వైఫల్యం స్పష్టమని పేర్కొని ప్రభుత్వం వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. సంస్థల ఫీల్డ్ నివేదికల ప్రకారం, 2026 జనవరి నెల ప్రారంభంలో సుమారు 500 దారితప్పిన శునకాలు హతమార్చబడ్డాయి మరియు 10 కి పైగా అత్యంత క్రూరంగా ప్రవర్తించబడిన సంఘటనలు నమోదయ్యాయి.

కమారెడ్డి, హన్మకొండ జిల్లా ప్రాంతాలలో స్థానిక పంచాయతీ అధికారులు గ్రామ్ పంచాయతీ ఎన్నికల సమయంలో హతమార్చడానికి ఆదేశించారని కూటమి వెల్లడించింది. ఈ చర్యలు జంతు ప్రవర్తన కారణంగా కాకుండా, మానవ నిర్లక్ష్యం మరియు దీర్ఘకాలిక నిర్వాహక వైఫల్యాల ఫలితమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో, జిహెచచవతీతీచంసి "డాగ్ రిమూవల్ డ్రైవ్‌లు" నిర్వహించడం 1960 జంతు క్రూరత్వ నివారణ చట్టం మరియు 2023 ఏబీసీ నియమాలను ఉల్లంఘిస్తున్నాయని కూటమి పేర్కొంది.

తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడం, వంధ్యత్వం చేయబడింది శునకాలను పట్టుకోవద్దని ఆదేశించడానికి అయినప్పటికీ, అనేక పబ్లిక్ ఇన్స్టిట్యూషన్లలో షునకాలను పట్టుకోవడం కొనసాగుతోంది. ఈ చర్యలను కోర్టు అత్యవసర వినియోగం అవహేళనగా గుర్తించింది. కూటమి, సుప్రీం కోర్టు యొక్క జనవరి 13 వ్యాఖ్యను సూచిస్తూ, మున్సిపల్ అధికారులు జంతు జనాభా నియంత్రణ బాధ్యతను తప్పించలేవని చెప్పారు. పాత ఏబీసీ కేంద్రాలు, సరిగా నిర్వహించని ఫండ్లు, "గోస్ట్" శస్త్రచికిత్సల వల్ల సమస్యలు మరింత పెరిగినట్లు కూటమి వెల్లడించింది.

సంఘం మానవ భద్రత మరియు జంతు సంక్షేమం పరస్పర విరోధం కాదని, చిట్టిచివరి, నిర్మాణ ప్రాంతాల్లో, దట్టమైన నివాస కాలనీలలో పిల్లలు ఎదుర్కొనే భయాన్ని గుర్తించింది. కాబట్టి అన్ని అక్రమ హత్యలను వెంటనే నిలిపివేయడం, కోర్టు ఆదేశాలను, ాాదీజ నియమాలను పాటించడం, ఏబీసీ కేంద్రాలను పారదర్శకంగా పరిశీలించడం, వ్యర్థ నిర్వహణ, పెంపుడు జంతు నియంత్రణను అమలు చేయడం అవసరమని కూటమి ప్రభుత్వానికి పిలుపునిచ్చింది.

## టాటా సియెర్రా హైపీరియన్ ఇంధన సామర్థ్య రికార్డు




హైదరాబాద్‌లో, టాటా మోటార్స్ ప్యాసింజర్ వాహనాలు కొత్త టాటా సియెర్రా 12 గంటల్లో గరిష్ఠ ఇంధన సామర్థ్యం సాధించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. నాట్రాక్స్, ఇండోర్‌లో నిర్వహించిన ధృవీకృత పరీక్షలో సియెర్రా 29.9 కి.మీ/లీటర్ ఇంధన సామర్థ్యాన్ని అందించింది. పిక్సెల్ మోషన్ బృందం 1.5లీ హైపీరియన్ ఇంధన యంత్రంతో 7:00 ఉదయం నుండి 7:00 సాయంత్రం వరకు సుస్థిరంగా డ్రైవ్ చేయడం ద్వారా ఈ విజయాన్ని సాధించింది.

ఈ విజయానికి మూల కారణం కొత్త 1.5లీ హైపీరియన్ పెట్రోల్ ఇంజిన్, ఇది అధిక సామర్థ్యాన్ని అందిస్తూ పనితీరు మరియు డ్రైవబిలిటీని ప్రభావితం చేయదు. ఆధునిక కంబషన్ వ్యవస్థ, అధిక టార్క్ రేంజ్ మరియు తక్కువ ఘర్షణా నిర్మాణం ద్వారా ఇంధన సరఫరా స్థిరంగా కొనసాగింది. ఇది హైపీరియన్ పవర్‌ట్రైన్ యొక్క సాంకేతిక నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుంది. టాటా మోటార్స్ చీఫ్ ప్రోడక్ట్ ఆఫీసర్ మోహన్ సావర్కర్ మాట్లాడుతూ, "సియెర్రా ప్రారంభంలోనే రాష్ట్రీయ ఇంధన సామర్థ్య రికార్డు సాధించడం గర్వకారణం. హైపీరియన్ ఇంజిన్ ప్లాట్ ఫారం పెట్రోల్ పవర్‌ట్రైన్‌ల సామర్థ్యాన్ని కొత్త కొలమానాలకు తీసుకెళ్లడానికి రూపొందించబడింది" అని పేర్కొన్నారు. ఈ మైలురాయి కస్టమర్లకు సియెర్రా యొక్క విలువను బలపరుస్తుంది.

పరీక్షలో సియెర్రా 222 కి.మీ/గంట గరిష్ఠ వేగం కూడా సాధించింది, ఇది హైపీరియన్ ఇంజిన్ పనితీరు సామర్థ్యాన్ని ధృవీకరిస్తుంది. టిఎంపివి సూచన ప్రకారం, సాధారణ రోడ్డుపయనంలో ఇలా డ్రైవ్ చేయరాదు, కస్టమర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలి, గరిష్ఠ వేగం 190 కి.మీ/గంట వరకు పరిమితం చేయబడింది.

## టాటా మోటార్స్ కొత్త ట్రక్కుల విప్లవాత్మక లాంచ్




న్యూఢిల్లీ: భారత ట్రక్కింగ్ రంగంలో కొత్త అధ్యాయాన్ని తెచ్చే ప్రయత్నంగా టాటా మోటార్స్ 7 నుండి 55 టన్నుల వరకు 17 కొత్త జెనరేషన్ ట్రక్కులను లాంచ్ చేసింది.

ఇందులో కొత్త అజురా సిరీస్, టాటా ట్రక్కులు.ఈవి విస్తృత ఎలక్ట్రిక్ ట్రక్ రేంజ్, అలాగే ప్రైమా, సిగ్నా, అల్ట్రా ప్లాట్ ఫారమ్‌లలో సుమారు అన్ని ప్రధాన అప్‌గ్రేడ్లు ఉన్నాయి.

ఈ ట్రక్కులు గ్లోబల్ సేఫ్టీ ప్రమాణాలకు అనుగుణంగా రూపకల్పన చేయబడి, వినియోగదారుల లాభాలను, వాహన పనితీరు మరియు ట్రాన్స్‌పోర్టర్‌ల విజయాన్ని పెంచుతాయి. అజురా సిరీస్ మధ్యంతర మరియు లైట్ కామర్షియల్ వాహనాల విభాగంలో అత్యుత్తమ పనితీరు, సౌకర్యం మరియు స్థిరమైన రన్ టైమ్ కోసం రూపొందించబడింది.

కొత్త 3.6-లీటర్ డీజిల్ ఇంజిన్ ఉత్తమ పనితీరు మరియు ఇంధన సామర్థ్యాన్ని అందిస్తూ, 7 నుండి 19 టన్నుల వరకు అందుబాటులో ఉంటుంది. అజురా లో ప్రస్తుతకాల సౌకర్యాలతో వాక్‌త్రూ క్యాబిన్, డిం2 సీటింగ్, ఫ్యాటిగ్-ఫ్రీ డ్రైవింగ్ కోసం ఎర్గోనామిక్ డిజైన్ అందించబడి ఉంది.

టాటా మోటార్స్ తన మొత్తం ట్రక్ రేంజ్‌లో భద్రతను మరింత పెంచింది. ప్రైమా, సిగ్నా, అల్ట్రా అన్ని ట్రక్కులు కఠినమైన ఇసిఇ ఆర్29 03 గ్లోబల్ క్రాష్ సేఫ్టీ ప్రమాణాలకు అనుగుణంగా రూపకల్పన చేయబడి ఉన్నాయి. 23 రకాల ఇండియా-స్పెసిఫిక్ యాక్టివ్ సేఫ్టీ సిస్టమ్స్, లేన్ డిపార్చర్ వార్నింగ్, కోలిజన్ మిటిగేషన్, మరియు ఫ్లీట్ ఎడ్జ్ డిజిటల్ ప్లాట్‌ఫారం ద్వారా రియల్-టైమ్ డ్రైవింగ్ మానిటరింగ్ అందుబాటులో ఉంది.

టాటా ట్రక్కులు.ఈవి ద్వారా భారతదేశంలో ఎలక్ట్రిక్ లాజిస్టిక్స్ విప్లవాన్ని ప్రారంభించగా, ఐ-మోవ్ ఆర్కిటెక్చర్ ఆధారంగా 7 నుండి 55 టన్నుల వరకు ఎలక్ట్రిక్ ట్రక్కులు అందుబాటులో ఉన్నాయి.

అల్ట్రా ఈవీ లైట్ ట్రక్కులు, ప్రిమా ఇ.55ఎస్ ప్రైమ్ మూవర్, ప్రిమా ఇ.28కెటిపర్ వంటి వాహనాలు పూర్తి శూన్య-ఎమిషన్ పనితీరు, అధిక టార్క్ మరియు నిరంతర సామర్థ్యాన్ని అందిస్తాయి. సంపూర్ణ సేవ 2.0 సేవా వ్యవస్థ, 24ఇ7 సపోర్ట్, ఏఎంసీ, డ్రైవర్ ట్రైనింగ్, ఫైనాన్సింగ్ మరియు ఫ్లీట్ ఎడ్జ్ డిజిటల్ సర్వీసులు వినియోగదారులకు పూర్తి సౌలభ్యాన్ని అందిస్తాయి.

## హై-ఇంపాక్ట్ ఇన్‌స్టాలేషన్‌ను ఆవిష్కరించిన 'అమరాన్'




అమరా రాజా ఎనర్జీ & మొబిలిటీ యొక్క ఫ్లాగ్‌షిప్ బ్రాండ్ అయిన అమరాన్ జనవరి 18 న జరిగిన టాటా ముంబై మారథాన్ లో అధికారిక 'పవర్డ్ బై' భాగస్వామిగా అధిక-ఎనర్జీ ఉనికిని ప్రదర్శించింది. ఆలోచనాత్మకంగా రూపొందించిన మల్టీ-టచ్ పాయింట్ ఎంగేజ్‌మెంట్ వ్యూహం ద్వారా, బ్రాండ్ దృశ్యవానతను పెంచింది, ఛత్రపతి శివాజీ టెర్మినస్ ఎదురుగా ఉన్న ముంబైలోని అత్యంత ప్రసిద్ధ జంక్షన్‌లలో ఒకదానిలో అమరాన్ బ్యాటరీని పోలి ఉండే అద్భుతమైన హై-ఇంపాక్ట్ ఇన్‌స్టాలేషన్‌ను ఆవిష్కరించారు. నాలుగు-వైపుల ఎల్ఈడీ కౌంట్ డౌన్ టైమర్ డైనమిక్ ప్రీ-రేస్ ల్యాండ్ మార్క్‌గా పనిచేసింది, అధిక-ట్రాఫిక్ సెల్ఫీ స్పాట్‌ను మార్యూ బ్రాండ్ మూమెంట్ గా మార్చింది. ఈ ఇన్‌స్టాలేషన్ ఒక మిలియన్ కంటే ఎక్కువ వీక్షణలు మరియు బలమైన సోషల్ మీడియా బజ్ ను సంపాదించింది, ఈవెంట్ అంబాసిడర్ మరియు ఒలింపియన్ ఆంద్రీ డి గ్రాస్ స్వయంగా ఈ రివీల్ కోసం హాజరయ్యారు. "మారథాన్‌లు సాధారణ వ్యక్తులను నిశ్శబ్ద హీరోలుగా మార్చడానికి ఒక ప్రత్యేకమైన మార్గాన్ని కలిగి ఉన్నాయి – చప్పట్లు ద్వారా కాదు, క్రమశిక్షణ, పట్టుదల మరియు భరించే ధైర్యం ద్వారా నడిపించబడే వ్యక్తులు. టాటా ముంబై మారథాన్‌తో అమరాన్ అనుబంధం నిశ్శబ్ద బలం మరియు స్థిరత్వాన్ని కలిగి ఉన్న ఈ నిశ్శబ్ద హీరోలకు ఒక నివాళి. మైదానంలో మా ఉనికి అర్థవంతమైన మరియు చిరస్మరణీయ ప్రభావాన్ని సృష్టించింది."

## పింక్ ట్యాగ్ ప్రాజెక్ట్‌తో ప్రాణరక్షణ జాగృతి




ఫెడరల్ బ్యాంక్ హోర్మిస్ వె-ంమోరియల్ ఫౌండేషన్, న్యూస్ పద్దెనిమిది నెట్‌వర్క్, టాటా ట్రస్ట్స్ కలిసి ప్రారంభించిన సంజీవని కార్యక్రమంలో భాగంగా 'పింక్ ట్యాగ్ ప్రాజెక్ట్' అనే వినూత్న ప్రవర్తనా మార్పు ఉద్యమం ఆవిష్కరించబడింది. మహిళలు దుస్తులు ధరించే అత్యంత వ్యక్తిగత క్షణాన్ని ఆరోగ్య జాగృతికి ఉపయోగించాలనే ఆలోచనతో, బ్లౌజ్‌లు, కుర్తాలు, లోపలి దుస్తులలో స్వీయ స్థన పరీక్ష సూచనలు ఉన్న చిన్న గులాబీ రంగు ట్యాగ్‌ను కుట్టడం ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత. ప్రతి నాలుగు నిమిషాలకు ఒక మహిళకు స్థన క్యాన్సర్ నిర్ధారణ అవుతున్న పరిస్థితిలో, ఈ ట్యాగ్ రోజువారీ అలవాట్లలోనే ముందస్తు గుర్తింపును భాగం చేస్తుంది. స్థానిక మహిళా స్వచ్ఛంద కార్యకర్తల సహకారంతో సంభాషణలను సాధారణం చేస్తూ, ఆసుపత్రులపై ఆధారపడకుండా మహిళలకు స్వయంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకునే శక్తిని అందించడమే ఈ కార్యక్రమ లక్ష్యం. చిన్న గుర్తు ద్వారా పెద్ద మార్పు తీసుకువచ్చే ఈ ప్రయత్నం, జాగృతిని అలవాటుగా మార్చే దిశగా శక్తివంతమైన అడుగుగా నిలుస్తోంది.

## ఫ్లిప్‌కార్ట్ మార్కెట్ ప్లేస్ పాలనకు మరింత బలం




విశ్వాసం, బాధ్యత, వేదిక సమగ్రతను బలోపేతం చేయడానికి ఫ్లిప్‌కార్ట్ తన మార్కెట్ ప్లేస్ గవర్నెన్స్ వ్యవస్థను మరింత లోతుగా విస్తరించింది. కృత్రిమ మేధస్సు ఆధారిత ప్రమాద గుర్తింపు, నిరంతర పర్యవేక్షణ, మానవ పర్యవేక్షణతో కూడిన నిర్మిత అను-సరణా వ్యవస్థ ద్వారా నకిలీ, నియమావళి ఉల్లంఘనలను ప్రారంభ దశలోనే అడ్డుకుంటోంది. విక్రేతల నమోదు సమయంలో కఠిన తనిఖీలు, లక్షలాది జాబితాలపై నెలవారీ సమీక్షలు, ప్రత్యక్ష తనిఖీలు అమలు చేస్తూ, నిజమైన విక్రేతలకు పారదర్శక న్యాయ ప్రక్రియను కల్పిస్తోంది. 'బ్రాండ్ అష్యూర్' కార్యక్రమం ద్వారా పదకొండు వేలకుపైగా బ్రాండ్లు మేధోసంపత్తి రక్షణలో నేరుగా భాగస్వాములయ్యాయి. ఈ చర్యలతో నకిలీ ఉత్పత్తులు తగ్గడమే కాక, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు, విక్రేతలకు స్థిరమైన వృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడుతోందని ఫ్లిప్‌కార్ట్ పేర్కొంది.

## కియా సైరోస్ హెచ్‌టీకే ఈఎక్స్‌తో విలువ పెంపు




వినియోగదారుల అభిరుచులు, అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని కియా ఇండియా సైరోస్ శ్రేణిని మరింత విస్తరించింది. కొత్తగా ప్రవేశపెట్టిన హెచ్‌టీకే (ఈఎక్స్) ట్రిమ్ పెట్రోల్‌కు తొమ్మిది లక్షల ఎనభై తొమ్మిది వేల రూపాయలు, డీజిల్‌కు పది లక్షల అరవై మూడు వేల తొమ్మిది వందల రూపాయల ధర వద్ద అందుబాటులోకి వచ్చింది. ఈ ట్రిమ్ తో సైరోస్ మోడళ్ల సంఖ్య ఏడు కి చేరింది. ఎలచవతీతీచడి డీఆరచవతీతీచల్స్, హెడ్ ల్యాంపులు, టెయిల్ ల్యాంపులు, పదహారు అంగుళాల అలాయ్ చక్రాలు వంటి ఆకర్షణీయ డిజైన్ అంశాలతో పాటు ఎలక్ట్రిక్ సన్ రూఫ్, పెద్ద టచ్ స్క్రీన్, రియర్ పార్కింగ్ కెమెరా వంటి ఆధునిక సౌకర్యాలు ఉన్నాయి. ఆరు ఎయిర్ బ్యాగులు సహా ఇరవైకిపైగా భద్రతా లక్షణాలు, ఐదు స్టార్ భద్రతా రేటింగ్ తో సైరోస్ కుటుంబాల కోసం భద్రమైన, విశాలమైన ఎస్‌యూవీగా నిలుస్తుందని కియా తెలిపింది.

## డిజిటల్ ఆధారిత మానసిక సమస్యలపై జాగృతి కార్యక్రమం



హైదరాబాద్ లోని ఐటీసీ కాకతీయ హోటల్ లో మనప్పురం ఫౌండేషన్ నిర్వహించిన 'డిజిటల్ డిమెన్షియా' మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని బ్రహ్మోస్ ఏరోస్పేస్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ డాక్టర్ జైతీర్థ్ ఆర్. జోషి ప్రారంభించారు. యువత, కిశోరుల్లో పెరుగుతున్న డిజిటల్ ఆధారపడటంతో కలిగే మానసిక ప్రభావాలు తీవ్రంగా ఉన్నాయని ఆయన హెచ్చరించి, సాంకేతిక అభివృద్ధితో పాటు మానసిక భద్రతకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నిమ్హాన్స్ ప్రొఫెసర్ డాక్టర్ మనోజ్ శర్మ డిజిటల్ పరికరాల అతివినియోగం వల్ల ఏర్పడుతున్న మానసిక వ్యాధులు, వాటి నివారణ మార్గాలపై వివరించారు. మనప్పురం ఫైనాన్స్ మద్దతుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొనగా, రక్షణ సాంకేతిక రంగంలో డాక్టర్ జోషి చేసిన సేవలకు గాను ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమం సమాజంలో డిజిటల్ వినియోగంపై సమతుల్యత అవసరాన్ని బలంగా చాటింది.

## కొత్త కుషాక్‌ను ఆవిష్కరించిన స్కోడా ఆటో ఇండియా




భారత రహదారులకు యూరోపియన్ సాంకేతికతను అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో స్కోడా ఆటో ఇండియా కొత్త కుషాక్ ను దేశంలో ప్రవేశపెట్టింది. ఆధునిక సాలిడ్ డిజైన్ తత్వంతో ఆకర్షణీయ రూపకల్పన, కొత్త ఎనిమిది-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ గేర్ బాక్స్, పానోరమిక్ సన్ రూఫ్, వెనుక సీటు మసాజ్ వంటి సెగ్మెంట్ లో తొలిసారి అందుతున్న ఫీచర్లతో ఈ ఎస్‌యూవీ ప్రత్యేకంగా నిలుస్తోంది. అన్ని వేరియంట్లలోనే ఆరు ఎయిర్ బ్యాగులు సహా ఇరవై ఐదుకిపైగా భద్రతా లక్షణాలు, ఐదు స్టార్ గ్లోబల్ భద్రతా రేటింగ్ తో కుషాక్ విశ్వసనీయతను మరింత బలోపేతం చేసింది. గూగుల్ ఆధారిత కృత్రిమ మేధస్సు వాయిస్ సహాయకంతో కూడిన ఆధునిక ఇన్ఫోటైన్‌మెంట్, విశాలమైన అంతర్గత భాగం, సులభమైన యాజమాన్యానికి నాలుగు సంవత్సరాల వారంటీ వంటి సదుపాయాలతో భారత వినియోగదారుల అవసరాలకు తగ్గట్టుగా 'ఈజీ టు లవ్' అనుభూతిని కొత్త కుషాక్ అందించనుంది.

## అమెజాన్ ఇండియాలో కొత్త ఎకో షో 11, 4వ తరం ఎకో షో 8 లాంచ్




అమెజాన్ ఇండియా కొత్త ఎకో షో 11 మరియు నాలుగో తరం ఎకో షో 8 స్మార్ట్ డిస్ప్లేలను ప్రవేశపెట్టింది. ఈ డివైస్‌లు ఓమ్నిసెన్స్ సెన్సార్ టెక్నాలజీతో తయారవుతాయి, ఇది ఉనికి, చలనం, ఉష్ణోగ్రతను గుర్తించి ఆటోమేటెడ్ రొటీన్లను సెట్ చేయగలదు. 11 అంగుళాల ఫుల్ హెచ్‌డి మరియు 8.7 అంగుళాల హెచ్‌డి ఎడ్జ్-టు-ఎడ్జ్ గ్లాస్ డిస్ప్లేలు, సౌండ్ ఫీచర్స్ కోసం ఫ్రంట్-ఫైరింగ్ స్టీరియో స్పీకర్లు, కస్టమ్ వూఫర్‌లతో రూమ్-ఫిల్లింగ్ స్పేషియల్ ఆడియోని అందిస్తాయి. ఎజెడ్ 3 ప్రో సిలికాన్ చిప్ ఆధారిత వాడకంతో, వినియోగదారులు అలెక్సాతో హ్యాండ్ ఫ్రీ కంట్రోల్, స్మార్ట్ హోమ్ డివైసుల నియంత్రణ, వీడియో కాల్స్, మ్యూజిక్, వీడియో స్ట్రీమింగ్ మరియు కస్టమైజ్ చేయగల రొటీన్లను సులభంగా ఉపయోగించవచ్చు. ఎకో షో 11 ధర ఐఎనచవతీతీచర్ 26,999 మరియు ఎకో షో 8 ఐఎనచవతీతీచర్ 23,999, వీటిని అమెజాన్.ఇన్, ఫ్లిప్‌కార్ట్ మరియు రిలయన్స్ డిజిటల్, క్రోమా ఆఫ్‌లైన్ స్టోర్లలో కొనుగోలు చేయవచ్చు. డివైస్‌లు అలెక్సా ప్రైవసీ ఫీచర్స్‌తో నిర్మించబడ్డాయి, వినియోగదారుల డేటా, మైక్రోఫోన్, కెమెరా నియంత్రణలు సురక్షితంగా ఉంటాయి.

## భారతీయ దీర్ఘ దూరాల విద్యుత్ బస్సు విప్లవం




ఫ్రెష్ బస్ మరియు ఎక్స్పోనెంట్ ఎనర్జీ భాగస్వామ్యంతో భారతదేశంలో మొదటిసారిగా ర్యాపిడ్ ఛార్జ్ సౌకర్యం కలిగిన అన్ని-స్లీపర్ విద్యుత్ బస్సుల ఫ్లీట్ ప్రవేశపెట్టబడింది. ఈ 250 బస్సుల ప్రాజెక్ట్ దీర్ఘ దూర రూట్లలో విద్యుత్ బస్సుల వాణిజ్య పరంగా సాధ్యమైన నడకను సృష్టిస్తుంది. సుమారు 15 నిమిషాల్లో ఛార్జ్ అయ్యే సూపర్ ఫాస్ట్ సిస్టమ్ వలన బస్సులు 1,000 కిలోమీటర్ల దూరం పైన కూడా నిరంతర సేవను అందించగలవు. దీని ద్వారా యాత్రికుల అనుభవం మెరుగుపడి, ఫ్లీట్ ఉపయోగకరత, సేవా తరచుదనం పెరుగుతుంది, మరియు సాంప్రదాయ డీజిల్ బస్సుల స్థానంలో సుస్థిర, సమర్థవంతమైన విద్యుత్ ప్రయాణానికి మార్గం ఏర్పడుతుంది.




# బీజేపీ చేతిలోనే దేశం సురక్షితం

● తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం ●దేశ సేవ, ప్రజాసేవ లక్ష్యంగా బీజేపీ శ్రేణులు పనిచేస్తున్నాయి ● జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ప్రధాని మోడీ ● బీజేపీ ఎల్లప్పుడూ అభివృద్ధి మోడల్? అంటూ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : భారతీయ జనతా పార్టీ చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. గత 12 ఏళ్లలో ఎన్నో రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని గుర్తు చేసుకున్నారు. తొలిసారి బంగాల్?, తెలంగాణలో కూడా అధికారంలోకి రానున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీది మాత్రం ఎల్లప్పుడూ అభివృద్ధి మోడల్? అంటూ చెప్పుకొచ్చారు. ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పలు వ్యాఖ్యలు చేశారు.

**బీజేపీ కార్యకర్త అనిపించుకోవడమే నాకు గర్వకారణం: మోదీ**



అయితే బీజేపీలో సాధారణ కార్యకర్త కూడా పార్టీ జాతీయ అధ్యక్షుడు కాగలరని ప్రధాని మోదీ తెలిపారు. భారతీయ జనతా పార్టీ నిర్ణయాలు, ఎంపిక అన్నీ ప్రజాసామ్యయుతంగా ఉంటాయని చెప్పారు. దేశ సేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయన్నారు. కార్యకర్త కేంద్రంగా పార్టీ సిద్ధాంతాలు ఉంటాయని తెలిపారు. బీజేపీ కార్యకర్త అని అనిపించుకోవడమే తన గర్వకారణంగా ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు.

**పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది: ప్రధాని**

గతంలో ఎల్కే అద్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించామని మోదీ గుర్తు చేసుకున్నారు. అందరి కృషితోనే వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగిందని చెప్పారు. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉందని తెలిపారు. బీజేపీ చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నట్లు మోదీ తెలిపారు.

**నాయకత్వం మారినా, గమ్యం మారొద్దు!**

"బీజేపీలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. పార్టీ కోసం కృషి చేయాలి. కొత్తగా వస్తున్న మార్పులను పార్టీ అందిపుచ్చుకోవాలి, అనుసరించాలి. రేడియో నుంచి ఏఐ పరిజ్ఞానం వరకు అన్నింటినీ ఉపయోగించుకోవాలి. పార్టీ బాధ్యతలను జీవనశైలిగా భావించాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారుతాయి, లక్ష్యం మారదు. నాయకత్వం మారినా మన గమ్యం మారొద్దు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలి" అంటూ మోదీ పిలుపునిచ్చారు.

**కేరళలో కూడా అవకాశాలు**

గత 12 ఏళ్లలో ఎన్నో రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని ప్రధాని మోదీ తెలిపారు. గతంలో గెలవని రాష్ట్రాల్లోనూ ఈ 12 పన్నెండేళ్లలో గెలిచి చూపించామని అన్నారు. తొలిసారి బంగాల్?, తెలంగాణలో కూడా అధికారంలోకి రానున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. కేరళలో కూడా బీజేపీ గెలిచే అవకాశాలు ఉన్నాయని మోదీ అన్నారు. దేశంలో ఒక్కో పార్టీది ఒక్కో విధానమని, కాంగ్రెస్? పార్టీది కుటుంబ మోడల్? అంటూ విమర్శించారు. బీజేపీది మాత్రం ఎల్లప్పుడూ అభివృద్ధి మోడల్? అంటూ చెప్పుకొచ్చారు.

**నితిన్‌నబీన్కు మోదీ అభినందనలు**

ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా తాను అభివర్ణించిన బీజేపీకి అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు నితిన్ నబీన్?కు అభినందనలు తెలిపారు మోదీ. ఆయన బాధ్యత కేవలం బీజేపీని నిర్వహించడంతోనే ముగిసిపోదని అన్నారు. "పార్టీ విషయానికి వస్తే, నితిన్ బాస్, నేను ఒక పార్టీ కార్యకర్తను. ఇప్పుడు గౌరవనీయులైన నితిన్ నబీన్ జీ మనందరికీ అధ్యక్షుడు. ఆయన బాధ్యత కేవలం బీజేపీని నిర్వహించడం మాత్రమే కాదు, ఎన్డీఏ మిత్రపక్షాలన్నింటి మధ్య సమన్వయం ఉండేలా చూడటం కూడా" అని ప్రధానమంత్రి అన్నారు.

రాబోయే దశాబ్దాల ప్రాముఖ్యాన్ని నొక్కి చెబుతూ, ప్రధాని మోదీ, "రాబోయే 25 సంవత్సరాలు చాలా ముఖ్యమైనవి. ఈ కాలంలోనే అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాల్సి ఉంది. అది జరగడం ఖాయం" అని అన్నారు. నితిన్ పార్టీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. నితిన్ నబీన్లో ఉన్న యువ శక్తి, అనుభవం పార్టీకి పనికొస్తుందని చెప్పారు. 45 ఏళ్ల నబీన్ ఆర్థిక, సామాజిక, సాంకేతిక రంగాలలో పెద్ద మార్పులను చూసిన తరానికి చెందినవారని తెలిపారు.



# పట్నా హైకోర్టులో సరికొత్త రికార్డు

● ఒకే రోజు 510 బెయిల్ కేసులు విచారణ ● 475 కేసులకు తక్షణమే పరిష్కారం- హైకోర్టు జడ్జిపై ప్రశంసలు




పట్నా:పట్నా హైకోర్టులో సోమవారం రికార్డు స్థాయిలో కేసులపై విచారణ జరిగింది. ఏకంగా 510 కేసులను ఒకే రోజులో విచారణ జరిపి, హైకోర్టు చరిత్రలోనే సరికొత్త రికార్డును నెలకొల్పింది. సోమవారం (జనవరి 19) జస్టిస్ ఆర్ఫీ మిశ్రా ఏకసభ్య ధర్మాసనం మద్యనిషేధ చట్టానికి సంబంధించిన కేసులపై విచారణ జరిపింది.

**బిహార్లోని పాత రికార్డు**

పట్నా హైకోర్టు చరిత్రలో ఇప్పటివరకు ఒకే రోజులో ఇంత పెద్ద సంఖ్యలో కేసులపై విచారణ జరిగిన దాఖలాలు లేవు. గతంలో ఒక రోజు 500 కంటే తక్కువ కేసులపై మాత్రమే విచారణ జరిగిన రికార్డు ఉంది. సోమవారం జస్టిస్ ఆర్ఫీ మిశ్రా ఏకసభ్య ధర్మాసనంలో మొత్తం 510 కేసులు విచారణకు జాబితా చేశారు. దీంతో సోమవారం సరికొత్త రికార్డు సృష్టించింది.

**'475 కేసులకు తక్షణమే పరిష్కారం'**

జాబితాలో ఉన్న అన్ని కేసులను పట్నా కోర్టు సోమవారం విచారణకు పిలిచింది. న్యాయవాదులు హాజరు కాని కేసులను తదుపరి రోజుకు వాయిదా వేస్తూ ఆదేశాలు జారీ చేసింది. న్యాయవాదులు హాజరైన కేసులన్నింటిపై విచారణ పూర్తి చేసింది. మొత్తం 475 కేసులను అదే రోజు పరిష్కరించింది.

**కేసుల నిర్వాహణలో ప్రభుత్వ న్యాయవాదుల పాత్ర**

కేసుల వేగవంతంగా పూర్తి చేయడానికి కోర్టు ప్రభుత్వం తరఫున హాజరైన సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (ఏపీపీలు) జౌహర్ జవాహర్, రేణు కుమారి, నిత్యానంద్ తివారీ ముఖ్య పాత్ర పోషించారు. ఏపీపీ బృందం పెద్ద పరిమాణంలో ఉన్న కేసు డైరీలను చదివి, నిందితుల వివరాలను కోర్టుకు స్పష్టంగా తెలియజేశారు. దీంతో కోర్టు త్వరితగతిన ఆదేశాలు జారీ చేయగలిగింది. విచారణ సమయంలో కేసు డైరీలు, అందుకు సంబంధించిన వాస్తవాలు, నిందితుల క్రిమినల్ హిస్టరీ వంటి ప్రతి అంశాన్ని సవివరంగా పరిశీలించామని ప్రాసిక్యూషన్ తరఫు న్యాయవాదులు తెలిపారు. దీంతో కోర్టు త్వరగా నిర్ణయం తీసుకునే అవకాశం లభించిందని చెప్పారు.

**జస్టిస్ ఆర్ఫీ మిశ్రాపై ప్రశంసలు**

పట్నా హైకోర్టులో జరిగిన ఈ రికార్డు స్థాయి విచారణపై న్యాయవర్గాల్లో విస్తృతంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. జస్టిస్ ఆర్ఫీ మిశ్రా ఒకే రోజులో 510 కేసులపై విచారణ జరిపి, ఒక పెద్ద బాధితులకు ఊరట కల్పించగా,మరోవైపు ఇతర న్యాయమూర్తులకు ఒక ఆదర్శంగా నిలిచారు. ఈ విధమైన చర్యలతో న్యాయస్థానాల్లో పెండింగ్ కేసుల భారం భవిష్యత్తులో గణనీయంగా తగ్గే అవకాశం ఉందని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**కర్ణాటక హైకోర్టులో ఒకే రోజు 600 కేసుల విచారణ**

గతేడాది జూన్లో కర్ణాటక హైకోర్టు కూడా ఒకే రోజులో ఏకంగా 600 కేసులను విచారణ జరిపింది. బెంగళూరు ప్రిన్సిపల్ బెంచ్లు ఈ కేసులను విచారించింది. ఆ రోజు జస్టిస్ నాగ ప్రసన్న ధర్మాసనానికి మొత్తం 600 పిటిషన్లు జాబితాలో ఉన్నాయి. ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు విచారణ జరిపారు. ఈ 600 కేసుల్లో 180 పిటిషన్లకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. మరో 87 కేసులను పూర్తిగా విచారించి, తుది నిర్ణయంతో ముగించారు. మిగిలిన పిటిషన్లను తదుపరి విచారణకు వాయిదా వేశారు. అయితే ఇలా విచారించడం తొలిసారి ఏం కాదు. 2025 జనవరి 22న ఒకే రోజులో 801 కేసులను విచారించారు. ఆ రోజు 36 పిటిషన్లను తీర్పు కోసం రిజర్వ్ చేశారు. దాదాపు 572 దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించారు. అందులో 544 కేసులు బెంగళూరు వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు కు సంబంధించినవే కావడం గమనార్హం. అలాగే 2023 జూన్ 12 ఒకే రోజులో 522 కేసులను విచారించి అప్పట్లోనే రికార్డు నెలకొల్పారు. ఆ రికార్డును ఆయన తానే పలుమార్లు అధిగమించారు. అంతకు కొద్ది నెలల ముందు కూడా ఒకే

# ప్రభుత్వ ప్రసంగం కాపీలో మినహాయింపులా?

● కేరళలో అసెంబ్లీలోనూ గవర్నర్ వివాదం ● ప్రసంగంలో కొన్ని పేరాలు చదవలేదన్న సీఎం విజయన్

● మంగళవారం ప్రారంభమైన కేరళ అసెంబ్లీ సమావేశాలు- ● ప్రసంగ కాపీలో కొన్ని అంశాలను గవర్నర్ చదవలేదన్న పినరయి



తిరువనంతపురం : కేరళలో మంగళవారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగ కాపీలో కొన్ని అంశాలను చదవలేదని ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు. అర్లేకర్ సభ నుంచి నిష్క్రమించిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు. ప్రసంగంలో 12వ పేరా నుంచి 15 పేరా వరకు చదవలేదని స్పీకర్కు వెల్లడించారు. గవర్నర్ చేసిన పని రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.

**ముఖ్యమైన అంశాలను విస్మరించారు!**

ప్రసంగం అనంతరం గవర్నర్ సభనుంచి వెళ్లిపోయిన తర్వాత ముఖ్యమంత్రి పినరయి విజయన్ మాట్లాడారు. గవర్నర్ ప్రసంగించని పేరాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే కొన్ని ముఖ్యమైన అంశాలున్నట్లు పేర్కొన్నారు. ఆర్థిక సంక్షోభం, పెండింగ్ బిల్లులు వంటి అంశాలను గవర్నర్ విస్మరించినట్లు తెలిపారు. 12వ పేరాలో సమాఖ్య విధానం, కేంద్రం తీసుకుంటున్న చర్యల గురించి, 15వ పేరాలో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం వంటి విషయాలున్నట్లు ఆయన చెప్పారు. అయితే, వాటి గురించి గవర్నర్ ప్రసంగించకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి, సభా పద్ధతులకు విరుద్ధమని అన్నారు. గవర్నర్ విస్మరించిన అంశాలను జోడించి మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగాన్ని ప్రామాణిక పత్రంగా అంగీకరించాలని స్పీకర్ను అభ్యర్థించారు.

**కేంద్రంపై విమర్శలు గుప్పించిన విజయన్**

మరోవైపు, కేంద్ర ప్రభుత్వంపై ముఖ్యమంత్రి విజయన్ విమర్శలు గుప్పించారు. ఆర్థిక సమాఖ్య విధానం, రాజ్యాంగ విలువలను కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తోందని మండిపడ్డారు. ఫలితంగా కేరళ తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటోందన్నారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులు చాలా కాలంగా పెండింగ్లో ఉన్నాయని, ప్రభుత్వం ఈ అంశంపై సుప్రీం కోర్టును ఆశ్రయించిందని తెలిపారు. అయితే అందుకు సంబంధించిన విషయాలు 12, 15వ పేరాలో ఉన్నాయని పేర్కొన్నారు. అయితే సభా నిబంధనల ప్రకారం రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగాన్నే అధికారికంగా భావిస్తామని స్పీకర్ తెలిపారు. కొన్ని అంశాలను వదిలేస్తూ గవర్నర్ చేసిన ప్రసంగాన్ని అధికారికంగా గుర్తించబోమన్నారు. మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగం కాపీలను మీడియాకు అందజేయాలని స్పీకర్ ఆదేశించారు.

## ఈయూ-భారత్ ట్రేడ్ డీల్

# 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'

ఈయూ కమిషన్ చీఫ్ కీలక వ్యాఖ్యలు.. త్వరలో డీల్ కుదిరే అవకాశం..



యూరోపియన్: యూరోపియన్ యూనియన్ -భారత్ మధ్య ఎన్నాళ్ల నుంచో ఎదురుచూస్తున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్టీఏ) త్వరలో కుదరబోతోందని ఈయూ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ అన్నారు. మంగళవారం దావోస్?లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో ఆమె సంకేతాలు ఇచ్చారు. "ఇంకా చేయాల్సిన పని ఉంది. కానీ మనం ఒక చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం అంచున ఉన్నాం. కొందరు దీనిని అన్ని ఒప్పందాలకు తల్లి(మదర్ ఆఫ్ ఆల్ డీల్స్) అని పిలుస్తారు." అని అన్నారు. ఇది 2 బిలియన్ల ప్రజల మార్కెట్?ను సృష్టిస్తుందని, ఇది ప్రపంచ జీడీపీలో దాదాపు పావు వంతు వాటాను కలిగి ఉంటుందని ఆమె చెప్పారు.

ఈయూ-ఇండియా ట్రేడ్ డీల్ ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థను, ప్రపంచ వాణిజ్యానికి కేంద్రంగా ఉన్న ఈయూతో అనుసంధానించనుంది. 2007 నుండి భారతదేశం-ఈయు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పురోగతిలో ఉన్నప్పటికీ, చర్చలు దాదాపు ఒక దశాబ్దం పాటు నిలిచిపోయాయి. అయితే, 2022 నుంచి మళ్లీ ఈ చర్చలు ప్రారంభమయ్యాయి. ఈయూ, భారత్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం ఇప్పటికే చారిత్రాత్మక గరిష్టానికి చేరుకుంది. 2023లో వస్తువుల వాణిజ్యం 124 బిలియన్ యూరోలకు చేరుకుంది. మరోవైపు, వాన్ డెర్ లేయన్స్ వచ్చే వారం ప్రారంభంలో భారత్?కు రాబోతున్నారు. భారత్-ఈయూ నేతల సమావేశానికి ముందు ఆమె పర్యటన జరుగుతోంది. ఈ పర్యటన తర్వాత, ట్రేడ్ డీల్?లో ప్రకటన వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# ఎన్నికల వేళ తమిళనాడులో సెన్సేషన్

● తెరపైకి రూ.365 కోట్ల కుంభకోణం ● ఎన్నికల వేళ స్టాలిన్ సర్కారుపై ఈడీ సంచలన ఆరోపణలు

చెన్నై: ఎన్నికల వేళ స్టాలిన్ సర్కారుపై ఎన్?ఫోర్స్?మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చేసిన సంచలన ఆరోపణలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. తమిళనాడు ప్రభుత్వ విభాగాల్లో భారీ స్థాయిలో అవినీతి జరిగినట్లుగా ఈడీ గుర్తించింది. ముఖ్యంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, వాటర్ సప్లై విభాగంలో బదిలీల పేరుతో పెద్ద ఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయని, దాదాపు రూ.365 కోట్ల మేర చేతులు మారినట్లుగా ఈడీ అధికారులు ఆరోపించారు.

**స్థాయిని బట్టి వసూళ్ల వర్షం..**

బదిలీల కోసం ఒక్కో ఉద్యోగి నుంచి వారి స్థాయిని బట్టి రూ.7 లక్షల నుంచి గరిష్ఠంగా రూ.కోటి వరకు లంచం వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఈ బదిలీల ప్రక్రియలో భారీ ఎత్తున నగదు రూపంలోనే లావాదేవీలు జరిగినట్లు ఈడీ తన విచారణలో ప్రాథమికంగా నిర్ధారించింది. ఈ భారీ కుంభకోణంపై పూర్తి వివరాలను సేకరించిన దర్యాప్తు సంస్థ, దీనిపై తదుపరి చర్యలు తీసుకోవాలని కోరుతూ తమిళనాడు ప్రభుత్వానికి అధికారికంగా లేఖ రాసింది. అయితే, ఈ మొత్తం వ్యవహారం ఇప్పుడు తమిళనాడు పాలిటిక్స్?తో పాటు ప్రభుత్వ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. బదిలీల వెనుక ఉన్న కీలక వ్యక్తులు ఎవరు.. ఆ డబ్బు



అంతా ఎక్కడికి వెళ్లిందనే కోణంలో ఈడీ విచారణను ముమ్మరం చేసే అవకాశం ఉన్నట్లుగా ప్రాథమికంగా తెలుస్తోంది.

## శబరిమల ఆలయంలో

# బంగారం చోరీ కేసు విచారణ వేగం

● రంగంలోకి దిగిన ఈడీ.. కే రళతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని 21 ప్రదేశాల్లో ఏకకాలంలో తనిఖీలు

● కేరళ పోలీసుల ఎఫ్? ఐఆర్? ఆధారంగా ఈడీ కేసు నమోదు ● తిరువనంతపురంలోని దేవస్థాన బోర్డు హెడ్?క్వార్టర్స్, ఇతర నిందితుల ఇళ్లలో సోదాలు

తిరువనంతపురం: శబరిమల ఆలయంలో బంగారం చోరీ కేసుపై దర్యాప్తు చేపట్టిన ఎన్?ఫోర్స్?మెంట్ డైరెక్టరేట్..విచారణలో వేగం పెంచింది. కేరళతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని 21 ప్రదేశాల్లో ఈడీ బృందాలు ఏకకాలంలో తనిఖీలు చేశాయి. కేరళ పోలీసుల ఎఫ్? ఐఆర్? ఆధారంగా ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన అధికారులు.. తిరువనంతపురంలోని దేవస్థాన బోర్డు హెడ్?క్వార్టర్స్, ఇతర నిందితుల ఇళ్లలో సోదాలు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావెన్?కోర్? దేవస్వం బోర్డు మాజీ అధ్యక్షుడు పద్మకుమార్?లకు సంబంధం ఉన్న ప్రాంతాల్లోను, వారి సన్నిహితులకు సంబంధించిన ఇళ్లల్లోనూ తనిఖీలు చేశారు.

మరోవైపు ఈ కేసుపై కేరళ హైకోర్టు పర్యవేక్షణలో




పనిచేస్తున్న రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం.. శబరిమల ఆలయం నుంచి అదనంగా మరింత బంగారం చోరీ అయినట్లు గుర్తించింది. ఆలయంలోని ద్వారపాలక విగ్రహాలు, ఆలయ గర్భగుడి తలుపు రెక్కల నుంచి బంగారం మాయమైనట్లు రెండు కేసులు నమోదు చేసింది. అయితే బంగారం చోరీ రెండు కళ్ళకులకే పరిమితం కాలేదని సిట్? తెలిపింది. సన్నిధానం తలుపులకు ఉన్న అక్షతలతో పాటు శివుడి విగ్రహం, ఆర్ట్, ద్వారపాలక విగ్రహాల సహా 7ఆకృతుల్లో పసిడి చోరీ అయిందని రిపోర్టు సమర్పించింది.

ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ విగ్రహాల బాధ్యతలు చేపట్టాక 4.50 కేజీల మేర బంగారాన్ని రికార్డుల్లో రాగి అని మార్చారని పేర్కొంది. చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్స్? వద్ద ఓ రసాయన మిశ్రమాన్ని ఉపయోగించి బంగారాన్ని వేరుచేశారని, ప్రస్తుతం అది బళ్లారి నగల వ్యాపారి వద్ద ఉందని సిట్? తన నివేదికలో పేర్కొన్నది. 2019లో స్మార్ట్ క్రియేషన్స్ వద్ద ఎలక్ట్రోప్లేటింగ్ ప్రక్రియలో బంగారం చోరీ జరిగినట్లు గుర్తించారు. ఇక ఈ వ్యవహారంలో ఆలయ ప్రధాన పూజారి సహా 12 మందిని పోలీసులు ఇప్పటివరకు అరెస్టు చేశారు.

# మూడు దేశాలు మావే

వెనెజువెలా, కెనడా, గ్రీన్‌లాండ్ ను అమెరికాలో కలిపేసిన ట్రంప్ - ట్రూత్ సోషల్ లో సంచలన పోస్ట్

వెనెజువెలా, కెనడా, గ్రీన్ లాండ్ లతో అమెరికా మ్యాప్




న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలనానికి తెర తీశారు. వెనెజువెలా, కెనడా, గ్రీన్?లాండ్ దీవులతో కూడిన అమెరికా మ్యాప్ ను షేర్ చేశారు. ఈ మేరకు ట్రంప్ మంగళవారం ట్రూత్ సోషల్ వేదికగా పోస్ట్ చేసిన రెండు ఫొటోలు ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.ఒక పోస్టులో ఓవల్ ఆఫీస్‌లో ట్రంప్‌తో పాటు ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్?మర్, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ సహా ఇతర నాటో నేతలు కనిపించారు. అయితే ఆ ఫోటోలో ఓ బోర్డుపై అమెరికా మ్యాప్ ఉంది. ఆ మ్యాప్ లో కెనడా, గ్రీన్ లాండ్, వెనెజువెలా దేశాలు అమెరికా భాగాలుగా చూపించబడటం మాత్రం ఇప్పుడు సంచలనంగా మారింది.ఆ వెంటనే మరొక ఫొటోను జత చేసి ఇంకో పోస్ట్ చేశారు. గ్రీన్?లాండ్? సరిహద్దులో అమెరికా జెండాను పాతుతున్నట్లు చూపించే చిత్రంను షేర్ చేశారు. ఆ చిత్రంలో ఆయనతో పాటు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఉన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన మైలురాయి బోర్డుపై 'గ్రీన్ లాండ్ అమెరికా భూభాగం – 2026లో ఏర్పాటైంది' అని రాసి ఉన్న సూచిక బోర్డు కనిపిస్తుంది.

ఈవుచి ప్రశీజుఖ్రీ దవ్రశీజుఖ్రీ.జూప్రీఎపీఓుణప్రఖుజ్రీ.ఎఏఏ 5:19పీఎ (47 ఎఋజుబీఐ ఘఞఫ)

శీగ్రఋతిఐవఊఋ

## అసెంబ్లీ నుంచి తమిళనాడు గవర్నర్ వాకౌట్..

జాతీయ గీతం ఆలపించలేదని.. ఆగ్రహం

గవర్నర్ తీరుపై సీఎం స్టాలిన్ మండిపాటు

తమిళనాడు ప్రజలనుఅవమానించడమేనంటూ వ్యాఖ్యలు



చెన్నై: తమిళనాడు అసెంబ్లీలో మంగళవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఆ రాష్ట్ర అసెంబ్లీలో గవర్నర్ ఆర్.ఎన్.రవి, ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ప్రభుత్వం మధ్య జాతీయ గీతం విషయంలో మరోసారి వివాదం చెలరేగింది. గవర్నర్ తన ప్రసంగాన్ని చదవకుండా అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. ఈ ఏడాది అసెంబ్లీ తొలి సమావేశం సందర్భంగా గవర్నర్ రవి సభలో రాష్ట్ర గీతం అనంతరం జాతీయ గీతం వినిపించాలని కోరారు. అందుకు స్పీకర్ తిరు ఎం.అప్పావు నిరాకరించారు. తమిళనాడు సంప్రదాయం ప్రకారం రాష్ట్ర గీతం ఆలపించి, సభ ముగింపులో జాతీయ గీతాన్ని ఆలపిస్తారు. ఈ విషయంలో గవర్నర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు.

తమిళనాడు అసెంబ్లీలో జరిగిన పరిణామాలపై లోక్ భవన్(గవర్నర్ కార్యాలయం) అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది. అసెంబ్లీ నుంచి గవర్నర్ రవి బయటకు రావడంపై వివరణ ఇచ్చింది. గవర్నర్.. ప్రధానంగా జాతీయ గీతం విషయంలో ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. రాజ్యాంగ మర్యాదల ప్రకారం.. సభ ప్రారంభం, ముగింపులో జాతీయ గీతాన్ని ఆలపించాలని గవర్నర్ గతంలోనూ సూచించారు. కానీ, ప్రభుత్వం రాష్ట్ర గీతం మాత్రమే ఆలపించి, జాతీయ గీతాన్ని విస్మరించిందని లోక్ భవన్ పేర్కొంది. ప్రభుత్వం గవర్నర్?కు ఇచ్చిన కాపీలో అసత్య, నిరాధారమైన ప్రకటనలు ఉన్నాయని.. అందుకే వాటిని ప్రసంగించేందుకు గవర్నర్ నిరాకరించారని. రాష్ట్రంలో జరుగుతున్న దారుణాలు, మహిళలపై లైంగిక హింస వంటి సమస్యలు తీవ్రమవుతుంటే వాటి గురించి ప్రసంగ కాపీలో ఎక్కడా ప్రస్తావించలేదని పేర్కొంది. సభను ఉద్దేశించి గవర్నర్ మాట్లాడుతున్నప్పుడు ఆయన మైక్?ను పదే పదే స్విచాఫ్‌చేశారని చెప్పారు. సభలో స్పీకర్ వ్యవహరించిన తీరు గౌరవప్రదంగా లేదని అందుకే గవర్నర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారని తెలిపింది.

గవర్నర్ రవి తీరుపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ స్పందించారు. గవర్నర్ సభ నుంచి వాకౌట్ చేయడం కేవలం ఆయన వ్యక్తిగత విషయం కాదు, అది తమిళనాడు ప్రజలను, రాజ్యాంగ వ్యవస్థను అవమానించడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'గవర్నర్ అంటే ఒక రాష్ట్ర ప్రథమ పౌరుడు. అలాంటి వ్యక్తి ఇలా వ్యవహరించడం చాలా బాధాకరమైన విషయం' అని అన్నారు. మంత్రి మండలి ఆమోదించిన ప్రసంగాన్ని గవర్నర్ చదవడం రాజ్యాంగ విధి అని.. అందులో ఆయన సొంత అభిప్రాయాలు కలపడం రాజ్యాంగ విరుద్ధమని స్టాలిన్ చెప్పారు

# చిలీలో కార్చిచ్చు భీభత్సం

18 మంది మృతి, వేల ఇళ్లులు బుగ్గి..



వాషింగ్టన్ : దక్షిణ అమెరికా దేశమైన చిలీలో కార్చిచ్చు బీభత్సం సృష్టించింది. ఆదివారం దేశంలోని సెంట్రల్ & దక్షిణ ప్రాంతాల్లో మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో వేలాది మంది ఇళ్లను వదిలి ప్రాణాలతో బయటపడాల్సి వచ్చింది. అంతేకాదు వేలాది ఎకరాల అడవి మంటల్లో కాలిపోయింది. ప్రస్తుతం చిలీలో ఎండలు చాలా ఎక్కువగా ఉన్నాయి. దాదాపు 38 డిగ్రీల కంటే పైగా ఉష్ణోగ్రత నమోదవుతోంది. దీనికి తోడు బలమైన గాలులు వీస్తుండటంతో మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. అగ్నిమాపక సిబ్బంది ఎంత ప్రయత్నించినా మంటలను అదుపులోకి తీసుకురావడం కష్టంగా మారింది.చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ ఈ పరిస్థితిని జాతీయ విపత్తుగా ప్రకటించాయి. మంటలను ఆర్పడానికి సైన్యాన్ని కూడా రంగంలోకి దింపారు. ఇప్పటివరకు దాదాపు 21 వేల ఎకరాల అటవీ ప్రాంతం కాలిపోగా... సుమారు 50 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

మంటలు ఊళ్లను చుట్టుముడుతున్నా ప్రభుత్వం వెంటనే స్పందించలేదని స్థానిక నాయకులు మండిపడుతున్నారు. పెన్కో పట్టణ మేయర్ రోడ్రిగో వెరా మాట్లాడుతూ... నాలుగు గంటలుగా నా కళ్ల ముందే ఊరు కాలిపోతోంది, కానీ ప్రభుత్వం నుండి ఎటువంటి చర్య లేదు. సైన్యం వస్తుందని ఫోన్లలో చెప్తున్నా తప్ప, ఇక్కడికి ఎవరూ రాలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.

మంటలు అంత వేగంగా వస్తాయని ఎవరూ ఊహించలేదు. చాలామంది ఇళ్లలోనే ఉండిపోయారు. మంటలు అడవి అంచునే ఆగిపోతాయని అనుకున్నాం, కానీ అవి ఊహించని విధంగా ఊరిని చుట్టేశాయి అని స్థానికులు చెబుతున్నారు. ఊహించని విధంగా ఒక ప్రాంతంలోనే 253 ఇళ్లు పూర్తిగా కాలిపోయాయి. పొలాలు, రోడ్లు, కార్లు, బడులు, చర్చిలు అన్నీ మంటల్లో కాలి బూడిదయ్యాయి.




# సింగరేణి - నైని బ్లాక్ టెండర్ల రద్దు

● కాంట్రాక్టుల పేరుతో కాంగ్రెస్ దోపిడీ పాలనకు నిదర్శనం ● బీఆర్ఎస్ నేత హరీష్ రావు శుద్ధపూస మాటలు చెబుతున్నారు
● కాంగ్రెస్ బీఆర్ఎస్ ఒకరిపై ఒకరు విమర్శలు కాదు ● వాస్తవాలు ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది
● బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సింగరేణి నైని బ్లాక్ టెండర్లకు కాంట్రాక్టుల పేరుతో కాంగ్రెస్ దోపిడీ పాలనకు నిదర్శనమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నైని బ్లాక్ కేసు ద్వారా కాంగ్రెస్ పాలనలో టెండర్లు అభివృద్ధి కోసం కాకుండా కేవలం కమీషన్ల కోసమే జరుగుతున్నాయన్న నిజం బయటపడిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల సమస్యలపై కాదు, కేవలం కమీషన్ల గురించే ఆలోచన. సింగరేణి కార్మికుల రక్తం, చెమట పీల్చి కాంగ్రెస్ నాయకులు కమీషన్లు దండుకుంటున్నారు. కాంగ్రెస్ నాయకుల సొంత మనుషులు, బంధుమిత్రులకే కోల్ బ్లాక్స్, కాంట్రాక్టులు కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అదేవిధంగా బీఆరచవతీతీచస్ పార్టీ నాయకులు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి గారికి లేఖ రాసే నైతిక హక్కు వారికి లేదని అన్నారు. సింగరేణిలో జరిగిన కుంభకోణాల్లో సగం పాపం గతంలోని బీఆరస్ ప్రభుత్వానిదైతే, మిగతా సగం పాపం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తేల్చి చెప్పారు. గతంలో బీఆరచవతీతీచస్ పాలనలో కూడా సింగరేణి కాంట్రాక్టులు తమ సొంత మనుషులకే ఇచ్చిన విషయం ప్రజలకు తెలిసిందే. ఒకప్పుడు సింగరేణిలో వేలాది మంది ఉద్యోగులు ఉండగా, బీఆరచవతీతీచస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల సంఖ్య 42 వేల వరకు తగ్గిపోయింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అది మరింతగా తగ్గి సుమారు 38 వేలకే పరిమితమైందన్నారు. కార్మికుల రక్తం, చెమటతో లాభాల్లో నడిచిన సింగరేణిని పక్కన పెట్టి, ఈరోజు అదే సింగరేణి పేరుతో వ్యాపారం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. దేశంలోనే అత్యంత లాభాల్లో ఉన్న సంస్థగా గుర్తింపు పొందిన సింగరేణిని ఈరోజు నష్టాల్లో ఉందని చెప్పడం దారుణం. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రూ.50 వేల కోట్లకు పైగా బకాయిపడి ఉందన్నారు. నష్టాల్లో ఉందని చెబుతున్న సింగరేణి నుంచి మెస్సీ తెలంగాణకు వచ్చిన సందర్భంలో రూ.10 కోట్ల స్పాన్సర్?షిప్ ఎలా ఇచ్చారు? లాస్?లో ఉన్న సంస్థతో ఇంత భారీ ఖర్చులు ఎలా పెట్టారు? దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 'సైట్ విజిట్' పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకొచ్చి, ఆ విధానం పేరుతో అక్కడికి వెళ్లి తమకు సంబంధించిన వారికే టెండర్లు ఇవ్వాలనే కుట్రపూరిత నిర్ణయాలు తీసుకుంటోంది. ఇది పూర్తిగా ప్లాన్డ్ స్కామ్ అని స్పష్టం చేశారు. సింగరేణి పరిస్థితికి, నైని బ్లాక్?లో జరుగుతున్న అవకతవకలకు కాంగ్రెస్ పార్టీతో పాటు బీఆరచవతీతీచస్ పార్టీ కూడా బాధ్యత వహించాల్సిందేనన్నారు. నైని బ్లాక్ టెండర్లను ఎందుకు రద్దు చేశారో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజలకు స్పష్టత ఇవ్వాలన్నారు. ఎందుకు ఆ కాంట్రాక్టులు ఇచ్చారు? ఎందుకు పారదర్శకత లేదు? ఎందుకు చివరికి క్యాన్సిల్ చేయాల్సి వచ్చింది? ఎవరెవరి దగ్గర నుంచి ఎవరెవరికి ఎంత ముడుపులు పుట్టాయి? ఈ అన్ని ప్రశ్నలకు ప్రజలకు సమాధానం రావాల్సిందేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక కార్పొరేట్ కంపెనీల విషయంలో మంత్రుల మధ్యే విభేదాలు బయటపడ్డాయి. ఒక మంత్రి, ఒక పీఏ కలిసి సిమెంట్ కంపెనీని బెదిరించిన ఘటనలు కూడా వెలుగులోకి వచ్చాయి. మరో మంత్రి "ఆ వ్యవహారంలోకి రావద్దు" అని చెప్పిన పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మధ్య కూడా టెండర్లు ఎవరి మనుషులకు ఇవ్వాలి.. వారి మధ్య మా మనుషులకా, మీ మనుషులకా అన్న గొడవలు బహిర్గతమయ్యాయి. ఇది కాంగ్రెస్ పాలనలోని అసలైన పరిపాలనా పరిస్థితి అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పరిపాలనపై కాదు, కేవలం కమీషన్లపైనే దృష్టి పెట్టిందన్నారు. కష్టపడి సింగరేణిని ఆదుకుంటున్న కార్మికులను మరిచి, వారి శ్రమపై కమీషన్ల రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక హక్కు లేదన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో హరీష్ రావుపై రాజకీయ కక్షసాధింపు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దుర్మార్గుడు దేశాన్ని తగలబెట్టి, ఆ బూడిద కుప్ప మీద సింహాసనాన్ని వేసుకుంటాడు" అన్న సన్ జూ సూక్తి నేడు తెలంగాణ రాజకీయాలకు అద్దం పడుతోందని బీఆరచవతీతీచస్ నేత దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. తెలంగాణలో ప్రస్తుతం కనిపిస్తున్నది ప్రజా పాలన కాదు, వికృత రాజకీయ క్రీడ అని ఆయన ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. నిరాధారమైన, నిలకడలేని ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ని గత 7.5 గంటలుగా విచారణ ముసుగులో వేధిస్తున్న తీరు అమానుషం. ఇది ముమ్మాటికీ అప్రజాస్వామికం అని పేర్కొన్నారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతిని హరీష్ రావు ప్రశ్నించినందుకే, ఈ విధంగా ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు దిగుతోందని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార గర్వంతో వ్యవస్థలను తన వ్యక్తిగత కక్షల కోసం పావులుగా వాడుకుంటున్నారు. ఖాకీ డ్రెస్సును తన రాజకీయాల కోసం 'ఖాదీ'గా మార్చేశారని, చట్టం తన పని తాను చేయకుండా అధికార పార్టీ రాసిన స్క్రిప్ట్ ప్రకారం నడవడం క్షమించరాని నేరమని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నను నేరంగా చిత్రీకరించడం, విమర్శించిన వారిపై సెక్షన్లతో సంకెళ్లు వేయడం దుర్మార్గం. నేడు మీరు ప్రయోగిస్తున్న ఈ 'పోలీసు అస్త్రాలు' రేపు మీ రాజకీయ పతనానికే పునాది అవుతాయని హెచ్చరించారు. అణచివేత పెరిగే కొద్దీ తిరుగుబాటు మరింత ప్రచండంగా ఉంటుంది. చీకటి రోజులు శాశ్వతం కావు, సత్యం నిప్పులాంటిదని, న్యాయమే అంతిమంగా గెలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కష్టకాలంలో పార్టీ శ్రేణులంతా హరీష్ రావు కి అండగా ఉంటాయని దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు.

## తప్పు చేయకుంటే భయమెందుకు

### హరీశ్‌రావుపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం

తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు హాజరయ్యే ముందు మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన విమర్శలపై కాంగ్రెస్? నేతలు స్పందించారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు కొత్తది కాదని.. గత రెండేళ్లుగా దీనిపై విచారణ జరుగుతోందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. హరీశ్‌రావు పోరాటయోధుడిలా ఫీలవుతున్నారని వ్యాఖ్యానించారు. పదేళ్లపాటు ఫోన్లు ట్యాప్ చేయించారని ఆరోపించారు. "ఇంటి అల్లుడి ఫోన్ ట్యాప్ చేశారని స్వయంగా కవిత వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల ముందు డ్రామా చేస్తున్నారని హరీశ్ బాధపడిపోతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డిని ఎలా వేధించారో తెలంగాణ ప్రజలకు తెలుసు. ఎన్నో కేసులు పెట్టి ఆయన్ను అణగదొక్కాలని చూశారు. సీఎంపై నోరు పారేసుకుంటే ఊరుకునేది లేదు" అని అయిలయ్య అన్నారు. హరీశ్‌రావుకు నిజాయతీ ఉంటే తెలంగాణ ప్రజల సొమ్మును దోచుకోలేదని ప్రమాణం చేయగలరా? అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సవాల్ విసిరారు. తప్పు చేయకపోతే ఇబ్బంది ఎందుకని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయన బాధితుడైతే సంబంధిత వివరాలను సిట్‌కు తెలపాలని.. బాధ్యుడైతే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "అధికారులతో తప్పుడు పనులు చేయించి తెలంగాణను అభాసుపాల్జేశారు. కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోయారు. రాష్ట్రం ఆర్థికంగా విధ్వంసం కావడానికి కేసీఆర్? కారణం. మేం కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే బీఆర్ఎస్ నేతలు బయట తిరగలేరు. తప్పు చేసిన వారికి శిక్ష పడుతుంది"అని దయాకర్ అన్నారు. హరీశ్‌రావు సిట్ విచారణకు వస్తూ హడావుడి ఎందుకని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో చాలా మంది ఇబ్బందిపడ్డారని చెప్పారు. తప్పు చేయనప్పుడు భయమెందుకని ప్రశ్నించారు.

## కళాకారులే రోడ్డున పడితే ఎలా..?

● ప్రజా ప్రభుత్వంలో ప్రజల గోసను చూడండి ● తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిందే కళాకారులు ● గత ప్రభుత్వం పట్టించుకోలేదు.. మీ రైనా దారి చూపండి ● ఉద్యోగం లేదా ఉపాధి కల్పించాలి
● ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నాలో బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి, ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన కళాకారులకు ప్రభుత్వం ఉద్యోగ ఇవ్వాలని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యకులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరా పార్క్ వద్ద వందలాది మంది కళాకారులు ఎన్నికల వాగ్దానం ప్రకారం ఉద్యోగం కల్పించాలని కోరారు. భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఎ. వెంకటేశం, రామలింగం నాయకత్వం వహించారు. ప్రముఖ నాయకులు చుక్కరాం నరసయ్య, దరువు అంజన్న, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. కళాకారులు తమ పాట ద్వారా సమాజంలో ఎన్నో మార్పులు వస్తాయని ప్రపంచ చరిత్రలో మార్చుతానన్నారు. అన్యాయంపై గాయకులూ తమ పాటలు ద్వారా ప్రజలకు చైతన్యమన్నారు. నేటి సమాజంలో ఎన్నో మార్పులు వచ్చాయి అని ఒక్కొక పాట ద్వారా చైతన్యమయ్యి ఎన్నో దేశాల ప్రధానిమంత్రులు, ముఖ్యమంత్రులు మారారని ఆర్. కృష్ణయ్య గుర్తు చేశారు. గాయకులూ పూర్తి అండగా ఉండి వాళ్ళ హక్కులు సాధించే వరకు వెంట ఉండి ప్రభుత్వం పై పోరాడి సాధిస్తామన్నారు. సమాజాన్ని చైతన్యం చేసి, ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని రాగాల్చాలని కోరారు. తెలంగాణ సాంస్కృతిక సారథిలో అర్హులైన కళాకారులకు ఉద్యోగాలను వెంటనే భర్తీ చెయ్యాలి. ఉద్యమంలో పనిచేసే వృద్ధిక్యంలో ఉన అర్హులైన కళాకారులకు వృద్ధిక్య పింఛను పదివేల రూపాయలు ఇవ్వాలి. తెలంగాణ ఉద్యమంలో పనిచేసి ఇంటి స్థలం కూడా లేని నిరుపేద కళాకారులకు 250 గజాల స్థలాని ఇవ్వాలి. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున కవులు కళాకారులకు తెలంగాణ ప్రభుత్వం చే ఐడెంటి కార్డు ఇచ్చి వారికి ఉచిత రవాణా సౌకర్యాలను కల్పించాలి. ఇల్లు లేని నిరుపేద కళాకారులకు ప్రతి నియోజకవర్గంలో కవులు కళాకారులను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి. తెలంగాణలో ఉన కవులు కళాకారులకు 10,00,000 లక్షల ఆరోగ్య భద్రత ఉచిత హెల్త్ కార్డులు అందజేయాలి. తెలంగాణ సకల కళాకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారికి స్ఫూర్తినిస్తూ అందరిని ఆదుకోవాలి అని కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇదేనా.. బీసీలపై చిత్తశుద్ధి

● మంత్రివర్గ సమావేశంలో రిజర్వేషన్లపై చర్చ ఏది
● జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం బీసీల పై చిత్తశుద్ధి లేదని, మేడారంలో జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై కనీసం చర్చ జరుగక పోవడం తీవ్ర అన్యాయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లపై చర్చించకుండా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలనునోవడం బీసీలను మరోసారి దగా చేయడమే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి..ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగం విఫలం చెందిందన్నారు. బీసీల రిజర్వేషన్లను 42% చట్టం చేసి అమలు చేయకుండా..ఎన్నికలకు వెళ్లడం బీసీలను మోసం చేయడమే అన్నారు. ఒకవైపు బీసీల రిజర్వేషన్ల అంశం హైకోర్టులో కేసు పెండింగ్ ఉన్నదని, కోర్టులో బలమైన వాదన వినిపించాలన్న యోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల తర్వాత 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఇక ఎన్నికలైనా నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు స్పష్టంగా హామీ ఇచ్చి ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని నిర్ణయించడం అంటే బీసీలను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసిందని ఆయన మండిపడ్డారు.

## జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. పోలీసులకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో పరిస్థితి ముదిరి పోలీసులకు, బీఆర్ఎస్ శ్రేణులకు మధ్య తోపులాట జరిగింది. దీంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించారు.

ఇదిలా ఉంటే.. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు సిట్ ముందు విచారణకు అయ్యారు. ఇవాళ ఉదయం 11 గంటలకు ఆయన హాజరు కాగా, ఐదు గంటలుగా జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసులో సుదీర్ఘంగా విచారణ జరిపి హరీష్ రావు స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనున్నారు. 2024 మార్చి 10న నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా రోజువారీ విచారణ కొనసాగుతోందని.. అందులో భాగంగానే హరీష్ రావుకు సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

గుర్రంపోడు లో బీఆర్ఎస్ రాస్తారోకో..

మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు హరీష్ రావుకు జారీ చేసిన నోటీసులను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పిలుపుబమేరకు నల్లొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాస్తా రోకో నిర్వహించగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే నోటీసులు జారీ చేసిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా రహదారి దిగ్బంధం (రాస్తారోకో) చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

హరీష్ రావుపై తప్పుడు కేసులు, నోటీసులతో ప్రజాస్వామ్యాన్ని హరించేందుకు ప్రయత్నిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్నందుకే ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి...రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజకీయ ప్రతీకార చర్యలు పెరిగాయని, ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకే ఇలాంటి చర్యలకు దిగుతోందని టీఆర్ఎస్ నేతలు విమర్శించారు.

హరీష్ రావు ప్రజల కోసం ప్రశ్నించే నాయకుడని, ఆయనకు అండగా పార్టీ శ్రేణులంతా నిలుస్తారని స్పష్టం చేశారు.

రాస్తారోకో కారణంగా కొంతసేపు రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బీఆర్ఎస్ నాయకులతో చర్చలు జరిపి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం నిరసనకారులు శాంతియుతంగా తమ కార్యక్రమాన్ని ముగించారు.

# హరీశ్‌రావును జైలుకు పంపాలని చూస్తున్నారు

● సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఫైర్
● ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే సీఎంను వదిలేది లేదని హెచ్చరిక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీఎం రేవంత్?రెడ్డిపై బీఆరచవతీతీచస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్?కు నోటీసులు ఇచ్చినా భయపడేది లేదన్నారు. ఇంకో వెయ్యి సెట్?లు వేసినా ఎదుర్కోవటానికి రెడీగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే రేవంత్? రెడ్డిని వదిలేది లేదని హెచ్చరించారు. తెలంగాణ భవన్?లో మంగళవారం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. మాజీ మంత్రి హరీశ్‌రావును జైలుకు పంపాలని రేవంత్?రెడ్డి తహతహలాడుతున్నారని ఎద్దేవా చేశారు. సుప్రీంకోర్టు కంటే రేవంత్?రెడ్డి సిట్ పెద్దదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. బొగ్గు కుంభకోణంలో సీఎం బావమరిది సృజన్ రెడ్డి కింగ్ పిన్ అని ఆరోపణలు చేశారు. బొగ్గు కుంభకోణంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

**బొగ్గు కుంభకోణంలో కిషన్‌రెడ్డికి వాటాలు..**

బొగ్గు కుంభకోణంలో కేంద్రమంత్రి కిషన్? రెడ్డికి కూడా భాగస్వామ్యం ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కోల్ మినిస్టర్ కిషన్?.. ఈ విషయంలో మౌనంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. రేవంత్?రెడ్డి బావమరిది కుంభకోణం బయట పెట్టినందుకే హరీశ్?రావును విచారణపేరుతో వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ లొసుగులు బయటపెట్టిన ప్రతిసారీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. వాటాల పంచాయితీ వల్లే నైనీ బ్లాక్ టెండర్లను మల్లు భట్టి విక్రమార్క రద్దు చేశారని ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ పెద్ద తప్పు అని కేటీఆర్ తెలిపారు. టెండర్లు వేస్తోన్న వారిపై సృజ?న్ రెడ్డి బెదిరింపులకు దిగుతున్నారని విమర్శించారు. నైనీ ఒక్కటే రద్దు చేస్తే సరిపోదని.. సృజన్ రెడ్డి దక్కించుకున్న టెండర్లనూ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో రేవంత్ కేబినెట్?ను హరీశ్?రావు ఫుట్?బాల్ ఆడుకున్నారని సెటైర్లు వేశారు.

**రేవంత్ రెడ్డిది బురద బుద్దే..**

అదృష్టం అందలం ఎక్కిస్తే.. రేవంత్?ది మాత్రం బురద బుద్దినేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఎన్నాళ్లు లీకుల మీద బతుకుతారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్? కేసుపై ఎందుకు ఒక్క అధికారిక ప్రెస్?మీట్ పెట్టరని నిలదీశారు. విచారణ పేరుతో బీఆరచవతీతీచస్ నాయకత్వాన్ని రేవంత్ సర్కార్ వేధిస్తోందని విమర్శించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి కొడుకు భూ అరాచకాలపై సిట్ ఎందుకు వేయటం లేదని ఆయన ప్రశ్నించారు. ఏఐసీసీ సెక్రటరీ అలంపూర్?లో రూ.8 కోట్లు డిమాండ్ చేస్తే.. ఎందుకు సిట్ వేయరు.? అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగస్వామ్యమైన అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేయాలని సూచించారు.

రేపు అధికారంలోకి వచ్చేది బీఆరచవతీతీచస్సేనని.. రేవంత్?రెడ్డి ఆడే రాజకీయ క్రీడలో అధికారులు బలి కావొద్దని హితవు పలికారు.

**అధికారులను వదిలేది లేదు..**

ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణలో పాల్గొన్న అధికారులను రిటైర్ అయిన తర్వాత కూడా వదిలిపెట్టమని కేటీఆర్ హెచ్చరించారు. కేబినెట్?లో దండుపాళ్యం బ్యాచ్ ఉందని ఎద్దేవా చేశారు. దందాల నుంచి దృష్టి మరల్చడానికే సిట్ విచారణ పేరుతో డ్రామాలాడుతున్నారని విమర్శించారు. బీఆరచవతీతీచస్ జెండా గద్దెలను ముట్టుకుంటే చూస్తూ ఊరుకోమన్నారు.

పేమెంట్ కోటాలో రేవంత్?రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని.. ఇంకా ఆయనను సీఎంగా గుర్తించటం లేదని సెటైర్లు వేశారు. హార్వర్డ్?లో చదువుకున్న తర్వాతనైనా.. రేవంత్?రెడ్డి భాషలో మార్పు రావాలని హితవు పలికారు.

ఆయనకు ఇంగ్లీష్ రాదని.. హార్వర్డ్?లో ఏం నేర్చుకుంటారో చూడాలని ఎద్దేవా చేశారు. జనవరి 31 తర్వాత రేవంత్??లో కొత్త మనిషి.. కొత్త భాష వస్తుందేమో చూద్దామని కేటీఆర్ అన్నారు.

## వాళ్ల అవినీతి వాళ్లే బయటపెట్టుకున్నారు..

### కాంగ్రెస్ పార్టీపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కీలక వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అవినీతిని వాళ్లే ఒకరిది ఒకరు బైట పెట్టుకున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సబితా ఇంద్రారెడ్డి అన్నారు. దానిని కప్పిపుచ్చుకునేందుకే హరీష్ రావుకు నోటీసులు ఇచ్చారని చెప్పారు. బొగ్గు కుంభకోనంలో అవినీతి జరిగిందా లేదా అనేదాని మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఏ విధంగా అవినీతి జరిగిందో బయటకు రావాలని అన్నారు. ఇలాంటి నోటీసులు ఎన్ని ఇచ్చినా ఎదుర్కునేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఏ ఎన్నికలు వచ్చినా నోటీసులు ఇచ్చి విచారణ పేరుతో వేధిస్తున్నారని అన్నారు. మొన్న సర్పంచ్ ఎన్నికల్లో తాకిన దెబ్బతోనే ఏదో డ్రామా ఆడాలని అనుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని వదిలేశారని అన్నారు. బతుకమ్మ చీరలు మొన్న గ్రామాల్లో పంచితే ఇప్పుడు ఎన్నికలు ఉన్నాయని నగరంలో పంచుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు నిజాయితీ ఉంటే బొగ్గు కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు.

## ఈ పార్లమెంట్ సమావేశాలలోనే బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలి



● బీసీ మహిళలకు సబ్ కోటాలేని మహిళా బిల్లును మేం అంగీకరించం
● ఫిబ్రవరి మొదటి వారంలో వేలాది మంది మహిళలతో పార్లమెంటు ముట్టడిస్తాం
● బీసీ మహిళా సంఘం సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం లేని మహిళ బిల్లును బీసీ సమాజం ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోదని, మహిళా బిల్లుకు సంపూర్ణ సాధికారత లభించాలంటే బీసీ మహిళలకు సబ్ కోట కల్పించాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాదులోని బీసీ భవన్ లో బీసీ మహిళ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్ తో కలిపి జాజుల శ్రీనివాస్ గౌడ్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా బిల్లు వలన గత 80 సంవత్సరాలుగా పరిపాలిస్తున్న అగ్రకుల సామాజిక వర్గానికి చెందిన పురుషులే రాజకీయ ఆధిపత్యం చేస్తున్నారని, మహిళా బిల్లు నెరవేరితే అగ్రకులాల స్థానాలలో అగ్రకుల మహిళలు వారి కుటుంబ వారసత్వానికి సంబంధించిన మహిళలు మాత్రమే మహిళా బిల్లు వల్ల ప్రయోజనం పొందుతారని, బీసీ మహిళలకు నామమాత్రపు రాజకీయ ప్రాతినిధ్యం కూడా దక్కదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లుతో బీసీలను మరోసారి మోసం చేయాలని చూస్తుందని, బీసీ మహిళలంతా సంఘటితంగా ఉద్యమించి మహిళా బిల్లులో బీసీ మహిళకు సబ్ కోట దక్కేవరకు పోరాడడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి. మని మంజరి సాగర్ మాట్లాడుతూ మహిళల స్వయం పాలన కోసం, రాజకీయ సాధికారిక కోసం ఉద్యమించే సమయం ఆసన్నమైందని, మహిళా బిల్లు లో బీసీ మహిళలకు సబ్ కోట దక్కించుకోవడానికి ఈనెల 28వ తేదీ నుండి ఢిల్లీలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో చలో ఢిల్లీ చేపడుతామని ఆమె హెచ్చరించారు, బీసీ మహిళలకు సబ్ కోట పార్లెంటులో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని లేనిపక్షంలో వేలాదిమంది మహిళలతో ఫిబ్రవరి మొదటి వారంలో పార్లమెంటు ముందు భారీ ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తారకేశ్వరి, సంధ్యారాణి, శ్యామల, కుల్కచర్ల శ్రీనివాస్, తాటికొండ విక్రమ్ గౌడ్, విజయలక్ష్మి, వెంకటమ్మ, శైలజ గౌడ్, నరసమ్మ, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతిలో భారీగా చేరికలు

● మున్సిపల్ ఎన్నికలు.. ఆశావహులతో కవిత కీలక భేటీ
● జాగృతి నేతలు బరిలో దిగుతారని స్పష్టం చేసిన కవిత

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మున్సిపల్ ఎన్నికల వేళ తెలంగాణ జాగృతిలో భారీగా మహిళలు చేరారు. జాగృతి అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా ముషీరాబాద్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, సనత్ నగర్, యాకుత్పుర కు చెందిన పలువురు మహిళలు జాగృతి కండువాలు కప్పుకున్నారు. ఇప్పటికే కవిత జాగృతి విభాగాన్ని రాజకీయ పార్టీగా విస్తరిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ బరిలోకి దిగుతున్నట్టు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో సింహం గుర్తుపై పోటీ చేస్తారని ప్రచారం కూడా జరుగుతోంది. జాగృతి నేతలు, కార్యకర్తలు సింహం గుర్తును సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఇక మున్సిపల్ ఎన్నికల్లో బరిలో దింపే అభ్యర్థుల కోసం కూడా ఇప్పటి నుండే కవిత ప్రణాళికలు రచిస్తున్నారు. తాజాగా హైదరాబాద్ లోని పలు ప్రాంతాల మహిళలు పార్టీలో చేరడంతో నగరంలో పార్టీ బలోపేతం దిశగా అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది.

## ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం

### దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి



తెలంగాణ బ్యూరో,ప్రతినిధిః మాల. యాదవులను చంపిన నీరుకొండలో టీడీపీ వ్యవస్థాపకులు. మాజీ సీఎం ఎన్టీఆర్ విగ్రహం ను ప్రజల సొమ్ము 1750 కోట్ల రూ.. తో నిర్మించే చంద్రబాబు నాయుడు ప్రభుత్వ చర్యలను పూర్తి గా వ్యతిరేకిస్తున్నామని. ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు తక్షణమే ఆపాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి. కృష్ణ స్వరూప్ ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా మీడియా వారికీ ఒక ప్రెస్ నోట్ విడుదల చేసారు. మాల. యాదవ కుల ప్రజల ఆత్మగౌరవం పైన దాడిచేసే విధూగా లో కమ్మ కుల సామాజిక వర్గం ప్రతాపం చూపించడానికే నీరుకొండలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు కు చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్నారని ఆరోపించారు. ఇది ఎన్టీఆర్ పైన ప్రేమ తో చేయటం లేదని.. చంద్రబాబు నాయుడు రాజకీయ స్వలాభం కోసం.. ప్రజల సొమ్మును దుబారా చేయడం మాత్రమే అన్నారు. ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయదలిస్తే... టీడీపీ కార్యాలయం. లేదా చంద్రబాబు. ఇంట్లోలోనో.. కమ్మ సామాజిక వర్గం నాయకులు ప్రాంతంలోనో వారి సొంత సొమ్ములతో ఏర్పాటు చేసికోవాలని.. అంతేగాని ప్రజలు ధనం తో.. ప్రభుత్వ స్థలం లో ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధం అన్నారు. ఈ సమావేశం లో మాలమహానాడు జాతీయ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ : వీ. ఎల్. రాజు దళిత బహుజన పార్టీ ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని. రాష్ట్ర ఉపాధ్యక్షులు. సాకేటి. హేమంత్ కుమార్ మాదిగ. పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ ఎస్. ఆంజినేయులు, హై కోర్టు అడ్వకేట్ మద్దెల రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ దావోస్ ట్రిప్ దండగ

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి దావోఎస్? ట్రిప్? దండగ అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఎక్కే విమానం దిగే విమానం .. రూ.లక్షల కోట్ల పెట్టుబడుల ప్రచారం తప్ప రెండేళ్లలో తెలంగాణకు ముఖ్యమంత్రి తెచ్చిందేమి లేదని ఈ సందర్భంగా ట్విట్టర్? వేదికగా కవిత ట్విట్? చేశారు. '' 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.40,232 కోట్లు, 2025లో రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమ్మిట్ లో వచ్చినట్టు మీరు, మీ ప్రభుత్వం ప్రచారం చేసుకున్నది.

మొన్నటికి మొన్న కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చు చేసి హైదరాబాద్ లో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్టు ఊదరగొట్టారు. దావోస్ సమ్మిట్ లు, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో చేసుకున్న ఎంవోయూలలో ఎన్ని పరిశ్రమలు గ్రౌండ్ అయ్యాయి.. ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయో చెప్తూ శ్వేతపత్రం విడుదల చేయండి అని ట్విట్? చేశారు.

**50 కమిటీల సభ్యులతో కవిత సమావేశం**

తెలంగాణ రాష్ట్ర స్థితిగతులు, సమగ్రాభివృద్ధి, వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటికి పరిష్కారాలు, వనరుల వినియోగంపై అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన 50 కమిటీల సభ్యులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమావేశం అయ్యారు. సోమవారం బంజారాహిల్స్? లోని జాగృతి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తమ అధ్యయనం గురించి కమిటీ సభ్యులు ప్రాథమిక నివేదిక సమర్పించారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి అవసరమైన బ్లూ ప్రింట్ రూపొందించే పనిలోతెలంగాణ జాగృతి నిమగ్నం అయినట్లు కవిత వెల్లడించారు. ప్రజాభిప్రాయం మేరకు రాజకీయ పార్టీ ఏర్పాటు దిశగా అడుగులు వేయాలని వివిధ కమిటీల సభ్యులు కవితకు నివేదించారు.





## కాషాయపార్టీకి

# కొత్త సారథి

### బిజెపి జాతీయ నూతన అధ్యక్షులుగా నితిన్ నబీన్
### అంచెలంచెలుగా ఎదిగిన అతి చిన్న వయస్కుడిగా రికార్డు




**బిజేపీ జాతీయ అధ్య?క్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కేంద్ర మంత్రులు అమిత్‌షా , రాజ్‌నాథ్ సింగ్ , వివిధ రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ తాను బీజేపీ సాధారణ కార్యకర్తనని, తనకు కూడా నితిన్ నబిన్ బాస్ అని అన్నారు. బీజేపీలో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలడని మరోసారి నిరూపితమైందని చెప్పారు. ప్రజాసేవే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయన్నారు. బీజేపీలో నిర్ణయాలు, ఎంపికలు అన్నీ ప్రజాస్వామ్యబద్ధంగా ఉంటాయని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలలోకి వెళితే....**

భారతీయ జనతా పార్టీ జాతీయ ఆధ్యక్ష పదవికి నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు బీజేపీ ప్రకటించింది. 45 ఏళ్ల వయసున్న నితిన్ నబీన్ ఈ పదవి అందుకోవడం ద్వారా పార్టీ చరిత్రలో అతి పిన్న అధ్యక్షుడిగా ఆయన రికార్డు నెలకొల్పారు. భారతీయ జనతా పార్టీ(బీజేపీ) జాతీయ అధ్యక్షుడిగా బిహార్ నేత నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 45 ఏళ్ల వయసులో ఈ పదవిని స్వీకరించిన ఆయన బీజేపీ చరిత్రలో అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించారు. ఆయన పార్టీకి 12వ జాతీయ అధ్యక్షుడు. నితిన్ నబీన్ 1980లో జన్మించారు(బీజేపీ స్థాపన సంవత్సరం). బిహార్లో ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన.. గతంలో బిహార్ మంత్రివర్గంలో పలు శాఖలు నిర్వహించారు. ఇప్పటివరకు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉన్న నితిన్ నబీన్ సిన్హా ఎన్నిక కావడం లాంఛనప్రాయమైంది. 45 ఏళ్ల చరిత్ర గల బీజేపీకి తొలిసారిగా పార్టీ కంటే పిన్న వయస్కుడైన నితిన్ నబీన్ తొలిసారి అధ్యక్షుడయ్యారు. పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడ్ని ప్రధాని నరేంద్రమోదీ పూలమాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా.. పార్టీ ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్నాథ్సింగ్, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, హర్దీప్సింగ్ పురి, కిరణ్ రిజుజు తదితరులు.. నితిన్ నబీన్కు మద్దతుగా నామినేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. పార్టీ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఎంపీ డా కె.లక్ష్మణ్కు ఈ నామినేషన్ పత్రాలను సమర్పించారు.వివిధ రాష్ట్రాల పార్టీ అధ్యక్షుల నేతృత్వంలో పార్టీ ముఖ్య నేతలు నితిన్ నబీన్కు మద్దతుగా నామినేషన్లను దాఖలు చేయగా మొత్తం 37 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయి. బరిలో ఒక్కరే ఉండటంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ ఉదయం (మంగళవారం) ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, ముఖ్య నేతల సమక్షంలో ప్రధాని నరేంద్ర మోదీ, రిటర్నింగ్ ఆఫీసర్ కె.లక్ష్మణ్తో కలిసి బీజేపీ నూతన అధ్యక్షుడి పేరును ప్రకటించారు.



#### అభివృద్ధి భారత్ దిశగా పార్టీని పటిష్టం చేస్తా: నితిన్ నబీన్

పార్టీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం నబీన్ మాట్లాడుతూ, పార్టీని మరింత పటిష్టం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తనకు కీలక బాధ్యతలు అప్పగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జేపీ నడ్డా, అమిత్షా, రాజ్నాథ్ సింగ్, తనపై నమ్మకం ఉంచిన పార్లమెంటరీ పార్టీకి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్షుడి బాధ్యతలు స్వీకరించిన అనంతరం నబీన్ మాట్లాడుతూ, పార్టీని మరింత పటిష్టం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తనకు కీలక బాధ్యతలు అప్పగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జేపీ నడ్డా, అమిత్షా, రాజ్నాథ్ సింగ్, తనపై నమ్మకం ఉంచిన పార్లమెంటరీ పార్టీకి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యకర్తలను కలుపుకొంటూ వెళ్తానని, పూర్తి శక్తిసామర్థ్యాలతో సంస్థను మరింత పటిష్టం చేస్తానని, అద్భుతమైన ఫలితాల దిశగా పార్టీని నడిపించేందుకు కట్టుబడి ఉన్నానని నబీన్ చెప్పారు. సేవ, సంస్థ, అంకితభావం అనే మార్గంలో కలిసికట్టుగా ముందుకు వెళ్లి 'అభివృద్ధి భారత్' సాధించగలమనే నమ్మకం తనకు ఉందని అన్నారు.

#### ప్రధాని మోదీపై ప్రశంసలు

జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా.. ప్రధాని మోదీపై ప్రశంసల జల్లులు కురిపించారు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ నిరంతరంగా దేశం కోసం పాటుపడుతున్న తీరును సాధారణ కార్యకర్తలమైన తాము గమనిస్తూనే ఉన్నామన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'అది నేను నేషనల్ జనరల్ సెక్రటరీగా ఉన్న సమయం. అప్పుడు మీరు(ప్రధాని మోదీ) సభావన మిషన్ ప్రోగ్రామ్ సందర్భంగా ప్రతీ ఒక్కరి కష్టాలను అడిగి తెలుసుకోవటం చూశాను. ఆ ప్రోగ్రామ్ తర్వాత మేము మీ గ్రీన్ రూములో మిమ్మల్ని కలిశాము. గుజరాత్ నుంచి చాలా మంది ఆ ప్రోగ్రామ్కు ఎందుకు వస్తున్నారో భావోద్వేగపూరితంగా మీరు మాకు వివరించారు. ప్రజల ఎమోషన్స్తో కనెక్ట్ అయ్యే వారే గొప్ప నాయకులు అవుతారని నాకు అప్పుడు అర్థమయింది' అని చెప్పారు.

#### ప్రతిపక్షాలపై ఘాటు విమర్శలు

నితిన్ నబీన్ సిన్హా ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమిళనాడు ప్రభుత్వం తిరుప్పరన్కుండ్రం కొండపై కార్తీగై దీపం పండుగ జరగకుండా ఆపడాన్ని ఆయన తప్పుబట్టారు. సోమనాథ్, రామ సేతు, ఇతర చిహ్నాల గురించి మాట్లాడితే ప్రతిపక్ష పార్టీలు అసహనానికి గురవుతాయన్నారు. ఈ సందర్భంగా నితిన్ నబీన్ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమిళనాడు ప్రభుత్వం తిరుప్పరన్కుండ్రం కొండపై కార్తీగై దీపం పండుగ జరగకుండా ఆపడాన్ని ఆయన తప్పుబట్టారు. సోమనాథ్, రామ సేతు, ఇతర చిహ్నాల గురించి మాట్లాడితే ప్రతి పక్ష పార్టీలు అసహనానికి గురవుతాయని అన్నారు. రామ సేతు లేదు అనే వారికి, కార్తీగై దీపం పండుగను అడ్డుకునే వారికి భారత రాజకీయాల్లో చోటులేదని పేర్కొన్నారు.

#### నితిన్ నబీన్కు జడ్ కేటగిరీ సెక్యూరిటీ

బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్కు కేంద్ర ప్రభుత్వం జడ్ కేటగిరీ భద్రత కల్పించింది. దీంతో ఆయన పాల్గొనే అన్ని అధికారిక కార్యక్రమాల్లో సీఆర్పీఎఫ్ సిబ్బంది ఆయనకు పహారాగా ఉంటారు. బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ నబీన్కు కేంద్ర ప్రభుత్వం జడ్ కేటగిరీ భద్రత కల్పించింది. దీంతో ఇకపై ఆయనకు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కమాండోలు రక్షణ కవచంగా ఉంటారు. నితిన్ నబీన్కు భద్రత కల్పించాలని కొద్దివారాల క్రితం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసినట్టు అధికారులు తెలిపారు. ఆ ప్రకారం ఆయన దేశవ్యాప్తంగా పర్యటించేటప్పుడు, బహిరంగ సభల్లో పాల్గొనేటప్పుడు, ఆయన నివాసం వద్ద సీఆర్పీఎఫ్ సిబ్బంది 24 గంటలూ పహారాగా ఉంటారు.

#### ఎమ్మెల్యేగా ఐదుసార్లు ఎంపిక

ఐదుసార్లు బీజేపీ ఎమ్మెల్యేగా ఎన్నికైన 45 ఏళ్ల నితిన్ నబీన్.. ఆ పదవిని స్వీక రించిన అతిపిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించారు. ఆయన ముందు బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డాకూ జడ్ కేటగిరీ భద్రతనే కేంద్రం కేటాయిం చింది. సీఆర్పీఎఫ్ వీఐపీ సెక్యూరిటీ వింగ్ ఆయన భద్రతా ఏర్పాట్లు చూసుకు నేది. వీఐపీ సెక్యూరిటీ కవర్ కింద కేంద్రం రక్షణ కల్పించే కేటగిరిల్లో అత్యు న్నత కేటగిరి జడ్-ప్లస్(ఏ ఎస్ ఎల్) కాగా.. తక్కిన కేటగిరిల్లో జడ్ ప్లస్, జడ్, వై, వై-ప్లస్, ఎక్స్ కేటగిరీలు ఉన్నాయి. కేంద్ర హోం మంత్రి అమిత్షా, గాంధీ ఫ్యామిలీ సభ్యులతో సహా 200 మంది వీఐపీలకు సీఆర్పీఎఫ్ భద్రత కల్పిస్తోంది.

#### నితిన్ నబిన్

నితిన్ నబిన్ సిన్హా (జననం 23 మే 1980) బీహార్ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు. ఆయన బీహార్ శాసనసభకు బంకిపూర్ శాసనసభ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై నితీష్ కుమార్ మంత్రివర్గంలో రాష్ట్ర రోడ్డు నిర్మాణ శాఖ మంత్రిగా పని చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు ప్రస్తుత పదవిలో అధికార కాలం 20 జనవరి 2026 నుంచి ముందు జేపీ నడ్డా భారతీయ జనతా యువ మోర్చా బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్యే ప్రస్తుత పదవిలో అధికార కాలం 2010 బంకిపూర్ నియోజకవర్గం. 2006 జనవరి 20 నుంచి -- 2010 ముందు నవీన్ కిషోర్ సిన్హా తరువాత నియోజకవర్గం పునర్విభజననియోజకవర్గం పాట్నా వెస్ట్ కు షిఫ్ట్ అయ్యారు.

#### వ్యక్తిగత వివర్యాలు

1980 మే 23 (వయసు: 45) జన్మించారు. పాట్నా, బీహార్, భారతీయ జనతా పార్టీ. తల్లిదండ్రులు నాబిన్ కిషోర్ ప్రసాద్ సిన్హా, మీరా సిన్హాజీవిత భాగస్వామి డా. దీపమాల శ్రీవాస్తవ, నితిన్ నబిన్ను 2025 డిసెంబర్ 14న భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బీజేపీ పార్లమెంటరీ బోర్డు నియమించింది.

#### ర్యాజకీయ జీవితం మార్పు

నితిన్ నబిన్ తన తండ్రి మాజీ ఎమ్మెల్యే నబిన్ కిషోర్ ప్రసాద్ మరణాంతరం 2006లో భారతీయ జనతా పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి 2006లో జరిగిన ఎన్నికల్లో పాట్నా వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. ఆయన ఆ తరువాత బంకిపూర్ అసెంబ్లీ నుండి పోటీ చేసి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నితిన్ నబిన్ నాల్గొవసారి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత నితీష్ కుమార్ మంత్రివర్గంలో 9 ఫిబ్రవరి 2021 నుండి 9 ఆగష్టు 2022 వరకు రాష్ట్ర రోడ్డు నిర్మాణ శాఖ మంత్రిగా పని చేశారు.

విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో 9391618181.

### నిలువెల్లా జాతీయ భావం



భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షునిగా ఎన్నికైన నితిన్ నబీన్కు నిలువెల్లా జాతీయవాదం కనిపిస్తోంది. భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి ఆయన పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. భారత్ మాతాకీ జై అంటూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన ఆయన.. 'ముందుగా మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఒక సాధారణ కార్యకర్తనైన నన్ను పార్టీలోనే అత్యంత ఉన్నతమైన పదవికి చేరేలా చేశారు. నేను మీకు



### నితిన్ నబీన్ కు అభినందనల వెల్లువ



భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యనిర్వాహక ఉధ్యక్షుడు గా నితిన్ నబీన్ పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారంనాడు అధికారికంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం పలువురు భారతీయ జనతా పార్టీ జాతీయ నేతలు అభినందనలు తెలిపారు. పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్షా, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా తదితర పార్టీ ప్రముఖులు ఈ సందర్భంగా హాజరయ్యారు. నితిన్ నబీన్ను సన్మానించారు. దీనికి ముందు ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద నబీన్కు ముఖ్యమంత్రి రేఖాగుప్తా, పలువురు పార్టీ నేతలు సాదర స్వాగతం పలికారు.

# సైనా నెహ్వాల్ రిటైర్మెంట్ ధృవీకరణ



ఒలింపిక్ పతకం సాధించిన తొలి భారతీయ షట్లర్ సైనా నెహ్వాల్, గత రెండు సంవత్సరాలుగా క్రీడకు దూరంగా ఉన్న తర్వాత తన పదవీ విరమణను ధృవీకరించింది. సైనా బ్యాడ్మింటన్ నుండి తన పదవీ విరమణను అధికారికంగా ఎప్పుడూ ప్రకటించలేదు, కానీ ఇప్పుడు ఆమె ఒక పాడ్కాస్ట్లో ఈ విషయంపై మాట్లాడుతూ, పోటీ స్థాయిలో ఆడటానికి అవసరమైన శారీరక శ్రమను తన శరీరం ఇకపై తట్టుకోలేదని చెప్పింది.సుభోజిత్ ఘోష్ హోస్ట్ చేసిన ఒక పాడ్కాస్ట్లో సోమవారం సైనా నెహ్వాల్ తన పదవీ విరమణను ధృవీకరించింది."నేను రెండేళ్ల క్రితమే ఆడటం మానేశాను. నేను నా సొంత నిబంధనల ప్రకారమే ఈ క్రీడలోకి ప్రవేశించాను మరియు నా సొంత నిబంధనల ప్రకారమే నిష్క్రమించానని నేను భావించాను, కాబట్టి దానిని ప్రకటించాల్సిన అవసరం లేదు," అని ఆమె చెప్పింది."మీ మోకాలులు పూర్తిగా క్షీణించిపోయింది, మీకు ఆర్థరైటిస్ ఉంది... నేను వారితో, 'ఇకపై నేను బహుశా ఇది చేయలేను, ఇది కష్టం. ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉండటానికి మీరు ఎనిమిది నుండి తొమ్మిది గంటలు శిక్షణ పొందుతారు. ఇప్పుడు నా మోకాలు ఒకటి రెండు గంటల్లోనే సహకరించడం మానేస్తోంది. అది వాచిపోతోంది, ఆ తర్వాత ముందుకు సాగడం చాలా కష్టంగా మారింది. అందుకే ఇది చాలు అని నేను అనుకున్నాను. నేను ఇకపై దీనిని కొనసాగించలేను," అని ఆమె వెల్లడించింది. హిసార్లో జన్మించిన ఈ షట్లర్ 2008లో జూనియర్ ప్రపంచ ఛాంపియన్గా నిలిచి, బీజింగ్ ఒలింపిక్స్లో క్వార్టర్-ఫైనల్కు చేరుకున్న తర్వాత అంతర్జాతీయ స్థాయిలో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఒక సంవత్సరం తర్వాత బీడబ్ల్యూఎఫ్ సూపర్ సిరీస్ టైటిల్ గెలుచుకున్న మొదటి భారతీయురాలిగా నిలిచింది మరియు 2010 కామన్వెల్త్ క్రీడలలో బంగారు పతకం సాధించింది.2012 క్రీడలలో, ఆమె మహిళల సింగిల్స్లో కాంస్య పతకం సాధించి, బ్యాడ్మింటన్లో ఒలింపిక్ పతకం గెలుచుకున్న మొదటి భారతీయురాలిగా నిలిచింది. 2015లో, సింగిల్స్ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్స్లో ప్రపంచ నంబర్ 1 స్థానానికి చేరుకున్న మొదటి భారతీయ మహిళగా నిలిచింది. అదే సంవత్సరం బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్షిప్లో రజత పతకాన్ని కూడా గెలుచుకుంది.ఆమె 2017 ప్రపంచ ఛాంపియన్షిప్లో కాంస్య పతకాన్ని మరియు 2018 కామన్వెల్త్ క్రీడలలో బంగారు పతకాన్ని కూడా గెలుచుకుంది. సైనా పద్మ భూషణ్, పద్మశ్రీ, ఖేల్ రత్న మరియు అర్జున అవార్డులతో కూడా సత్కరించబడింది.



## ఐసీసీకి బంగ్లాదేశ్ హెచ్చరిక



బంగ్లాదేశ్ క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)కి గట్టి హెచ్చరిక జారీ చేశారు, భారతదేశంలో టీ20 ప్రపంచ కప్ మ్యాచ్లు ఆడాలనే అంశంపై క్రీడా పాలక మండలి నుండి ఎటువంటి ఒత్తిడిని తాము అంగీకరించబోమని చెప్పారు.మార్క్యూ టోర్నమెంట్ ఫిబ్రవరి 7 నుండి మార్చి 8, 2026 వరకు జరగనుంది. భద్రతా కారణాలను చూపుతూ బంగ్లాదేశ్ తమ ప్రపంచ కప్ మ్యాచ్లను భారతదేశంలో ఆడటానికి నిరాకరించింది. ఐసీసీ విడుదల చేసిన టోర్నమెంట్ షెడ్యూల్లో, బంగ్లాదేశ్ తమ మ్యాచ్లను కోల్కతా మరియు ముంబైలలో ఆడుతుంది.ఐసీసీ ఏదైనా ఒత్తిడి తెచ్చినా దేశం తలవంచదని నజ్రుల్ విలేకరుల సమావేశంలో అన్నారు.మా స్థానంలో స్కాట్లాండ్ చేర్చినట్లు మేము ఏమీ వినలేదు. ఐసీసీ ఒత్తిడి తెచ్చినా లేదా భారత క్రికెట్ బోర్డు (బీసీసీఐ) తలొగ్గినా, ఏవైనా అసమంజసమైన షరతులు విధించినా, లేదా మాపై ఒత్తిడి తెచ్చినా, మేము ఆ షరతులను అంగీకరించము, "అని ఆయన వ్యాఖ్యానించారు.భారతదేశంలో ఆడకూడదనే తమ వైఖరిని బీసీబీ కొనసాగించింది. శ్రీలంకకు వేదికల మార్పు లేదా గ్రూపుల పునర్వ్యవస్థీకరణను వారు అధికారికంగా కోరింది. అయితే, బీసీబీ చేసిన ఏవైనా అభ్యర్థనలను అంగీకరించడానికి ఐసీసీ ఇష్టపడటం లేదు. సంక్షోభం ఈవెంట్కు అంతరాయం కలిగించకుండా ఉండటానికి వారు ఒక పరిష్కారాన్ని కనుగొనడానికి ప్రయత్నించారు.గ్రూప్ సిలో బంగ్లాదేశ్ ఇంగ్లాండ్, వెస్టిండీస్, ఇటలీ మరియు నేపాల్తో కలిసి ఉంది. బంగ్లాదేశ్ మార్క్యూ ఈవెంట్ నుండి వైదొలిగితే టోర్నమెంట్ నుండి వైదొలుగుతామని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కూడా చెప్పినట్లు నివేదికలు వచ్చాయి.భారతదేశంలో బంగ్లాదేశ్ పాల్గొనడం చుట్టూ ఉన్న మొత్తం సమస్య బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్ను ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఫ్రాంచైజ్ కోల్కతా నైట్ రైడర్స్ (కెకెఆర్) విడుదల చేయడంతో ఉద్భవించింది. బీసీసీఐ ఆదేశాల మేరకు వారు పేసర్ను విడుదల చేశారు మరియు బంగ్లాదేశ్ ఒక వైఖరి తీసుకుంది. ప్రతీకారంగా వారు భారతదేశంలో ఆడరు.

## బెక్హామ్ కుటుంబంలో చీలిక



ఇంగ్లండ్ ఫుట్బాల్ దిగ్గజం డేవిడ్ బెక్హామ్ దంపతులపై వారి కుమారుడు బ్రూక్లిన్ బెక్హామ్ సంచలన ఆరోపణలు చేశాడు. ముఖ్యంగా తల్లి విక్టోరియా బెక్హామ్ గురించి అతడు చేసిన వ్యాఖ్యలు అభిమానులను షాక్కు గురి చేస్తున్నాయి. బ్రూక్లిన్ పెళ్లి సమయంలో అతడికి తల్లిదండ్రులతో తలెత్తిన విభేదాలు ముదిరిపాకాన పడ్డాయి. కుటుంబంతో కలిసే ప్రసక్తే లేదు ఈ క్రమంలోనే భార్య, అమెరికన్ నటి నికోలా పెల్ట్జ్తో కలిసి అమెరికాకు వెళ్లిపోయిన బ్రూక్లిన్ అక్కడే నివసిస్తున్నాడు. తల్లిదండ్రులు, కుటుంబంతో సంబంధాలు పూర్తిగా తెంచుకునేందుకు సిద్ధమైనట్లు తాజాగా అతడు పునరుద్ఘాటించాడు. ఇందుకు సంబంధించి ఇన్స్టాగ్రామ్ వేదికగా సుదీర్ఘ పోస్టులు పెడుతూ సంచలన ఆరోపణలు దిగాడు."చాలా ఏళ్లుగా నేను నిశ్శబ్దంగా ఉన్నాను. ఈ విషయం బయటి ప్రపంచానికి తెలియకుండా జాగ్రత్త పడ్డాను. దురదృష్టవశాత్తూ నా తల్లిదండ్రులు, వారి టీమ్ పదే పదే నన్ను వినిగిస్తూ పబ్లిక్గా మాట్లాడేలా చేశారు. నా గురించి వస్తున్న అబద్ధాలకు సమాధానంగా... ఇప్పటికైనా నిజం చెప్పాలని నిర్ణయించుకున్నాను.ఇకపై నా కుటుంబంతో తిరిగి కలిసేందుకు ఎంతమాత్రం సిద్ధంగా లేను. ఇతరుల నియంత్రణ, ఆధీనంలో బతకడం నాకు ఇష్టం లేదు. జీవితంలో తొలిసారి నాకోసం నేను నిలబడ్డాను. ఇప్పటి వరకు నా జీవితాన్ని నా తల్లిదండ్రులే కంట్రోల్ చేశారు. మీడియాలో నా గురించి ఏదేదో రాసేలా చేశారు.

మరీ హద్దులు దాటి..

ఇటీవలి కాలంలో వాళ్లు సోషల్ మీడియాలో మరీ హద్దులు దాటి.. నాపై ప్రేమ ఉన్నట్లుగా.. తమను తాము అమాయకులుగా చిత్రీకరించుకునే ప్రయత్నం చేశారు. సమాజంలో వారి ప్రతిష్ఠ కోసమే ఇదంతా చేశారు. అయినా నిజం ఎప్పటికీ దాగదు.పెళ్లికి ముందు నుంచే నికోలాతో నా బంధాన్ని తెంచాలని నా తల్లిదండ్రులు గట్టిగా ప్రయత్నించారు. ఇప్పటికీ అదే కొనసాగిస్తున్నారు. పెళ్లికి కొన్ని గంటల ముందు మా అమ్మ దావాలనే నికోలా వెడ్డింగ్ గౌను రెడీ కాకుండా చేసింది. అత్తగారు డిజైన్ చేసిన డ్రెస్ వేసుకోవాలని నికోలా ఎంతగానో ఆశపడింది.

'అంచం' ఇచ్చి : కానీ మా అమ్మ ఆమె ఆశలపై నీళ్లు చల్లింది. అప్పటికప్పుడు తను ఏదో ఒక డ్రెస్ వేసుకోవాల్సి వచ్చింది. పెళ్లికి కొన్ని వారాల ముందు నాకు 'లంచం' ఇచ్చి నా హక్కులను రాయించుకోవాలని నా తల్లిదండ్రులు ప్లాన్ చేశారు. తద్వారా నా భార్య, భవిష్యత్తులో పుట్టబోయే పిల్లలను కంట్రోల్ చేయవచ్చనేది వారి ఆలోచన.కానీ నేను వినలేదు. అప్పటి నుంచి నా పట్ల వారి వైఖరి మారిపోయింది. నా పెళ్లికి ప్రణాళికలు రచిస్తున్న సమయంలో మా అమ్మ నన్ను .. 'ఈవిల్' అన్నది. నికోలా, నేను మా నానమ్మలను మాతో పాటు కూర్చోబెట్టుకుంటామని చెప్పడమే ఇందుకు కారణం.వివాహానికి కొన్ని గంటల ముందు నా కుటుంబం నా దగ్గరికి వచ్చి.. 'నికోలా మన రక్తం కాదు. మన కుటుంబం కాదు.

# క్లార్క్కు టీ20 జట్టులో అవకాశం

భారత్తో జరగనున్న ఐదు మ్యాచ్ల సిరీస్లోని మొదటి మూడు మ్యాచ్ల కోసం న్యూజిలాండ్ తమ టీ20 జట్టులో మీడియం పేసర్ క్రిస్టియన్ క్లార్క్ను చేర్చింది. ఈ సిరీస్ జనవరి 20న నాగ్పూర్లో జరిగే తొలి మ్యాచ్తో ప్రారంభమవుతుంది.కుడిచేతి మీడియం పేసర్ అయిన క్లార్క్, భారత్తో జరిగిన వన్డే సిరీస్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, విరాట్ కోహ్లీని రెండుసార్లు అవుట్ చేశాడు. మూడు మ్యాచ్ల సిరీస్లో ఏడు వికెట్లు తీసి, అత్యధిక వికెట్లు తీసిన బౌలర్గా నిలిచాడు.స్పిన్నర్ మైఖేల్ బ్రేస్వెల్ మరియు పేసర్ ఆడమ్ మిల్నే గాయాల కారణంగా జట్టులో అనిశ్చితి నెలకొనడంతో, క్లార్క్ను ప్రత్యామ్నాయంగా జట్టులోకి తీసుకున్నారు."బ్రేస్వెల్కు రాబోయే రోజుల్లో చికిత్స అందించి, అతని పరిస్థితిని పర్యవేక్షిస్తారు. ఆ తర్వాతే పర్యటనలో అతని భాగస్వామ్యంపై తుది నిర్ణయం తీసుకుంటారు. మిల్నే గాయం తీవ్రతను అంచనా వేసి, చికిత్స విధానాన్ని నిర్ణయించడానికి ప్రస్తుతం అతనికి పరీక్షలు నిర్వహిస్తున్నారు," అని న్యూజిలాండ్ క్రికెట్ తమ ప్రకటనలో పేర్కొంది."ఈ సిరీస్లోని మొదటి మూడు మ్యాచ్లకు మా వద్ద తగినంత మంది పేస్ బౌలింగ్ ఎంపికలు ఉండేలా చూసుకోవాలనుకుంటున్నాము. ఆ తర్వాతే పర్యటనలో అతని భాగస్వామ్యంపై తుది నిర్ణయం తీసుకుంటారు," అని న్యూజిలాండ్ క్రికెట్ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది.బ్రేస్వెల్ మరియు మిల్నే గాయాలు 34 ఏళ్ల స్పిన్నర్ బ్రేస్వెల్, ఇండోర్లో భారత్తో జరిగిన మూడవ మరియు చివరి వన్డేలో ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు అతని ఎడమ కాలి పిక్కకు స్వల్ప గాయమైంది. అలాగే, వేగవంతమైన పేసర్ ఆడమ్ మిల్నే ఆదివారం నాడు SA20లో సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ తరఫున ఆడుతున్నప్పుడు ఎడమ కాలి కండరానికి గాయపడ్డాడు."బ్రేస్వెల్కు రాబోయే రోజుల్లో చికిత్స అందించి, అతని పరిస్థితిని పర్యవేక్షిస్తారు. ఆ తర్వాతే పర్యటనలో అతని భాగస్వామ్యంపై తుది నిర్ణయం తీసుకుంటారు. మిల్నే గాయం తీవ్రతను అంచనా వేసి, చికిత్స విధానాన్ని నిర్ణయించడానికి ప్రస్తుతం అతనికి పరీక్షలు నిర్వహిస్తున్నారు," అని న్యూజిలాండ్ క్రికెట్ తమ ప్రకటనలో పేర్కొంది."ఈ సిరీస్లోని మొదటి మూడు మ్యాచ్లకు మా వద్ద తగినంత మంది పేస్ బౌలింగ్ ఎంపికలు ఉండేలా చూసుకోవాలనుకుంటున్నాము. క్రిస్టియన్కు తన తొలి భారత పర్యటనలో జట్టుతో మరికొంత కాలం పాటు ఉండేందుకు ఇది ఒక గొప్ప అవకాశం.బ్రేస్వెల్ టీ20లలో 35 వికెట్లు తీయడంతో పాటు, బ్యాటింగ్లో రెండు అర్ధ సెంచరీలు చేశాడు. మిల్నే న్యూజిలాండ్ బౌలింగ్ యూనిట్లో కీలక సభ్యుడిగా ఉన్నాడు. అతను ఈ పొట్టి ఫార్మాట్లో 17.8 స్ట్రైక్ రేట్తో 65 వికెట్లు పడగొట్టాడు. మొదటి మూడు టీ20ల కోసం న్యూజిలాండ్ జట్టు మిచెల్ శాంట్నర్ (కెప్టెన్), ఫిన్ అలెన్, మైఖేల్ బ్రేస్వెల్, మార్క్ చాప్మన్, క్రిస్టియన్ క్లార్క్, డెవాన్ కాన్వే, లాకీ ఫెర్గూసన్, జాక్ ఫౌల్క్స్, మ్యాట్ హెన్రీ, కైల్ జేమీసన్, బెవన్ జాకబ్స్, డారిల్ మిచెల్, ఆడమ్ మిల్నే, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, టిమ్ సీఫెర్ట్, ఇష్ సోధి, విల్ యంగ్.



# ఖేలో ఇండియా వింటర్ గేమ్స్కు ఆతిథ్యం

- సామర్థ్యాన్ని ప్రదర్శించిన లడఖ్
- అభినందనలు తెలిపిన క్రీడా శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా
- లేహ్ విభాగాన్ని ప్రారంభించిన కేంద్రపాలిత ప్రాంతం లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కవిందర్ గుప్తా





లేహ్ (లడఖ్), జనవరి 20: ఆరవ ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ ఇక్కడ నవాంగ్ దోర్జే స్టోబ్డాన్ స్టేడియంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. స్కేటింగ్ మరియు హాకీ వంటి ఐస్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చే ఈ వింటర్ గేమ్స్ యొక్క లడఖ్ దశ జనవరి 26న ముగుస్తుంది. కేంద్రపాలిత ప్రాంతం లడఖ్ వరుసగా ఐదవసారి ఆతిథ్యం ఇవ్వడం ఇది మూడవసారి. ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ స్కీ విభాగం ఈ సంవత్సరం చివరలో జమ్మూ కాశ్మీర్లోని గుల్మార్గ్లో జరుగుతుంది.సాంప్రదాయ సంగీతం మరియు నృత్యాలు, అలాగే ఆర్మీ మరియు యూటీ లడఖ్ మధ్య ప్రదర్శన ఐస్ హాకీ మ్యాచ్తో కూడిన రంగుల ప్రారంభోత్సవంలో, లడఖ్ గౌరవనీయ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ కవిందర్ గుప్తా ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ 2026ను ప్రారంభించారు. ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ 2026 యొక్క మొదటి దశను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో కేంద్రపాలిత ప్రాంతం లడఖ్ యొక్క యువజన సేవలు మరియు క్రీడల విభాగం నిర్వహిస్తుంది. ఈ క్రీడల నిర్వహణకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాన్ని ఐస్ క్రీడలను నియంత్రించే జాతీయ క్రీడా ప్రోత్సాహక సంస్థలు/ఫెడరేషన్లు అందిస్తాయి. లడఖ్కు పంపిన సందేశంలో, కేంద్ర యువజన వ్యవహారాలు & వ్యవహారాల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఇలా అన్నారు: "ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ మరోసారి విజయవంతంగా నిర్వహించినందుకు మరియు భారతదేశ యొక్క శీతాకాల క్రీడల భవిష్యత్తు హిమాలయాల నుండి బాధ్యతాయుతంగా నిర్మించబడుతుందని విశ్వాసం మరియు సామర్థ్యంతో ప్రదర్శించినందుకు లడఖ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని నేను అభినందిస్తున్నాను. గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో, లడఖ్ దృష్టి కేంద్రీకృత విధానం, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు స్థానిక నిబద్ధత ఏమి సాధించగలదో దానికి చిహ్నంగా ఉద్భవించింది. ఈ క్రీడలను నిర్వహించిన విధానం శీతాకాలపు క్రీడలు ఇప్పుడు భారతదేశ పోటీ క్రీడా చట్రంలో అంతర్భాగమని మరియు తీవ్రత, స్థాయి మరియు దీర్ఘకాలిక ఉద్దేశ్యంతో కొనసాగించబడతాయని స్పష్టమైన జాతీయ సంకేతాన్ని పంపుతుంది." "ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ 2026 ఉద్దేశపూర్వకంగా రెండు-అంచుల పోటీగా రూపొందించబడింది, లేహ్లో మంచు క్రీడలు మరియు ఫిబ్రవరిలో జమ్మూ & కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోని గుల్మార్గ్లో మంచు ఈవెంట్లు అథ్లెట్లకు లోతు, కొనసాగింపు మరియు అధిక-నాణ్యత పోటీ బహిర్గతం కోసం రూపొందించబడ్డాయి. ఈ నిర్మాణం అథ్లెట్లు అంతర్జాతీయ శీతాకాల క్రీడా ప్రమాణాలకు దగ్గరగా ఉన్న విభిన్న భూభాగాలు మరియు పరిస్థితులలో తమను తాము పరీక్షించుకోవడానికి అనుమతిస్తుంది. భారతదేశం అప్పుడప్పుడు పాల్గొనడాన్ని దాటి రాబోయే సంవత్సరాల్లో శీతాకాల ఒలింపిక్ విభాగాలలో విశ్వసనీయత, స్థిరత్వం మరియు పోటీతత్వాన్ని స్థిరంగా నిర్మించాలంటే ఇటువంటి నిరంతర దేశీయ పోటీ అవసరం" అని డాక్టర్ మాండవియా అన్నారు.



# కోస్టౌలాస్ లేట్ ఈక్వలైజర్

సోమవారం బోర్న్మౌత్లో జరిగిన మ్యాచ్లో మార్కస్ టావెర్నియర్ వివాదాస్పద పెనాల్టీ నుండి బ్రైటన్ బయటపడటంతో చరలంపోస్ కోస్టౌలాస్ అద్భుతమైన లేట్ ఈక్వలైజర్ కొట్టాడు. అమెక్స్ స్టేడియంలో జరిగిన మ్యాచ్లో బోర్న్మౌత్ టావెర్నియర్ సందేహాస్పదమైన మొదటి అర్ధభాగం గోల్ను సాధించడంతో, కోస్టౌలాస్ అద్భుతమైన ఓవర్హెడ్ కిక్తో గోల్ చేశాడు. బ్రైటన్ కీపర్ బార్ట్ వెర్బ్రుగెన్ సవాలుతో రిఫరీ పాల్ టియర్నీ ఆమైన్ అడ్లీని డైవింగ్ కోసం బుక్ చేయాలనే తన నిర్ణయాన్ని రద్దు చేసినప్పుడు బోర్న్మౌత్ సౌత్-కోస్ట్ డెర్బీలో ఆధిక్యంలోకి వెళ్లారు. వాటా అధికారి జారెడ్ గిల్లెట్ టియర్నీకి పిచ్-సైడ్ మానిటర్ను సంప్రదించమని చెప్పారు మరియు రిఫరీ పసుపు కార్డును రద్దు చేయడానికి అంగీకరించారు, టావెర్నియర్ దానిని మార్చిన స్పాట్-కిక్కు ఇచ్చారు. కానీ బోర్న్మౌత్ అన్ని పోటీలలో 10 మ్యాచ్లలో రోడ్డుపై వారి మొదటి విజయాన్ని ముగిస్తున్న సమయంలో, గ్రీకు టీనేజర్ కోస్టౌలాస్ జూలైలో ఒలింపియాకోస్ నుండి సంతకం చేసిన తర్వాత తన రెండవ గోల్తో రక్షించాడు.బోర్న్మౌత్ ఇప్పుడు రెండవ అర్ధభాగంలోని చివరి 15 నిమిషాల్లో 12 గోల్స్ చేసింది -- ఈ సీజన్లో ప్రీమియర్ లీగ్లో ఏ జట్టు కూడా ఇంతకు మించి గోల్స్ చేయలేదు.కోస్టౌలాస్ నాటకీయ సమతౌల్యం బ్రైటన్ను బోర్న్మౌత్ కంటే మూడు పాయింట్ల ఆధిక్యంలో ఉంచింది."రిఫరీలతో మాట్లాడటం కష్టం. వారికి ఎల్లప్పుడూ వారి స్వంత అభిప్రాయం ఉంటుంది" అని బ్రైటన్ బాస్ ఫాబియన్ హర్జెలర్ పెనాల్టీ గురించి చెప్పాడు."ఒక టచ్ మరియు కొన్ని సంపర్కం, మరియు సీజన్ ప్రారంభానికి ముందు రిఫరీలు మాకు చెప్పినది అదే. మరియు కొన్ని క్షణాల్లో వారు అలా చేయరు, అది నిజం, మరియు మేము అంగీకరించాలి."బోర్న్మౌత్ మేనేజర్ అండోని ఇరోలా ఇలా అన్నారు: "చివరికి, సీజన్లో ప్రతిదీ మాకు వ్యతిరేకంగా ఉన్న క్షణంలో మేము ఉన్నాము. మీకు అవసరమైన ఈ చిన్న అదృష్టం మా వద్ద లేదు."వారు అద్భుతమైన గోల్, ఓవర్ హెడ్ కిక్, టాప్ కార్నర్ సాధించారు మరియు మీరు ఒక పాయింట్తో ముగించారు."అది చాలా నిరాశపరిచే ఎందుకంటే ఆటగాళ్లు అద్భుతమైన ప్రయత్నం చేశారు. వారు చివర్లో చనిపోయారు."32వ నిమిషంలో బోర్న్మౌత్ వివాదాస్పద రీతిలో ఆధిక్యంలోకి వెళ్లింది.పెనాల్టీ ప్రాంతంలో వెర్బ్రుగెన్ తన పాదాల వద్ద పరిగెత్తడంతో అడ్లీ మొదట డైవింగ్కు పాల్పడ్డాడు.అయితే, టియర్నీని పిచ్-సైడ్ మానిటర్కు తనిఖీ చేయమని చెప్పగా, రిఫరీ పసుపు కార్డును రద్దు చేశాడు, వెర్బ్రుగెన్ కాలు నుండి అడ్లీ తొడపై ఉన్న కాంటాక్ట్ను బోర్న్మౌత్ స్పాట్-కిక్ ఇచ్చాడు.ఫ్యూరియస్ బ్రైటన్ అభిమానులు టియర్నీ వద్ద "నువ్వు రిఫరీకి సరిపోవు" అని నినాదాలు చేశారు, కానీ టావెర్నియర్ వెర్బ్రుగెన్ను దాటి పెనాల్టీని డ్రిల్ చేస్తూ వరుసగా పట్టించుకోలేదు.బ్రైటన్ వింగర్ కౌరు మిటోమా తన 100వ ప్రీమియర్ లీగ్ ప్రదర్శనలో ఉన్నాడు, మాయా యోషిదా మరియు షింజి ఒకాజాకి తర్వాత ఈ మైలురాయిని చేరుకున్న మూడవ జపనీస్ ఆటగాడు.28 ఏళ్ల ఈ గోల్ బ్రైటన్ చివరి లీగ్ గేమ్లో మాంచెస్టర్ సిటీపై డ్రాగా ముగిసింది మరియు రెండవ అర్ధభాగం ప్రారంభంలో మెరిసిన కర్లర్తో అతడు దగ్గరగా వెళ్ళాడు.బ్రైటన్ డిఫెండర్ లూయిస్ దంక్ హెడ్డింగ్ వృధాగా వెళ్ళే ముందు యూంకుబా మింటె డ్జ్జూ జోర్డ్ పెట్రోవిక్ బాగా సేవ్ చేశాడు. కానీ హర్జెలర్ జట్టు ఆటలో మొదటి నిమిషంలోనే గోల్ సాధించి ఈక్వలైజర్ను సాధించింది.జాన్ పాల్ వాన్ హెక్కే కొట్టిన నాక్డౌన్ కోస్టౌలాస్ను చేరుకుంది మరియు 19 ఏళ్ల స్ట్రైకర్ తన ఛాతీని తాకిన తర్వాత 10 గజాల దూరం నుండి పెట్రోవిక్ను దాటి అద్భుతమైన సైకిల్ కిక్కు అందించాడు.

సూర్య www.suryaa.com
సినిమా

# వాట్ నెక్స్ట్ మహేష్ ?

కొంతకాలంగా టాలీవుడ్ స్టార్ హీరోలంతా స్టోరీల పరంగా సెలక్టివ్ గా ఉంటున్నారు. ఏ కథకు తొందరపడి కమిట్ అవ్వడం లేదు. పాన్ ఇండియా మార్కెట్ ను దృష్టిలో పెట్టుకుని చేయాల్సిన సినిమాలు కావడంతో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. 'ఆర్ ఆర్ ఆర్' తర్వాత యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఇలాంటి గందరగోళంలోనే పడ్డాడు. కొరటాల శివ వినిపించిన 'దేవర' కథ విషయంలో నిర్ణయం ఎటూ తేల్చుకోలేకపోయాడు. ఈ కారణంగా చాలా సమయం వృద్దాగా పోయింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మాత్రం అదే సమయంలో శంకర్ తో 'గేమ్ ఛేంజర్' కమిట్ అయ్యారు. శంకర్ కావడంతో చరణ్ బ్లైండ్‌గా వెళ్లిపోయాడు. కానీ 'గేమ్ ఛేంజర్' కూడా అంచనాలు అందు కోవడంలో ఘోరంగా విఫలమైంది. అప్పటి నుంచి చరణ్ కూడా అలెర్ట్ అయ్యాడు. హిట్ ఇచ్చిన డైరెక్టర్ తోనే ముందుకెళ్లే ప్రణాళికతో కనిపిస్తు న్నాడు. వీళ్లిద్దరితో పొల్చితే సూపర్ స్టార్ మహేష్ ఇంకెంత కేర్ ఫుల్ గా ఉంటాడు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. డైరెక్టర్ల విషయంలో మహేష్ ఆచి తూచి వ్యవహరిస్తాడు. సినిమాకు కమిట్ అయ్యే ముందు అతడి బ్యాక్ గ్రౌండ్ అంతా చెక్ చేస్తాడు. ఎన్ని హిట్లు ఉన్నాయి? ఎన్ని ఫ్లాప్‌లు ఉన్నాయి? చివరి సినిమా ఎలాంటి ఫలితం సాధించింది? బాక్సాఫీస్ వద్ద దాని స్టామినా ఎంత? ఇలా లక్ష ప్రశ్నలన్నింటి తాను అనుకున్న విధంగా సమాధానం వస్తేనే కమిట్ అవుతాడు. లేదంటే నిర్మొహమాటంగా నో చెప్పేస్తాడు. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో 'వారణాసి' షూటింగ్ లో మహేష్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేప థ్యంలో మహేష్ తదుపరి సినిమా చర్చ నెట్టింట మొదలైంది. ఏ డైరెక్టర్ తో సినిమా చేస్తాడు? ఎలాంటి కథను ఎంచుకుంటాడు? అనే డిస్కషన్ జరుగు తోంది. ఈ చర్చ మహేష్ దృష్టికి వెళ్లిందిట. ఈ నేపథ్యంలో మహేష్ సన్నిహితుడు ఒకరు వాట్ నెక్స్ట్ అని క్వశ్చన్ చేసారుట. అందుకు మహేష్ సమాధానంగా బ్లాంక్ ఫేస్ పెట్టారుట.



# స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్



పూరి జగన్నాథ్, పవర్ హౌస్ పెర్ఫార్మర్ విజయ్ సేతుపతి మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా మూవీ స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్ ఫస్ట్ లుక్ పోస్టర్ కు అద్భుతమైన స్పందన వచ్చింది. షూటింగ్ పూర్తయిన ఈ చిత్రం ఇప్పుడు పోస్ట్-ప్రొడక్షన్ దశలో ఉంది. దునియా విజయ్ కుమార్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నారు. తెలియజేస్తూ, చిత్రబృందం ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఆ పోస్టర్‌లో ఆయన రఫ్ లుక్‌లో కనిపించడం ఆకట్టుకుంది. స్లీవ్‌లెస్ గ్రీన్ వెస్ట్, బోల్డ్ పెండెంట్, బ్రౌన్ హ్యాట్‌తో ఆయన స్టైలింగ్ అదిరిపోయింది. ఆయన ఎనర్జిటిక్ ఎక్స్‌ప్రెషన్, స్ట్రీట్-స్మార్ట్, పవర్‌ఫుల్ వైబ్‌ను ఇచ్చాయి. ఈ పాత్ర ఆయన కెరీర్‌లో ఇప్పటివరకు చేయని పూర్తిగా కొత్తగా ఉండబోతోంది. ఈ సినిమాలో విజయ్ సేతుపతి సరసన సంయుక్త కథానాయికగా నటిస్తుండగా, టబు కీలక పాత్ర పోషిస్తున్నారు. బ్రహ్మాజీ, వీటీవీ గణేష్ లు హ్యూమరస్ పాత్రల్లో నటిస్తున్నారు.
అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాలలో అద్భుతమైన సంగీతాన్ని అందించిన జాతీయ అవార్డు గ్రహీత హర్షవర్ధన్ రామేశ్వర్, స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# క్రేజీ.. క్రేజీగా.. క్రేజీ కల్యాణం

నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా క్రేజీ కల్యాణం. యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. వెర్సటైల్ యాక్టర్ వీకే నరేష్ బర్త్ డే సందర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పోస్టర్ లో పర్వతాలు అనే పాత్రలో ట్రెడిషనల్ గా వీకే నరేష్ ఆకట్టుకుంటున్నారు. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్ తో సాగే చిత్రమిది. తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో క్రేజీ కల్యాణం సినిమా చిత్రీకరణ జరిపారు. సురేష్ బొబ్బిలి క్రేజీ కల్యాణం సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు.



## యూనివర్సల్‌గా ఓం శాంతి శాంతి శాంతిః



మల్టీ ట్యాలెంటెడ్ తరుణ్ భాస్కర్ లీడ్ రోల్ లో నటిస్తున్న హిలేరియస్ విలేజ్ కామెడీ ఎంటర్ టైనర్ ఓం శాంతి శాంతి శాంతిః. ఈషా రెబ్బా హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఎ.ఆర్. సజీవ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఓం శాంతి శాంతి శాంతిః జనవరి 23న వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు ఎఆర్ సజీవ్ విలేకరుల సమావేశంలో విశేషాలు పంచుకున్నారు.

మీ నేపథ్యం గురించి?

మాది వెస్ట్ గోదావరి, నిడదవోలు. డైరెక్టర్ సంకల్ప్, నందకిషోర్ దగ్గర పని చేశాను. అలాగే స్టాండ్ అఫ్ రాహుల్ సినిమాకి అసోసియేట్ గా వర్క్ చేశాను. చాలామంది దర్శకులతో రైటింగ్ టీం లో వర్క్ చేశాను. నాకు డైరెక్టర్ కావాలనే స్ఫూర్తినిచ్చింది వి. వి. వినాయక్. ఆయనది మా ఊరు పక్కనే. ఫస్ట్ టైం ఆయన్ని థియేటర్ విజిట్‌లో చూసినప్పుడు అక్కడ ఆడియన్స్ ఆయనకు ఇచ్చిన రెస్పాన్స్‌ని చూసి డైరెక్టర్ అవ్వాలనిపించింది.

ఇది ఒక రిమేక్ స్టోరీ కదా.. మీ మొదటి కథగా ఈ సినిమా చేయడానికి కారణం?

అది ప్రొడక్షన్ వైపు నుంచి వచ్చిన అవకాశం. 35 చిన్న కథ సినిమాకి డైరెక్టర్ నందకిశోర్ గారితో కలిసి పని చేశాను. ఇదే ప్రొడక్షన్ హౌస్ లో నా సొంత కథ అడిగారు. అయితే ఒక రెండు నెలల తర్వాత ఈ ప్రాజెక్టు గురించి చెప్పారు. తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా లాంటి ఒక పెద్ద టీం తో నా ఫస్ట్ సినిమా చేయడమైనది అదృష్టంగా భావిస్తున్నాను.

తెలుగు విషయానికొచ్చేసరికి ఎలాంటి మార్పులు చేర్పులు చేశారు?

ఆ కథలోని కోర్ పాయింట్‌ని తీసుకున్నాను. ఇది యూనివర్సల్‌గా అందరికీ కనెక్ట్ అయ్యే కథ. అక్కడికి ఇక్కడికి కల్చర్ విషయంలో చాలా డిఫరెన్స్ ఉంటుంది. బ్యాక్ డ్రాప్ ని గోదారి ప్రాంతానికి మార్చాము. దాదాపుగా 60% కథని మార్చాము. చివరి 30 నిమిషాలు కొత్త కథలాగే అనిపిస్తుంది.

## ప్రపంచంలో ఎత్తైన ప్రాంతంలో 'మరొక్కసారి' షూట్

ఫీల్ గుడ్ రొమాంటిక్ లవ్ ఎంటర్‌టైనర్ 'మరొక్కసారి'. నితిన్ లింగుట్ల రచన, దర్శకత్వంలో సినిమా రూపొందుతోంది. నరేష్ అగస్త్య, సంజనా సారథి హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. సీకే ఫిల్మ్ మేకర్స్ బ్యానర్‌పై బి. చంద్రకాంత్ రెడ్డి నిర్మిస్తోంది. రొటీన్ సినిమా మేకింగ్ సరిహద్దులను దాటి మరొక్కసారి మేకర్స్ ఈ సినిమాను ఛాలెంజింగ్‌గా రూపొందించారు. రిచ్ విజువల్స్ లోకేషన్స్‌లో బలమైన ఎమోషన్స్‌ను సన్నివేశాల్లో చూపించటానికి డిఫరెంట్ లొకేషన్స్‌లో సినిమాను చిత్రీకరించారు. కేరళలోని సహజ సిద్ధమైన ప్రకృతి అందాల నడుమ ఈ సినిమాను చిత్రీకరించారు. అలాగే టిబెట్ సరిహద్దుకు దగ్గరలోని అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో.. గురుడోంగ్మార్ సరస్సు వద్ద కూడా ఈ సినిమాను తెరకెక్కించారు. సముద్ర మట్టానికి సుమారు 5,430 మీటర్లు (17,800 అడుగులు) ఎత్తులో ఉన్న గురుడోంగ్మార్ సరస్సు ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో ఉన్న సరస్సులలో ఒకటి. ఈ సరస్సు వద్ద చిత్రీకరించిన మొదటి భారతీయ సినిమాగా 'మరొక్కసారి' నిలిచింది. కఠినమైన పరిస్థితుల్లో, సాయుధ దళాల ప్రత్యేక అనుమతులతో ఈ అరుదైన చిత్రీకరణ జరగడం విశేషం.
చాలా తక్కువ ఆక్సిజన్ స్థాయిలు, తీవ్రమైన చలి, పరిమిత షూటింగ్ సమయాల్లో అనుకోని వాతావరణ మార్పులు వంటి కఠిన పరిస్థితుల మధ్య షూటింగ్‌ను కంప్లీట్ చేసే సమయంలో నటీనటులు మరియు సాంకేతిక బృందం ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు.



### నారీ నారీ నడుమ మురారి' కి

## మంచి లాంగ్ రన్ ఉంటుంది



చార్మింగ్ స్టార్ శర్వా సంక్రాంతి బ్లాక్ బస్టర్ 'నారీ నారీ నడుమ మురారి'. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో ఏకే ఎంటర్?టైన్?మెంట్స్ బ్యానర్?పై అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై. లిమిటెడ్?తో కలిసి అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించారు. సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలుగా నటించారు. జనవరి 14న విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుని సంక్రాంతి విన్నర్ గా నిలిచి హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా చార్మింగ్ స్టార్ శర్వా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

కంగ్రాట్స్ శర్వా గారు.. సంక్రాంతికి బ్లాక్ బస్టర్ హిట్ కొట్టారు.. ఎలా అనిపిస్తోంది?

థాంక్యూ. చాలా హ్యాపీగా ఉంది. ప్రతి సినిమా హిట్ కొట్టాలనే కష్టపడి పని చేస్తాం. అనుకున్న రిజల్ట్ రావడం చాలా ఆనందాన్నిచ్చింది.

కొన్ని సినిమాలకి కథ విన్నప్పుడే తెలిసిపోతుంది కదా?

అన్ని సినిమాలు కథ బాగుంటేనే చేస్తాం. అయితే అన్ని కుదిరినప్పుడే అది వర్క్ అవుట్ అవుతుంది.



## డియర్ ఆస్ట్రోనాట్ ఫస్ట్ లుక్

మనస్విని భాగ్యరాజా సమర్పణలో యువన్ కృష్ణ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకం పై నిజ జీవితంలో భార్య భర్తల అయిన వరుణ్ సందేశ్, వితికా షేరు హీరో హీరోయిన్ గా కార్తీక్ భాగ్యరాజా స్వయ దర్శకత్వంలో నిర్మించబడుతున్న చిత్రం డియర్ ఆస్ట్రోనాట్. ఈ చిత్రం యొక్క మొదటి పోస్టర్ ను ఇటీవలే విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు మాట్లాడుతూ... చిన్నప్పటి నుంచి అంతరిక్షంలోకి వెళ్లాలని, నక్షత్రాల మధ్య విహరించాలని కలలు కనే ఒక మహిళ కథే డియర్ ఆస్ట్రోనాట్ చిత్రం. ఆకాశమే హద్దుగా తాను ఆస్ట్రోనాట్ అవ్వాలనే లక్ష్యాన్ని చేరుకోవడానికి ఆమె ఎదుర్కొన్న సవాళ్లు, చేసిన పోరాటమే ఈ చిత్ర కథాంశం. ఇది ఒక ఇన్స్‌పైరింగ్ కథ, చాలా కొత్తగా ఉంటుంది. వరుణ్ సందేశ్ మరియు వితికా షేరు అద్భుతంగా నటిస్తున్నారు.

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హీరోయిన్ గా తెరకెక్కిన పుష్ప2: ది రూల్ ఏ స్థాయిలో విజయవంతం అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పాన్ ఇండియా స్థాయిలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన పుష్ప2 పేరిట ఎన్నో రికార్డులు కూడా నమోదయ్యాయి. ఇండియాలో పలు రికార్డులు సృష్టించిన పుష్ప2 రీసెంట్ గా జపాన్ లో రిలీజైంది. జపనీస్ లో మాట్లాడి ఆకట్టుకున్న రష్మిక జనవరి 16న పుష్ప2 సినిమా పుష్ప క్రునిన్ అనే పేరుతో

# నేషనల్ క్రష్ ప్రామిస్

జపాన్ లో రిలీజవగా, చిత్ర ప్రమోషన్స్ కోసం అల్లు అర్జున్, రష్మిక అక్కడికి వెళ్లారు. ప్రమోషన్స్ కోసం జపాన్ కు వెళ్లన రష్మికకు అక్కడి ఫ్యాన్స్ బ్రహ్మరథం పట్టారు. జపాన్ పర్యటనలో భాగంగా ఓ ఈవెంట్ లో పాల్గొన్న రష్మిక అక్కడి వారి కోసం స్పెషల్‌గా జపనీస్ లో మాట్లాడి అందరినీ ఆకట్టుకున్నారు. మెగా జపాన్ ఫ్యాన్స్ గురించి రష్మిక ఎమోషనల్ పోస్ట్ రష్మిక తన జపాన్ పర్యటనకు సంబంధించి సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఒకటి ఇప్పుడు నెట్టింట వైరలవుతోంది. జపాన్ టూర్ లో ఫ్యాన్స్ చూపిన ప్రేమ, ఆప్యాయతలకు తాను కృతజ్ఞతలు తెలిపారు. జపాన్.. మీరెప్పుడూ నా హృదయాన్ని సంతోషంతో నింపేస్తారు. మీ అభిమానం, దయ ఎప్పటికీ మారవు. జపాన్ కు వచ్చిన ప్రతీసారీ మరింత కృతజ్ఞతతో తిరిగి వెళ్తానని తన ఇన్‌స్టా పోస్ట్ లో రాసుకొచ్చారు రష్మిక. జపాన్ టూర్ లో ఫ్యాన్స్ తనకిచ్చిన గిఫ్ట్స్, లెటర్స్ ను చూసి ఎమోషనల్ అయిన రష్మిక, వాటన్నింటినీ తనతో పాటూ ఇంటికి తెచ్చుకున్నట్టు కూడా చెప్పారు. ఒక్క రోజులో ఇంత ప్రేమను అందుకోవం చాలా ఆనందాన్నిచ్చిందని, మీరిచ్చిన ప్రతీ గిఫ్ట్‌నూ, లెటర్ ను చూశానని, జపాన్ కు మళ్లీ వస్తానని, ఈసారి ఎక్కువ రోజులు ఉండేలా ప్లాన్



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044